



epaper.vaartha.com   WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు   fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 346, పేజీలు : 12 వెల : 8.00


శబరిమలలో మకర జ్యోతి దర్శనం 2లో

జోడో యాత్రలో విషాదం కాంగ్రెస్ ఎంపి మృతి 9లో

### శుభాకాంక్షలు



మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

**-డా॥ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

### సెలవు

పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ మంగళవారం.

# సంబరాల సంక్రాంతి



సంక్రాంతి వేడుకల్లో హరిదాసుకు బిక్షవేస్తున్న సిఎం జగన్ దంపతులు

## కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్

## రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సాయం లభిస్తుందన్న సిఎం

## తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల జీవితాల్లో ప్రతినిత్యం సంక్రాంతులను నిలిపేదిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యతినిస్తున్న ప్రభుత్వం పలు అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలు లభించినప్పుడే వారి శ్రమకు తగిన ఫలితం దక్కుతుందన్నారు.గతంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు రంగంలో దళారీతనం అధికంగా ఉండేదన్నారు. రైతులను నిలువునా దోపిడి చేసే ఆ వ్యవస్థకు ప్రభుత్వం చెక్‌పెట్టిందన్నారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి,తదనుగుణంగా కొనుగోళ్లు జరిగే విధంగా ప్రభుత్వమే చర్యలు తీసుకుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సంక్రాంతి పండుగ వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతలకు అత్యంత ముఖ్యమైనదన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. వేడుకల్లో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ.ప్రభుత్వచీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,మంత్రి జోగి రమేష్, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ≫2



## నేటి నుంచి వందే భారత్

### తెలుగు రాష్ట్రాల్లో పరుగులు తీయనున్న హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త :** ప్రస్తుత ఆంగ్ల నూతన సంవత్సరంలో తెలుగు వారి తొలి పండుగ అయిన సంక్రాంతి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ, అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో 130 కిలోమీటర్ల గరిష్ట వేగంతో తిరిగే వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15న వర్చువల్ ద్వారా జరిగే ≫2

## ప్రతి మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోడి సర్కారు పనిచేస్తుందని, ఇందులో భాగంగా 10లక్షల ఉద్యోగాల భర్తీనిలక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తాము 10లక్షల ఉద్యోగాల భర్తీని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి నెల లక్షల ఉద్యోగాల భర్తీ కోసం మూడో వారంలో ఉద్యోగ ప్రకటన ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. ఈనెల 20న మరికొందరికి అపాయింట్ మెంట్ లెటర్లు అందజేస్తామని అన్నారు. ప్రజారోగ్యానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా లక్షా 50వేల వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వెల్‌నెస్ సెంటర్లలో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో దేశవ్యాప్తంగా 387 మెడికల్ కాలేజీలు ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 606కు పెరిగిందన్నారు. ఏడు ఎయిమ్స్ ఆసుపత్రుల స్థానంలో ఇప్పుడు 22కు ≫2

# వెనక్కి తగ్గని 'కోళ్లు'



### కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో జోరుగా సాగుతున్న పందాలు

### పోటీలను నియంత్రించలేక చేతులెత్తేసిన పోలీసులు

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.,ప్రభుత్వ ఆదేశాలను, ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసు హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా ఆ పార్టీ,ఈ పార్టీ అని లేకుండా కోడిపందాల బరులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. విద్య, వృత్తి నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ సందర్భంగా సొంతూళ్లకు చేరుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని పలు కీలక ప్రాంతాల్లో కోడిపందాల సందడి నెలకుంది. కోవిడ్‌ను సైతం లెక్కించకుండా పందాలు కాస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా బరుల సమీపంలో వేసిన డేరాల్లో ల్యాప్‌టాప్‌ల నుంచి ఆన్‌లైన్‌లోంచి బరుల్లో పందాలు చేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బ్యాచ్‌లున్నారు. అంతే కాకుండా బరిలో జరుగుతున్న పందాలను స్క్రీన్‌లపై కొన్ని శిబిరాల్లో ప్రదర్శిస్తూ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల శివారుల్లో నదీతీరంలోని లంకల్లో సాగుతున్న కోడి పందాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా పందాలు చూసేందుకు తరలివస్తున్నారు. పలు బరుల వద్ద పోటీలను నియంత్రించలేక పోలీసులు చేతులు ఎత్తేసారు. అనేక బరులను అధికార,విపక్షాల నాయకులు కలిసికట్టుగా నిర్వహిస్తున్నారు.బరులకు తోడు చక్రజూదం.పేకాట.మూజువాణి ఆటలు, ఇతర కార్యక్రమాలకు కొదవ లేదు.జనం కోవిడ్‌ను లెక్కించని పరిస్థితి.దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

తెలుగు వారి పెద్ద పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే చిన్నా పెద్ద అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి సందడి చేశారు. కరోనా చేదు జ్ఞాపకాలను భోగిమంటల్లో వేసి.. తీపి గురుతులతో సంక్రాంతికి ఆహ్వానం పలుకుదామని రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంపై ప్రభావం చూపిన కరోనాతో పాటు, మనిషిలోని చెడును తగులబెట్టి మన చుట్టూ మంచిని విస్మరించడమే ఈ భోగి మంటల అంతరార్ధగా మంత్రి పేర్కొన్నారు. పాడిపంటలుచేతికొచ్చే సమయంలో చేసుకునే సంక్రాంతి ≫2



నెల్లూరులో శనివారం భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కుటుంబ సభ్యులు

## ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా ఇల్లు సోదా

### లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయంలో సిబిఐ అధికారులు శనివారం నాడు సోదాలు చేబట్టారు. ఇంతకు ముందు పలుమార్లు ఆయన ఇంటితో పాటు ఢిల్లీలోని ఢిల్లీ సచివాలయంలో గల సిసోడియా కార్యాలయంలో తనిఖీలు చేబట్టిన సిబిఐ అధికారులు మరోసారి రెండు చోట్ల సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించిన సిబిఐ అధికారులు ఆయన ఇంట్లోని లాకర్లను తెరిపించి అందులోని పత్రాలను పరిశీలించారు. గంటన్నర పాటు సిబిఐ అధికారులు రెండు చోట్ల తనిఖీలు చేబట్టారు. కాగా సిబిఐ అ ధికారులు తన ఇంటితో పాటు కార్యాలయంపై దాడులు నిర్వహించిన విషయమై సిసోడియా ట్విట్ చేస్తూ సిబిఐ ఎన్నిసార్లు దాడులు నిర్వహించినా ఆ విభాగం అధికారులకు ఏమీ దొరకదని తెలిపారు. లిక్కర్ స్కాంలో ఏమీ జరగలేదని, ఇందులో తాను నిర్ధోషినని ఆయన తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు సిబిఐ కానీ ఏ విభాగం దాడులు చేసినా ఏమీ లభించదని ఆయన వ్యంగంగా తెలిపారు. కాగా ఈ స్కాంలో మనీష్ సిసోడియా పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో మాత్రం ఆయన పేరును ఎక్కడా ప్రస్తావించక పోవడం గమనార్హం.






## జిఒ-1 ప్రతులు భోగిమంటల్లో వేసిన చంద్రబాబు

### ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన 3లో



శనివారం యర్రాతివారిపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## రాష్ట్రానికి మంచిరోజులు

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సదుం, జనవరి 14 ప్రభాతవార్త:** వైఎస్ జగన్‌మెహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 2019వ సంవత్సరం నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర విద్యుత్ అటవీ, పర్యావరణ, భూగర్భగనుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన యర్రాతివారిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ నారావారి పల్లెకు వచ్చిన చంద్రబాబునాయుడు శుభమా అని పండుగ చేసుకోకుండా తనను తలచుకుంటూ జిఒ నెంబరు 1ని దహనం చేస్తు ఏడుస్తున్నాడన్నారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు ఇదేవిదంగా ఏడిచాడని ఇప్పుడు జగన్‌ను, మంత్రి వర్గాన్ని చూసి ఏడుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయని 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయనిచంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా వాసులు ముఖ్యమంత్రులుగా పని చేసినా ఈజిల్లాకు ఏమి చేసింది లేదన్నారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పటి నుంచి జిల్లాలో చంద్రబాబు ఎక్కడా మెజారిటి సాధించలేదని చెప్పారు. టిడిపి రౌడీలను, గూండాలను పుంగనూరులో తిప్పుతూ ప్రజలకు నష్టాలు కలిగిస్తుంటే వారిపై కేసులు పెట్టకూడదని చెప్పడం సిగ్గుచేటన్నారు. మీకార్యకర్తలు అరాచకాలు చేస్తుంటే చూస్తూ వదిలేయాలా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అనవసరంగా మిధున్‌రెడ్డిని జైలులో పెట్టించలేదా అని నిలదీశారు. మద్యంతర ఎన్నికలు వస్తాయని చంద్రబాబు అనుకుంటున్నాడని, ఆఎ న్నికలు కాదు ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్పకుండా సిఎం అవుతాడని చెప్పారు. ఆరోజు కూడా ఈరోజు ఏడ్చినట్లే ఏడుస్తావని జిల్లాలో ముఖ్యమంత్రిగా ఉండి ఏమి చేశావో చెప్పాలన్నారు. నువ్వు చేయలేని పనులు జగన్‌మోహన్‌రెడ్డి చేశాడన్నారు. అప్పట్లో పేదలకు ఇళ్లు ఇచ్చి ≫2






గుజరాత్‌లోని ఓ దేవాలయంలో గోమాతకు హారతి ఇస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## శబరిమలలో మకర జ్యోతి దర్శనం

**శబరిమల, జనవరి 14:** హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనంతో లక్షలాది భక్తులు పులకించి పోయారు. భక్తుల సుదీర్ఘ దీక్ష, నిరీక్షణకు తెరదిస్తూ శబరిమల ఆలయానికి ఈశాన్యదిశలో పొన్నాంబలం మేడు పర్వతశ్రేణుల నుంచి వెలుగులీనుతూ జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో, భక్తుల పరవశించిపోయి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషలు పెట్టగా శబరి గిరులు ప్రతిధ్వనించాయి. మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకుంటే సాక్షాత్తూ అయ్యప్ప స్వామిని చూసినట్టేనని భక్తులు భావిస్తారు. అందుకే జ్యోతి దర్శనం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలకు చేరుకుంటారు. మకర సంక్రాంతి రోజున పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమవుతుంది.



శనివారం విజయవాడలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, కళాకారులతో సీఎం జగన్ దంపతులు

# నేటి నుంచి వందే భారత్

≫ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారంఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెం.02844 తొలి వందే భారత్ హైస్పీడ్ రైలు ప్రత్యేక సర్వీసును ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తారని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రారంభం రోజున సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 02844వ వందేభారత్‌ప్రత్యేక రైలు సర్వీసులు ఆదివారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి విశాఖపట్నంకు రాత్రి 8:45 గంటలకు చేరుకుంటుంది. ప్రజల సందర్శనార్థంప్రారంభం రోజున మార్గ మధ్యంలో, చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ రైల్వే స్టేషన్లలో నిలుస్తొంది. ఇదిలా ఉండగా, ఈ నెల 16 సోమవారం నుంచి శనివారం వరకు (ఆదివారం మినహా) విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య ప్రతిరోజూ తిరిగే నెంబర్ 20833/34 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకల వివరాలను రైల్వే బోర్డు కోచింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ వివేక్‌కుమార్ సిన్హా విడుదల చేశారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20833 వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ నుంచి ప్రతిరోజు ఉదయం 5:45 గంటలకు బయల్దేరి, రాజమండ్రి 07:55/57, విజయవాడ 10:00/05, ఖమ్మం 11:00/01, వరంగల్లు 12:05/06, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 2:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20834 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం నుంచి శనివారం ప్రతి రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, వరంగల్లుకు సాయంత్రం 4:35/36, ఖమ్మం 05:45/46, విజయవాడ 07:00/05, రాజమండ్రి 08:58/9:00 విశాఖపట్నంకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణంలో 25శాతంనుంచి 45శాతంమేర సమయం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# సంబరాల సంక్రాంతి

≫ ఎంపి నందిగం సురేష్ తదితరులుపాల్గొన్నారు. సంబరాల్లో గోదాదేవి కల్యాణం, సంప్రదాయక గంగిరెద్దులు,హరిదాసులు,కనకతప్పెట్లు,ఇతర మేళతాళాలతో సందడి వాతావరణం చోటు చేసుకుంది. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులతో సీఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. గంగిరెద్దులను ముద్దాడారు. సజ్జల శివప్ప ఒక తల్లి సీఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయసిద్ధంగా నామకరణం చేశారు. హరిదాసులకు సీఎం జగన్ దంపతులు బిక్షవేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు. ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'అన్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి సందర్భంగా వ్యవసాయ రంగానికి చెందిన అధికారులు, సీఎంఓ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. వ్యవసాయరంగానికి చెందిన పలుంశాలకు సంబంధించి వ్యవసాయరంగానికి అనుపూర్తిలో మనం భారీగా నిధుల కేటాయిస్తున్నామన్నారు,పెట్టుబడిసహాయం కోసం రైతుభరోసా ద్వారా ఏడాదికి రూ.13500లను మూడు విడతలుగా ఒక్కొక్క రైతుకూతకు జమ చేస్తున్నామన్నారు. తద్వారా రైతులు ఆర్థికంగా పటిష్టంగా ఉండేం దుకు ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడించారు.ప్రభుత్వం చేసే ప్రతి పని రైతులకు మేలు చేసేదిగా ఉంటుందన్నారు. రైతుభరోసా కేంద్రాలు,వంటలకు పగటిపూట 9గంటలు నిరంతరాయ ఉచిత విద్యుత్తు, మల్టీపర్పస్ సెంటర్లద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.పండించిన ధరకు గిట్టుబాటురాదనే దిగులు రైతుల్లో ఉండకూడదన్నారు.కనీస మద్దతు ధర అందక రైతు నష్టపోకూడదన్నారు.రైతు ఉత్పత్తులకు గ్రామాల్లో కూడా మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించడానికి జనతా బజారుల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కోసం ఇప్పటికే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న రిలయెన్స్,ఐటీసీ,పీఅండ్‌జీ,హిందుస్తాన్ లీవరు వంటి సంస్థలు కూడా జనతా బజారుల్లోకి రావాలన్నారు. ఈ-మార్కెటింగ్ ఫ్లాట్‌ఫారం మీద మరింత దృష్టి కేంద్రీకరించడంతో పాటుగా బహిరంగమార్కెట్‌లో ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుదారుల వివరాలను డేటా ఈ ఫ్లాట్‌ఫారంకు అనుసంధానం చేయాలని అధికారులను సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఈ సీజన్‌లో కూడా దాదాపు రూ.5వేల కోట్లుమేరకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు జరుగుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో మార్కెట్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. మార్కెట్లో పోటీ పెరగాలన్నారు. ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. రైతన్నకు మనం మెరుగైన ధరను ఇస్తే, మార్కెట్లో మరింతగా రేటు వచ్చే అవకాశం ఉందన్నారు.మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ పెంచేందుకు ప్రభుత్వమే ఉత్పత్తులను కొని మార్కెట్లో పోటీ పెంచుతుందన్నారు.క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో చేపట్టిన చర్యలను కచ్చితంగా వారికి వివరించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ సహాయకులు అన్ని విధాలుగా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కూడని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 24 పంటలకు గాను మద్దతుధరలను ప్రకటించిన విషయం రైతులందరికి అవగాహన కావాలన్నారు. దేశచరిత్రలోనే ఎన్నడులేని రీతిలో పసుపు పంటకు క్వింటాకు రూ.6850 మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు.మిర్చి పంటకు క్వింటాకు రూ.7000లకుపైగా మద్దతుధరను నిర్ణయించామన్నారు.ధాన్యం గ్రేడ్ క్వింటాకు రూ.1888లకు, ధాన్యం సాధారణ రకాలకు క్వింటాలుకు రూ.1868లు గిట్టుబాటు ధర ప్రకటించినట్లు తెలిపారు.కొర్రలు,అండు కొర్రలు, అరికెలు, వరిగలు, ఊదలు, సామలు వంటి చిరుధాన్యాలకు క్వింటా ఒక్కింటికి రూ.2500లు గిట్టుబాటు ధరను ప్రకటించారు.సంకరజాతి జొన్న వంగడాలకు క్వింటా ఒక్కింటికి రూ.2620గ గిట్టుబాటు ధరగా ప్రకటించారు.పశువుల దాణాగా వినియోగించే జొన్నలకు క్వింటా ఒక్కింటికి రూ.1850గ గిట్టుబాటు ధరను ప్రకటించారు. జొన్నల్లో మాల్‌దండి రకానికి క్వింటాకి రూ.2640లు, సజ్జలు క్వింటాలుకు 2150, రాగులకు క్వింటాలు రూ.3295లు,మొక్క జొన్నకు క్వింటా ఒక్కింటికి రూ.1850లు గిట్టుబాటు ధరను ప్రకటించారు.. కందులు క్వింటా ఒక్కింటికి రూ.6000గిట్టుబాటు ధరను ప్రకటించారు.పెసలుకు క్వింటా ఒక్కింటికి రూ.7,196ను గిట్టుబాటు ధరగా ప్రకటించారు.ఖరీఫ్‌లో అక్టోబరు నుంచి డిసెంబరు వరకు రబీలో ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు కొనుగోళ్లను సాగిస్తారు.మినుములకు క్వింటా ఒక్కింటికి రూ.6000 గిట్టుబాటు ధరను ప్రకటించామవేరుశనగకు క్వింటా ఒక్కింటికి రూ.5275 గిట్టుబాటు ధరను ప్రకటించారు.కొబ్బరి(మర)కు క్వింటాఒక్కింటికి రూ.9960,కొబ్బరి బాల్‌కు రూ.10300లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. పత్తి(పొడవైపింజ)కు క్వింటా ఒక్కింటికి రూ.5,515,పత్తి(పొడవు పింజ)కు క్వింటా ఒక్కింటికి రూ.5825 మద్దతు ధరను ప్రకటించారు.బత్తాయి,చీని(మొసంబి)లకు క్వింటా ఒక్కింటికి రూ.1400లు గిట్టుబాటు ధరను ప్రకటించారు.శనగలకు క్వింటా ఒక్కింటికి రూ.5100లు గిట్టుబాటు ధరను ప్రకటించారు.సోయాబీన్ క్వింటా ఒక్కింటికి రూ.3880లు గిట్టుబాటు ధర ప్రకటించామన్నారు. పొద్దుతిరుగుడు క్వింటా ఒక్కింటికి రూ.5885లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగుమందులతో పాటుగా,మార్కెటింగ్ అవసరాలకు అనుగుణంగా పంటల ఎంపిక,వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పనతో పాటు మార్కెటింగ్ తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ప్రకటిస్తూ ప్రభుత్వం ప్రచురించిన పోస్టరు ప్రతి రైతుభరోసా కేంద్రంలోను,గ్రామ సచివాలయంలో ప్రకటించాలని అధికారులకు సూచించారు, చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

# మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

≫ అందుబాటులోకి వచ్చాయన్నారు. 2024లో మరో తొమ్మిది ఎయిమ్స్ ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. మంత్రి కెటిఆర్ చదువుకున్న అజ్ఞాని అని అన్నారు. ఇటీవల మంత్రి పదేపదే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో తాను చేసిన సేవా కార్యక్రమాలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. అనాధ పిల్లలకు కుర్‌కురే ప్యాకెట్లు పంచిపెడితే తప్పుబట్టడం ఎంత వరకు కరెక్టు అన్నారు. సిఎం కెసిఆర్ కంటే మంత్రి కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. బిజెపిలో కష్టపడి సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కెటిఆర్‌లాగా మంత్రి కాలేదన్నారు. కరోనా సమయంలో గాంధీఆసుపత్రికి వెళ్లి బాధితులకు ఎన్నిసార్లు పరామర్శించావో ప్రజలకు తెలుసునన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:14/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 372597
2nd Prize Rs.7000/- 63863
3rd Prize Rs.3500/-
11129 15100 37729 40419 41850
68350 86466 91513 93161 93676
4th Prize Rs.200/-
0960 1592 3763 4441 5197 5685 6625
8613 9057 9882
5th Prize Rs.100/-
1582 1606 2033 2951 3606 4469 6502
6640 7426 7606
6th Prize Rs.50/-
0080 1326 2972 4049 6172 7654 9030
0126 1430 3027 4095 6499 7724 9103
0348 1587 3087 4184 6710 7821 9339
0395 1641 3112 4478 6800 7851 9349
0405 1645 3246 4485 6828 7886 9479
0415 1785 3314 4601 6927 7894 9566
0417 2037 3352 4632 7009 8094 9595
0614 2127 3605 4882 7054 8199 9680
0633 2297 3666 4976 7089 8242 9826
0640 2306 3714 5050 7098 8273 9909
0647 2309 3801 5248 7163 8286
0868 2370 3831 5375 7268 8612
0974 2416 3885 5680 7325 8627
1046 2771 3890 5744 7381 8634
1199 2913 3900 5959 7626 8962

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 197273
2nd Prize Rs.7000/- 69848
3rd Prize Rs.3500/-
03554 28541 47089 49982 57236
59075 62175 64791 79908 95405
4th Prize Rs.200/-
0971 1309 1373 3015 3031 4826 5082
6228 7225 8738
5th Prize Rs.100/-
0207 1521 3968 4975 6638 6681 7226
8256 8950 9816
6th Prize Rs.50/-
0257 1623 3140 4201 5170 6945 8419
0329 1647 3251 4234 5555 7246 8503
0403 1863 3323 4291 5674 7377 8533
0418 1997 3440 4390 5837 7648 8639
0458 2033 3644 4394 5941 7677 8712
0625 2113 3752 4462 5999 7783 8840
0768 2115 3828 4557 6103 7822 8993
0780 2249 3928 4921 6156 7882 9062
0826 2426 3973 4929 6309 7960 9229
0858 2543 3979 4943 6357 8097 9424
1091 2727 3981 5003 6599 8115
1423 2769 4113 5005 6650 8159
1427 3091 4123 5070 6760 8186
1437 3096 4167 5129 6858 8247
1605 3108 4196 5144 6915 8362

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:14/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 874851
2nd Prize Rs.7000/- 71466
3rd Prize Rs.3500/-
10186 21945 31837 32145 42921
53382 54246 87087 87515 91225
4th Prize Rs.200/-
0392 0622 0814 1482 1889 1946 5346
7637 8265 8955
5th Prize Rs.100/-
0930 2627 5684 5993 6296 6733 7402
7961 8319 8909
6th Prize Rs.50/-
0012 1341 2452 3855 5728 7272 9170
0091 1499 2510 3965 5866 7417 9230
0258 1705 2689 3982 6122 7446 9347
0489 1902 2733 4024 6249 7497 9399
0499 1916 2963 4350 6251 7567 9477
0646 1956 2981 4567 6471 7731 9500
0766 2050 3144 4592 6656 8133 9695
0802 2117 3167 4653 6855 8527 9745
0852 2136 3325 4775 6936 8589 9789
0888 2150 3479 4978 6970 8632 9829
0915 2242 3671 5262 7083 8737
1153 2256 3721 5327 7085 8768
1169 2318 3795 5458 7141 8792
1303 2395 3801 5467 7145 8961
1307 2421 3845 5607 7246 9017

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 917182
2nd Prize Rs.7000/- 74142
3rd Prize Rs.3500/-
15146 17093 25805 51858 59164
66037 75847 76188 83981 85446
4th Prize Rs.200/-
1335 1975 2090 2740 2860 4728 5770
7040 8400 9716
5th Prize Rs.100/-
4178 4318 5488 6932 7479 8230 8469
8725 9619 9650
6th Prize Rs.50/-
0257 1687 3105 4330 5967 7358 9307
0260 1726 3243 4517 6022 7394 9387
0355 1797 3484 4551 6085 7498 9507
0448 1906 3540 4572 6086 7741 9511
0488 1958 3575 4657 6170 7832 9635
0738 2050 3582 4773 6303 7985 9697
0834 2140 3706 5027 6327 8048 9711
0843 2247 3721 5061 6438 8611 9842
0951 2256 3741 5094 6525 8870 9889
0982 2572 3780 5266 6568 8889 9961
1402 2777 3813 5395 6743 9120
1405 2856 3957 5477 7172 9139
1426 2889 4024 5766 7197 9158
1483 3059 4065 5779 7222 9169
1627 3090 4099 5965 7353 9177

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:14/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 721469
2nd Prize Rs.7000/- 82671
3rd Prize Rs.3500/-
00360 25788 27058 35489 57607
62607 68388 71814 72291 86624
4th Prize Rs.200/-
0260 1482 1818 2527 3585 4353 5286
7073 9554 9578
5th Prize Rs.100/-
1717 2029 2325 4683 4929 5140 6759
6815 8300 8934
6th Prize Rs.50/-
0230 1072 2853 4398 6287 7568 9061
0283 1435 2938 4525 6289 7803 9132
0346 1486 2977 4528 6429 8124 9406
0357 1532 3107 4560 6430 8211 9494
0422 1635 3189 4674 6641 8213 9529
0488 1780 3204 5241 6690 8294 9588
0586 1921 3257 5387 6715 8359 9641
0621 1985 3493 5402 6960 8392 9753
0633 2036 3517 5412 7019 8420 9776
0641 2125 3522 5561 7024 8446 9870
0783 2469 3660 5563 7116 8498
0904 2517 3829 5636 7269 8614
1012 2650 3832 5724 7283 8657
1036 2700 4168 5780 7411 8695
1069 2760 4234 5946 7445 8724

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 523456
2nd Prize Rs.7000/- 21651
3rd Prize Rs.3500/-
04722 06858 36680 50788 51846
63227 81363 88990 97037 99857
4th Prize Rs.200/-
0620 2385 2751 6289 8531 8727 8877
9441 9566 9694
5th Prize Rs.100/-
1923 3505 4628 6060 6179 6295 6447
8852 9535 9966
6th Prize Rs.50/-
0022 1140 2645 4379 6338 7775 9284
0054 1141 3267 4406 6341 7840 9309
0094 1178 3281 4538 6413 8011 9399
0136 1327 3333 4863 6429 8018 9466
0318 1588 3356 4892 6521 8110 9596
0390 1598 3437 5191 6790 8233 9638
0492 1760 3579 5298 6965 8243 9671
0507 1862 3689 5461 7051 8498 9901
0843 1929 3994 5739 7078 8750 9986
0955 2154 4067 5848 7232 8823 9999
0997 2157 4178 5875 7497 8885
1035 2340 4182 6088 7605 9070
1039 2483 4186 6130 7678 9150
1088 2511 4227 6145 7695 9245
1102 2562 4360 6199 7719 9278

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:14/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 927601
2nd Prize Rs.7000/- 11363
3rd Prize Rs.3500/-
06317 08687 12906 21094 50419
51644 51903 55674 75078 90887
4th Prize Rs.200/-
2047 2836 4412 4493 6179 7093 7461
8160 8545 9106
5th Prize Rs.100/-
1111 1769 2166 3625 4502 6205 6432
7105 9457 9510
6th Prize Rs.50/-
0028 1301 3717 5315 6499 7581 8751
0124 1329 3726 5454 6544 7737 8757
0138 1648 3779 5562 6754 7755 8852
0194 1855 3801 5573 6756 7764 9161
0209 2109 3884 5829 6818 7822 9203
0212 2305 3913 5959 6868 7852 9295
0245 2351 3922 6033 6897 8078 9514
0343 2829 4219 6124 6970 8209 9635
0682 3072 4649 6150 6989 8237 9651
0779 3344 4687 6155 7095 8242 9658
0820 3372 4879 6355 7104 8291
0857 3379 5019 6389 7168 8311
0990 3398 5032 6449 7239 8497
1141 3627 5260 6458 7275 8726
1216 3634 5306 6484 7338 8741

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 543709
2nd Prize Rs.7000/- 83494
3rd Prize Rs.3500/-
00602 00851 20852 21159 26100
40388 40619 48946 59219 71103
4th Prize Rs.200/-
0092 0613 3596 3762 4907 5437 5575
8639 8930 9711
5th Prize Rs.100/-
0113 0319 2659 3084 3086 3224 4101
5047 8118 9570
6th Prize Rs.50/-
0138 1589 3159 4645 6190 7847 8715
0148 1671 3323 4700 6290 7973 8794
0481 1766 3390 4788 6442 8103 8878
0547 1873 3628 5154 6534 8137 8912
0582 1950 3659 5273 6554 8272 9013
0614 1958 3696 5486 6631 8382 9368
0748 2050 3759 5527 6690 8415 9474
0876 2112 3801 5563 6887 8424 9730
0910 2222 4312 5609 6968 8451 9736
0983 2479 4343 5785 6976 8468 9797
1148 2638 4382 5882 7413 8513
1249 2684 4417 5900 7477 8553
1292 2694 4504 5916 7613 8633
1401 2732 4569 5982 7629 8677
1571 2987 4600 6019 7778 8683

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:14/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 233478
2nd Prize Rs.7000/- 22217
3rd Prize Rs.3500/-
09657 09702 17408 29218 31732
34757 41869 72631 76658 80506
4th Prize Rs.200/-
2005 2486 2836 2947 3363 4844 5516
5712 7197 9733
5th Prize Rs.100/-
1854 2878 2999 3153 5791 6108 6620
6787 7426 9685
6th Prize Rs.50/-
0055 1149 2208 3244 5179 6521 8429
0073 1235 2221 3392 5197 6800 8505
0396 1441 2227 3460 5414 6877 8509
0451 1481 2301 3534 5628 6901 8561
0466 1568 2365 3622 5689 7022 8565
0511 1612 2425 3697 5724 7047 8566
0518 1728 2507 3732 5817 7151 8772
0523 1751 2612 3746 5845 7241 8836
0575 1768 2849 3851 5979 7527 9052
0676 1774 2924 3884 6125 7586 9085
0769 1919 3013 4256 6232 7660
0889 1937 3014 4263 6388 7745
0976 2125 3017 4822 6404 7823
1059 2152 3201 4929 6451 7867
1135 2207 3223 5167 6502 7917

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 435749
2nd Prize Rs.7000/- 53343
3rd Prize Rs.3500/-
32598 33572 49290 57488 71645
71851 75323 91009 91401 96976
4th Prize Rs.200/-
0703 3228 3281 5320 7445 8499 8522
8925 9452 9971
5th Prize Rs.100/-
0870 1831 3326 3431 4110 6362 7238
8069 8497 9522
6th Prize Rs.50/-
0096 0969 2286 3840 5014 7236 8997
0144 0997 2439 3845 5502 7302 9034
0157 1101 2489 3867 5707 7334 9257
0212 1146 2562 3919 5934 7447 9416
0273 1212 2729 3934 6198 7531 9419
0347 1435 2850 3999 6282 7620 9443
0376 1459 2954 4011 6430 8124 9779
0515 1510 3053 4028 6553 8244 9793
0589 1596 3065 4036 6817 8299 9864
0674 1726 3101 4262 6846 8405 9952
0685 1769 3151 4366 6865 8551
0745 1820 3567 4482 7129 8781
0855 2051 3771 4631 7170 8830
0878 2236 3774 4658 7208 8898
0905 2240 3819 4677 7227 8964

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:14/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 153926
2nd Prize Rs.7000/- 75331
3rd Prize Rs.3500/-
18610 29200 29977 31148 42586
53332 64423 75722 86519 97609
4th Prize Rs.200/-
1349 1390 1546 4096 4840 5425 6200
6531 7679 8850
5th Prize Rs.100/-
0334 0916 1590 2003 2727 4246 4709
6823 7530 7798
6th Prize Rs.50/-
0108 1294 2595 4145 5451 7232 8722
0123 1310 2639 4202 5600 7237 8832
0167 1401 2717 4242 5621 7250 8978
0202 1560 2797 4291 5709 7326 9003
0259 1597 2980 4508 5897 7683 9007
0341 1630 3149 4562 6423 8077 9251
0485 1655 3235 4750 6464 8080 9399
0508 1675 3250 4877 6482 8249 9434
0680 1696 3491 5044 6534 8250 9495
0777 1737 3553 5067 6603 8308 9906
0930 1800 3665 5237 6627 8354
0972 1943 3667 5255 6679 8540
1061 1975 3779 5277 6901 8550
1125 1977 4074 5362 6902 8557
1158 2276 4144 5396 7153 8667

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
17270 28474 39312 39913 41510
52864 63694 74839 85510 96992
4th Prize Rs.200/-
0591 1781 2945 4937 5424 6064 6955
7090 8604 9616
5th Prize Rs.100/-
0353 0868 3069 3162 4905 5732 7665
9452 9688 9860
6th Prize Rs.50/-
0027 1694 3034 4666 6425 7500 8922
0051 1782 3057 4782 6436 7549 9322
0070 1864 3111 4848 6575 7567 9529
0100 1883 3156 4851 6576 7624 9717
0103 2046 3209 4916 6608 7690 9729
0214 2052 3248 5019 6773 7761 9758
0257 2214 3327 5554 6867 7949 9806
0431 2216 3647 5599 6945 8168 9851
0848 2232 3727 5661 7066 8312 9868
1131 2254 3760 5755 7108 8335 9981
1196 2284 4130 5816 7194 8489
1225 2521 4224 6014 7197 8788
1331 2702 4360 6040 7259 8864
1363 2741 4450 6055 7292 8866
1466 2959 4646 6413 7413 8871

# వెనక్కి తగ్గని 'కోళ్లు'

≫ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ సంబరాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అనంతరం భోగి చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. మహామండపం పెద్ద రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు భోగి మంటలు, బొమ్మల కొలువును చూసి ఆనందించారు. సాయంత్రం బొమ్మల కొలువు వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తుల వద్ద చిన్న పిల్లలకు భోగి పళ్లు పోస్తామని ఇఒ భ్రమరాంబ తెలిపారు. సంక్రమణ మహాపర్వానికి ముందురోజు చేసుకునే భోగి పండుగను ఆధ్యాత్మిక నగరి తిరుమలలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. శ్రీవారిఆలయం మహాద్వారం ముందు వేకువజామున భోగి మంటలు వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించి భక్తులనుదర్శనానికి అనుమతించారు. కృష్ణా-గుంటూరు నదితీరంలో అశ్లీలనృత్య ప్రదర్శనలు జరిగాయి. ఒక దశలో ఈ ప్రదర్శనల్లో దుస్తులు లేకుండా డ్యాన్స్‌లు చేసినట్లు సమాచారం.

# మంచిరోజులు

≫ ఉంటే ఇప్పుడు కుప్పంలో 20వేల ఇళ్లు ఇవ్వాల్సి వచ్చేదా అన్నారు. అప్పట్లో కుప్పంకు తాగునీరు తీసుకు వెళ్లి ఉంటే ఇప్పుడు తమ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ ద్వారా నీరు ఇచ్చేదా అనిచెప్పారు. అదేవిధంగా కుప్పంను రెవెన్యూ డివిజన్ చేయమని పెద్దమనిషిగా నువ్వు ముఖ్యమంత్రిని కోరడంతో రెవెన్యూడివిజన్ చేశామన్నారు. అదేవిధంగా కుప్పం మునిసిపాలిటీగా తామే ఏర్పాటు చేశామన్నారు.ఇలా తాము చేసినవి తప్ప చంద్రబాబు చేసినవి ఏమి లేవన్నారు. జిల్లాకు చంద్రబాబు భారమైపోయాడని, వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు ఓడిపోయి ఇంటికి పోవడం వచ్చే పండుగను అక్కడే జరుపుకోవడం జరుగుతుందన్నారు. అభివృద్ధిలోకి వస్తున్న వంగవీటి రంగాను హత్య చేయించింది నువ్వుకాదా, పుష్కరాలలో 29 మంది చనిపోవడానికి, కందుకూరు గుంటూరులలో 11 మంది చనిపోవడానికి కారణం నువ్వు కాదా, నీపై హత్య కేసులు ఎందుకు పెట్టకూడదన్నారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే తాము ఏమి చేశామో ప్రజలకు గడప గడపకు వెళ్లి చెబుతున్నామని ఈసారికూడా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయంఅనిచెప్పారు. సమావేశంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి,పుంగనూరు వైకాపా ఇన్‌చార్జి జింకా వెంకటాచలపతి, దృశ్య, హస్తకళల చైర్మెన్ కొండవీటి నాగబూషణం, పుంగనూరు ఎంపీపీ భాస్కరరెడ్డి, నాగరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మకరవేడుకల తొక్కిసలాటలో ఒకరి మృతి

కటక్, జనవరి 14: ఒడిశాలోని కటక్‌జిల్లాలోవనివారం జరిగిన మకర వేడుకల్లో జరిగిన తొక్కిసలాటకు ఒకరు చనిపోగా 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాదంబా గోపీనాథ్‌పూర్ టిబ్రిడ్జివద్ద భారీ సంఖ్యలోజనం గుమికూడారు. మకరమేళా సందర్భంగా భారీ ఎత్తున జనం దూసుకుని తోసుకుని వచ్చినట్లుపోలీసులు తెలిపారు. బాదంబా నరసింగ్‌పూర్‌ఎమ్మెల్యే మాజీ మంత్రి దేబిప్రసాద్‌మిశ్రా మాట్లాడుతూ ఒకమహిళ 45 ఏళ్ల అంజనా స్వైయిన్ తొక్కిసలాటలో చనిపోయింది. చమరో నలుగురు తీవ్ర గాయాలపాలయితే వారిని కటక్‌లోని ఎస్‌సిబి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిశ్రా మాట్లాడుతూ ఇతరులను బదంబాలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లోచేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకురావడంతో ఈసంఘటన జరిగిందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**15-1-2023 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
అష్టమి మ.02-19; చిత్త మ.02-36
వర్జ్యం రా.08-12 ల 09-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారం - వర్జ్యం

**16-1-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
నవమి మ.01-47; స్వాతి మ.02-40
వర్జ్యం రా.08-10 ల 09-44
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి కళాకారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** సోదరుల మధ్య మనస్పర్థలు తొలగిపోతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కళాకారులకు లాభం.

**సింహం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు ఆశాజనకం.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఊహించని ప్రయాణం చేస్తారు.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మీనం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలు.

**మిథునం:** ప్రయాణాల్లో విలువైన వస్తువుల పట్ల అప్రమత్తత అవసరం.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. శత్రువులు మిత్రులవుతారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ వార్తలు వింటారు. ప్రయాణం లాభిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి వ్యాపారులకు లాభం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. ఉద్యోగం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 28న మినీ బ్రహ్మోత్సవం

## రథసప్తమిన ఒకేరోజు సప్తవాహనసేవలు

## అన్ని ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలురద్దు





**తిరుమల, జనవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై ఏడాదికొకసారి కన్యామాసంలో తొమ్మిదిరోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగడం పరిపాటి. ఇదే రీతిలో మాఘమాసంలో వచ్చే సప్తమి తిథిన సూర్యజయంతి సందర్భంగా ఒకేరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడువాహనాలపై సప్తగిరీశుడు ఊరేగి భక్తులకు దర్శనమివ్వడాన్ని "మినీబ్రహ్మోత్సవం"(రథసప్తమి)గా పిలుస్తారు.

రథసప్తమి రోజు వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్య ప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలతో బాటు చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామి దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలోనే మినీ బ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు చేరుకోనున్నారు. ఆ రోజు అందునా శనివారం రావడంతో మరీ పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చే వీలుందని టిటిడి భావిస్తోంది. ఆలయ మాఢ వీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయంనుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు, టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. 3లక్షల లడ్డూలను ముందస్తుగా తయారుచేసి నిల్వచేయనున్నారు.

**ఉదయం 5గంటలకే తొలిగా సూర్యవాహనం:**
ఏడుకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం ఎన్నో ఉత్సవాలు వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా ఆచరింపబడుతున్నాయి. దేశంలోనే మరే ఆలయంలోనూ,ఏ దేవునికి జరగని విధంగా పచ్చనితోరణాలతో..భక్తజనులగోవిందనామ స్మరణలతో నిత్యకల్యాణం అత్యంత వైభవంగా జరుపబడుతోంది. ఇదిగాక తెల్లవారుజామున సుప్రభాత సేవ మొదలు అర్ధరాత్రి ఏకాంత సేవ వరకు జరిగే ఉత్సవాలు ,వారోత్సవాలు ఆగమోక్తంగా అర్చకులు నిర్వహిస్తున్నారు. సూర్య జయంతిన మినీ బ్రహ్మోత్సవం రోజున తొలివాహనంగా సూర్య ప్రభ వాహనసేవతో మొదలవుతుంది. ఉదయం 5గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి సూర్యప్రభ వాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరు వాత వరుసగా గంట తేడా సమయంలో మిగిలిన ఆరువాహన సేవలు, మధ్యాహ్నం చక్రస్నానం నిర్వ హిస్తారు. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమల యప్ప స్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్ట తతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. సూర్య జయంతిన జరిగేమినీబ్రహ్మోత్సవం వాహనసేవలను వీక్షించి తరించడానికి భక్తులు సంబరపడిపోతుంటారు.

వేంకటాచలంలో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే వాహనసేవల్లో ఒక్కోవాహనసేవకు ఎంతో విశిష్టత ఉంది. ఈ వాహనాలపై పలు రకాల అలంకారాల్లో కొలువుదీరే ఏడుకొండలదేవుడు తన చెంతకు వచ్చిన భక్తులను కటాక్షించి వారి కష్టాలను తొలగిస్తాడనేది కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలోనే ఒకేరోజు మినీ బ్రహ్మోత్సవాన ఏడువాహనాలపై ఏడుకొండల దేవుడు ఊరేగడం విశిష్టత. ఈ సందర్భంగా 28వ తేదీశనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దు చేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు కూడా రద్దయ్యాయి. పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకోవాల్సి ఉంది.



# అయ్యప్పకు ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శబరిమలలో అయ్యప్ప గుడి తెరచినప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో అయ్యప్ప మాల ధరించేభక్తుల సౌకర్యార్థం 16కాళ్ల మండపంలో అయ్యప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యం పూజలు నిర్వహించే వారు. అంతేకాక 16మెట్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితీ. అంతేకాక ఆలయ నిర్మాణం సందర్భంగా భక్తకన్నప్ప విగ్రహం పక్కనే స్థంబాలపై అయ్యప్ప బైఠాయించి దర్శనం ఇస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు అయ్యప్పను దర్శించుకుంటూ పూజలు జరుపుతారు. ఈ నేపథ్యంలో శనివారం మకర జ్యోతి దర్శనం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి షోడశాభిషేకాలు నిర్వహించారు. కలశం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలుపెరుగు,నెయ్యి,చందం,నాకేళ్ళ జలాలతో అభిషేకాలు నిర్వహించారు. తరువాత చక్కగా ఆలంకారాలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్యాత్మిక నిలయం అన్నారు. ఇక్కడి ఆలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలకు దర్శించుకున్నట్లు ఉంటుందన్నారు. అంతేకాక అయ్యప్ప స్వామికి అక్టోబర్ నుంచి జనవరి వరకు పూజలు నిర్వహించుటకు 16కాళ్ళ మండపంలో ఏర్పాట్లు చేసామన్నారు. శనివారం మకరజ్యోతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజలకు అయ్యప్ప భక్తులు వందలాది మంది పాల్గొనటం విశేషం అన్నారు.ఏర్పాట్లను ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, వేదపండితులు అర్థగిరి, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.



## ముగిసిన తిరుప్పావై


# ప్రవచనాలు

## వేడుకగా గోదా కల్యాణం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా శనివారం ఉదయం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గోదా కల్యాణం వేడుకగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 250 కేంద్రాల్లో నెలరోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా గోదాదేవి(ఆండాళ్), రంగనాథస్వామి ఉత్సవర్లను కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేదపఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతంతో స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎప్ఎసిఎఓ బాలాజీ, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రామ్ అసిస్టెంట్ కోకిల, భక్తులు పాల్గొన్నారు.

# అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## పల్లె సంప్రదాయాలు ఉట్టిపడే పలు సాంస్కృతిక కార్యక్రమాలు



**విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి కళామందిరం వద్ద ఉన్న సింహాసనంపై ఆశీనులు గావించి తపోవనం స్వామిజీ వేదపండితులు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ తపోవనం స్వామిజీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి, చేతుల మీదుగా భోగిమండలను వెలగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేసిన తపోవనం స్వామీజీ, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ ంయలు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ వీరిని ఆలయ ఇఒ సత్యనారాయణమూర్తి దేవస్థానం పిఆర్ఓ దమోర వెంకటకృష్ణారావు అలయ అర్చకులు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి, దేవస్థానం పిఆర్ఓ దామోర వెంకట కృష్ణారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం శ్రీ స్వామి వారి సన్నిధిలో పల్లె వాతావరణ ఉట్టిపడేలా సాంప్రదాయాలను అనుగుణంగా హరిదాసులు, ఎడ్ల బండి, గంగిరెద్దులు, జంగమదేవరలు, వరినాట్లు, తాటి చెట్లు, కోడిపుంజులు, కుమ్మరినావ, ధాన్యం రాశి, పూరిగుడిసె, కొండపల్లి బొమ్మలు కోలాటం, ఇవన్నీ చూస్తుంటే సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని రామాలయం ఎదురుగా ఉన్న సంక్రాంతి సంబరాలను తిలకించి భక్తులు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను ఎప్పుడు మా ఊర్లో తిలకిస్తూ ఉంటాం కానీ విచ్చన భక్తులకు సాంప్రదాయాలను పల్లెటూరు వాతావరణం, గుర్తుండి పోయేలా ఏర్పాటు చేసిన దేవస్థాన అధికారులకు,సిబ్బందికి, మా ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం అధికారుల, ఎఇఒ దామోర కృష్ణరావు, టెంపుల్ సూపర్డెంట్ రమణ, పిర్వో ఆఫీస్ పర్యవేక్షకులు పోల్నాటి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటల వేడుకల్లో చంద్రబాబు

## మంటల్లో వేసిన జిఒ నంబర్ 1 ప్రతులు

## మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు హెచ్చరిక



**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాలలో భోగిమంటల వేడుకలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా, చంద్రబాబు సొంతూరు నారావారిపల్లిలోని తన ఇంటి ఆవరణలో భోగిమంటలు వెలిగించి కుటుంబ సభ్యులతో పాటు నందమూరి కుటుంబ సభ్యులతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ప్రభుత్వం అక్రమంగా విడుదల చేసిన జిఒ నంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో తగులబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, పుంగనూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులతో పండుగ రోజుల్లో జైల్లో వున్నారని ఆవేదన చెందారు. వచ్చే ఏడాది సంక్రాంతికి నువెక్కడ వుంటావో చూసుకో అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అందరి లెక్కలు రాస్తున్నా ఏ ఒక్కరినీ క్షమించే ప్రసక్తే లేదంటూ విరుచుకు పడ్డారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# టిటిడికి కూరగాయల లారీలు విరాళం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి టివిఎస్ సంస్థ ఏసి సౌకర్యం ఉన్న రెండు కూరగాయల లారీలను విరాళంగా అందజేశారు. భోగి పర్వదినం పురస్కరించుకుని శనివారం ఉదయం 80లక్షల రూపాయలు విలువైన రెండు లారీలను టివిఎస్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ చెన్నైకి చెందిన సెల్వం తిరుమలకు తీసుకువచ్చారు.

ఈ లారీలకు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాత సెల్వం వాహనాల తాళాలను టిటిడి ఇఓ ఏవిధర్మారెడ్డికి అందించారు. అన్నప్రసాద కార్యకలాపాలకు కూరగాయలను తీసుకెళ్ళేందుకు ఏసితో ఉన్నఈ వాహనాలను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. దాతలకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాల శోభ



భోగి మంటలు ప్రజ్వలనలో ఇఒతో ఆలయ వైదిక కమిటీ, సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ప్రారంభమైన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి మంత్రోచ్ఛారణల నడుమ సాంప్రదాయబద్ధముగా రంగవల్లుల నడుమ గొబ్బెమ్మలను పూలతో అలంకరించి హరిదాసు కీర్తనలు, మంగళ వాయిధ్యములతో వైభవంగా భోగి మంటలు వేసి ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తులు ప్రదక్షిణలు చేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల కృపాకటాక్షములు అందరికి ఉండాలని ఆలయ ఈవో భక్తులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు భక్తులను పరవశింపచేశాయి. చిన్న పిల్లలకు సాయంత్రం 5 గంటలకు ఆశీర్వచనాలతో భోగిపళ్ల పోశారు. కార్యక్రమంలో శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి, ఆలయ ఏఈవో పి.సుధారాణి, పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యన్నదాన విరాళ దాతలు :**
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే అన్నదాన పథక మునకు విజయవాడకు చెందిన అప్పారి సత్యనారాయణ, నాగలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులతోసహా ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళమును అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.

# ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

## కనివిని ఎరుగని రీతిలో35 ఎడ్ల జట్లు హాజరు

**కోవూరు (నెల్లూరు),జనవరి 14 ప్రభాతవార్త** కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 35 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆద్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలను నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం బోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్పస్వాముల వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకు ఆది, సోమ వారాల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నేడు(ఆదివారం) ఉదయం సికింద్రాబాద్ నుంచి 6:40 గంటలకు బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి మంగళవారం అర్ధరాత్రి 12:30 (బుధవారం తెల్లవారు జామున) సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈరైళ్లు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, మల్ఖాయిడ్ రోడ్, సూలేహళ్లి, యాద్గీర్, రాయచూరు మంత్రాలయం, ఆధోని,గుంతకల్లు గుత్తి తాడిపత్రి కొండాపురం, ఎర్రగుంట్ల కమలాపురం, కడప రాజంపేట కోడూరు రేణిగుంట కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# భక్తులతో కిట కిట, అతిధులతో కళ కళ



**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. వారం రోజులుగా భక్తుల్లేకుండా వెల వెల బోయిన ఆలయం శనివారం ఒక్కసారిగా రద్దీ పెరగటంతో కళ కళ లాడింది. ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిటకిట లాడింది.భోగి పండగ అయినా అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు. అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, వెంకటమునిలు చక్కగా పర్యవేక్షించారు. వచ్చిన వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. విఐపిలకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితునితో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఎటుచూసినా భక్తజనమే.**
శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం సాధారణంగానే భక్తులతో కిటకిటలాడుతుంది. రాహుకేతుదోష నివారణపూజలు, అభిషేకాలకు అధికప్రాధాన్యత ఉంటుంది. అలాంటిది శనివారం భోగిపండగ రావటంతో తిరుమలేశుని దర్శనానికి వచ్చిన అతిదులు ఇక్కడకు రావటంతో అతిదులతో ఆలయం కిట కిట లాడింది. ఎటుచూసినా భక్తజనమే శివనామ స్మరణే అన్నట్లు మారింది. వచ్చిన అతిథులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచి తండోపతండాలుగా అతిధులురావటంతో ఏర్పాట్లలో అధికారులు సిబ్బంది సతమతమయ్యారు.

**పురవీధుల్లో గౌరమ్మ దర్శనం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతు లందుకున్నారు.

## చిరుధాన్యాల పంటలపై

# రైతులకు అవగాహన

## 2023 చిరుధాన్యాల సంవత్సరం

## వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య

**తిరుపతి,జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణ పరిస్థితులను తట్టుకుని,రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగిన చిరుధాన్యాల పంటలసాగుకు రైతులు చొరవచూపాలని తిరుపతి వ్యవసాయ జిల్లా వనరులకేంద్రం ఎడిఎ మెరుగు భాస్కరయ్య పిలుపు నిచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా, ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల నుంచి రక్షణకు కీలకపాత్ర పోషించగల చిరుధాన్యాల సాగు, వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం"గా ప్రకటించిందన్నారు. శాస్త్ర సాంకేతిక, విద్య, వ్యవసాయ రంగాల్లో మనదేశం గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులు వచ్చాయని, సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా అనేక రకాల రుగ్మతలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ వ్యాధుల నుండి తప్పించుకునేందుకు వైద్యులు, నిపుణులు ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని సూచిస్తున్నారన్నారు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి, పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వుపదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని స్వీకరించాలన్నారు. సంప్రదాయంగా వర్షాధార ప్రాంతాల్లో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర తదితర చిరుధాన్యాల సాగు ఆశాజనకంగా,అత్యవసరంగా కనిపిస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు,ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చిరుధాన్యాల ఆహారపదార్థాలను స్వీకరించాలని సూచించారు. కరువుప్రాంతాల కల్పతరువులుగా, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు, పోషకబాండాగారాలుగా, జీవనశైలి వ్యాధులకు దివ్యౌషధంగా చిరుధాన్యాలు మారాయన్నారు. ప్రస్తుతం గ్రామీణప్రాంత రైతులు కూడా చిరుధాన్యాల పంటలపై ఆసక్తిచూపుతున్నారని, ఈ పంటలు పండించే శాతం పెరగాలని వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య సూచించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు



కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్నవాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంతకాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌లో ఐకమత్యం కలేనా?

**తిరుమలరావు**

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలోనే కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధాన కారణం నేతల మధ్య సయోధ్య ఏమాత్రం కుదరడం లేదు. రోజుకు ఒక నేత, ఒక సమస్యను లేవనెత్తుతూ పార్టీ పరువు తీస్తున్నారంటూ ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తున్నాయి. సయోధ్యగా ఉండి, పార్టీని అధికారంలోకి తేవాలన్న లక్ష్యం ఏ ఒక్క నేతలలో కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం లేకపోతే వచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమే. దీంతో పార్టీలోని కింది స్థాయిలో భరోసా కల్పించేవారు ఎవరు అనదిప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నేతలు సయోధ్యగా ఉంటూ, ఏకతాటిపై నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు కనిపించవు. రాష్ట్రనేతల వ్యవహారం ప్రతిసారి అధిష్టానానికి తొలనొప్పిగా మారుతూనే ఉంది. ఏ నిర్ణయం తీసుకున్న నేతలు ఢిల్లీకి వెళ్లడం ఫిర్యాదులు చేసుకోవడం ఆనవాయితీగా మారుతూనే ఉంది. దీంతో కొన్నిసార్లు ఢిల్లీకి రావోద్దంటూ ఆదేశాలు సైతం ఇచ్చారంటూ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. కలిసికట్టుగా ఉండాలంటూ అధిష్టానంలోని అగ్రనేతలు ఆగ్రహానికి గురై ఆదేశించినా పరిస్థితులు సద్దుమణగడం లేదు. సీనియర్ నేతలు కలిసికట్టుగా ఉండాలని, కిందిస్థాయి నేతలకు భరోసా ఇచ్చి కేడర్‌ను కాపాడుకోవాలంటూ ఎన్ని రకాలుగా సూచించినా ఫలితం మాత్రం శూన్యం. అధిష్టానం ఆదేశించినప్పుడు ఓ వారం పదిరోజులు సద్దుమణిగినట్లు కనిపించడం ఆ తరువాత యధావిధిగా ఉంటున్నాయి. గత కొంత కాలంగా కాంగ్రెస్‌లో పరిస్థితులు దారుణంగా కనిపిస్తున్నాయి. ఈసారి ఏకంగా పరిస్థితులను చక్కదిద్దలేక రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌తప్పుకున్నారు. కొత్త ఇంఛార్జ్ వచ్చి కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఎంతమేర ఉంటారన్నది సైతం ప్రశ్నార్థకంగా మారింది. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి సీనియర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ విషయంలో ఒరిజినల్ వర్సెస్ వలస అంటూ రెండుగా చీలిపోయారు. కొంత కాలం సీనియర్ వర్సెస్ జూనియర్లు, మరికొంత కాలం ఒరిజినల్ వర్సెస్ వలస పేరుతో కాంగ్రెస్‌లో నేతల మధ్య సయోధ్య కరవైంది. నేతల మధ్య సయోధ్యలేకపోవడంతోనే తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ఓటమి పాలౌతూనే ఉన్నది. ఉపఎన్నికలలో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో గెలిచి అధికార పార్టీలోకి



వెళ్లారు. ఒక్కొక్కరుగా నేతలు చే'జారుతూనే ఉన్నారు. ఒకవైపు నిరసనలు, మరొకవైపు నేతలు పార్టీని వదిలి వెళ్లిపోవడంఅన్ని కలిసి కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారుతూనే ఉంది. గత కొంతకాలంగా క్రితం అధిష్టానం వేసినకమిటీ వ్యవహారం కూడా రచ్చరచ్చ అయింది. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇచ్చారని సీనియర్ నేతలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ 13మంది నేతలు తమ పదవులకు రాజీనామ చేసిన సంగతి తెలిసిందే. గత రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మణికం ఠాగూర్ 2020 సెప్టెంబరు నుంచి గత కోద్ది రోజుల వరకు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఫలితం మాత్రం శూన్యం. ఇటీవల నేతల మధ్య ముదురుతున్న ఆధిపత్య పోరును నివారించేందుకుపలు రకాలుగా ప్రయత్నాలను చేశారు. కానీ నేతల మధ్య సయోధ్య కుదిరినట్లే కుదిరి, మళ్లీ రచ్చకెక్కుతున్నారు. మరోవైపు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల విషయంలో నేతలు కలిసికట్టుగా పనిచేయాలంటూ దిశా నిర్దేశనం చేసినా, క్షేత్ర స్థాయిలో మాత్రం నేతలు దృష్టిసారించకపోవడంతో దారుణంగా ఓటమి పాలవ్వడం, డిపాజిట్ కూడా దక్కించుకునే స్థితిలో లేకపోవడం కాంగ్రెస్ దయనీయ స్థితికి అద్దం పడుతుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో పరిస్థితులు సయోధ్య కుదిరే పరిస్థితి కనిపించడంలో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌మణికం ఠాగూర్ తప్పుకున్నారు. దీంతో కొత్త ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను అధిష్టానం నియమించింది. గతవారం హైదరాబాద్ వచ్చిన ఠాక్రే సీనియర్ నేతలతో భేటి అయ్యారు. ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటి అయ్యారు. నేతలు చెప్పినవి కూలంకషంగా విన్నానని, పూర్తి వివరాలు అధిష్టానానికి వివరించనున్నట్లు తెలిపారు. అయితే పలువురు సీనియర్ నేతలుమాత్రం కొత్త ఇంఛార్జ్‌తో భేటి అయ్యేందుకు ఆసక్తి చూపలేదు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొత్త ఇంఛార్జ్ ఉన్న సమయంలో బాహాటంగా వ్యాఖ్యలుచేశారు. తాను ఓడిపోయే వారితో కూర్చునేది లేదని పేర్కొన్నారు. పలువురు నేతలు కోమటిరెడ్డితో మాట్లాడి సయోధ్య కుదిరించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. మరో అడుగు ముందుకేసి తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసు చెత్తబుట్టలోకి చేరిందన్నారు. అంతేకా కుండా ఆయన పలువురు నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త ఇంఛార్జ్ మొదటిరోజు నుంచే తలనొప్పి మొదలైందని చెప్పొచ్చు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయంలో అధిష్టానం వ్యవహరించే తీరుపై పలువురు నేతలకు మింగుడుపడటం లేదు. ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేసినా ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదు అంటూ ప్రశ్నించారు. మరోవైపు కలిసికట్టుగా ఉంటూ తెలంగాణలో అధికారంలోకి రావాలంటూ అదిష్టానం నేతలు దిశానిర్దేశనం చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతో పాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్న వాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంత కాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది. గతంలో వెలుగులు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయిలో ఉన్న కేడర్ సైతం పార్టీ మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి కొత్త ఇంఛార్జ్‌ని ఇచ్చిన అధిష్టానం, ఇంఛార్జ్ కంటే కూడా నేతల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తే ఎంతో మంచిదన్న వాదన వినిపిస్తుంది. సయోధ్య లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. పార్టీ పూర్తి స్థాయిలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది. ●

---

**తమిళనాడు**

# ఎందుకీ రగడ!

**ఎ.వి.వి ప్రసాద్**

అసెంబ్లీలలో అవాంఛనీయ ఘటనలు కనిపించడం, వినిపించడం కొంతకాలం నుంచి అలవాటయిపోయినా, గత వారం తమిళ అసెంబ్లీలో జరిగిన ఘటనలు అందరిలో మరింత దిగ్భ్రాంతిని కలిగించాయి. ఔరా! అనిపించాయి. అదే గవర్నర్ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం సాధారణంగా జరుగుతుంటుంది. అధికారపక్ష సభ్యులు చేసినా అదీ ఆశ్చర్యపోవలసిన అంశంకాదు. కానీ రాజ్యాపాలకుడైన, చట్టసభలకు అధిపతి అయిన గవర్నర్ స్వయంగా వాకౌట్ చేయడమంటే అది అసెంబ్లీ చరిత్రలోనే అపూర్వం. గవర్నర్‌కు, పాలనా వ్యవస్థ నాయకుడైన ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు ఇప్పుడు చాలా రాష్ట్రాలలోనే కనిపిస్తున్నా, అసెంబ్లీ జరుగుతుండగా, అక్కడి ఘటనలకు నిరసన వ్యక్తం చేస్తూ గవర్నర్ వాకౌట్ చేయడం ఆశ్చర్యకరమనే చెప్పాలి. గవర్నర్ ఆ విధంగా తన నిరసనను ప్రకటించడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు. కానీ ఆ ఉదంతం చరిత్రలోరికార్డవుతుంది. గవర్నర్ వ్యవహారశైలినే అది ప్రశ్నిస్తుంది. అసెంబ్లీల తీరు తెన్నులకు అది ఒక మచ్చగా మిగులుతుంది. గవర్నర్ అయినా, ముఖ్యమంత్రయినా, ఇతర సభ్యులైనా తాము ఏదైనా అనే ముందు, చేసేముందు ఈ అంశాలు తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. గత సోమవారం (9, జనవరి) గవర్నర్ ఆర్.ఎస్.రవి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే తొలి ప్రసంగం చేస్తూ తనకు నచ్చినట్లుగా, అసెంబ్లీలో చదవడానికి ప్రభుత్వం ముద్రించిన ప్రతిలో లేని విషయాలు చదవడంతో తర్వాత జరిగిన గలభా ఆయన వాకౌట్ చేయడానికి దారితీసింది. అయితే అది హఠాత్తుగా జరిగిన ఘటన కాదనీ, అందుకు ప్రేరేపించిన అంశాలు మరికొన్నికూడా ఉన్నాయనీ జాగ్రత్తగా పరిశీలిస్తే అర్థమవుతుంది. అయితే అటువంటివి ఎన్నిఉన్నా, గవర్నర్ వాకౌట్ చేయవచ్చునా? అనేదే ఇప్పుడు అందరిలో కలుగుతున్నసందేహం. బిజెపియేతర రాష్ట్రాలు, రాజ్‌భవన్‌ల మధ్య నడుస్తున్న వివాదాన్ని ఆయన పరాకాష్ఠకు తీసుకువెళ్లారనే విమర్శలు దీనితో మొదలయ్యాయి.

అసెంబ్లీలో గవర్నర్ చర్యకు నిరసనగా, 'గవర్నర్ గెటౌట్' అనే నినాదంతో మర్నాడే వీధివీధిలో పోస్టర్లు వెలిసాయి. దీనితో ప్రభుత్వం రాజ్‌భవన్ వ్యవస్థమధ్య రగిలిన చిచ్చు తారాస్థాయికి చేరింది. దానికి ముందు జరిగిన ఘటనల్లో రాజ్‌భవన్ ముద్రించిన ఆహ్వాన పత్రికను ప్రధానంగా చెప్పవచ్చు. పొంగల్ (సంక్రాంతి) తమిళనాట చాలా పెద్దఎత్తున జరుపుకొనే పండుగ. ఈపండుగకు రాజ్‌భవన్ తరపున ముద్రించిన ఆహ్వాన పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నాన్ని ప్రచురించడం విస్మరించారు. పైగా దానిలో తమిళనాడు అని కాకుండా 'తమిళగం'అని ముద్రించి రాష్ట్రం పేరును మార్చివేశారు. ఇది పెద్ద ఎత్తునే చాలా మందిలో ఆగ్రహజ్వాలలు రగిలించింది. ద్రవిడ ఉద్యమం ప్రాతిపదికగా రాజకీయం నడుపుతూఅధికారంలో పలుమార్లు కొనసాగుతున్న డిఎంకె పార్టీకి ఇది అసలే రుచించదు గనుక ముఖ్యమంత్రి స్టాలిన్‌సహా చాలా మంది గవర్నర్ తీరుపై ముందే అభ్యంతరాలను వ్యక్తంచేశారు. నిజానికి దానికి చాలా నెలల ముందు నుండే వారిమధ్య విభేదాలు విజృంభించాయి. గవర్నర్ తాజా చర్యతో అవి మిన్నుముట్టాయి. ఈ వివాదం సంచలనం సృష్టిస్తుండగా అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. అసెంబ్లీలో ఆయన తన ప్రసంగాన్ని ప్రభుత్వం ముద్రించి ఇచ్చినట్లుగాక తనకు నచ్చినట్లుగా చదవడంతో ఆగ్రహజ్వాలలు మరింతగా పెల్లుబికాయి. 'అసెంబ్లీ నుంచి ఎంతవేగంగా బయటకు వెళ్లిపోయారో అంత వేగంగా రాష్ట్రంనుంచి కూడా వెళ్లిపోండి' అంటూ డిఎంకె నేతలు గట్టిగా డిమాండ్ చేయడంతోపాటు చెన్నైలో ప్రతిచోటాపోస్టర్లు అతికించడంతో ఇప్పుడీ వివాదం పరాకాష్టకు



ఆర్.ఎన్.రవి

చేరుతోంది. పుదుక్కొటై, కోయంబత్తూరు వంటి చోట్ల ఘర్షణలు కూడా చెలరేగినట్లు సమాచారం. డిఎంకె పోస్టర్లకు వ్యతిరేకంగా బిజెపి కూడా పోస్టర్లు అతికించడంతో అది 'పోస్టర్ వార్'గా కూడా మారింది. వారి పోస్టర్లను వీరు, వీరి పోస్టర్లను వారు చించివేయడంతో అక్కడక్కడ ఘర్షణలు చెలరేగాయి. తమిళనాడు, ద్రవిడ అనేపదాలు వచ్చినచోట ఆయన ప్రత్యామ్నాయ పదాలు పలకడం, ద్రావిడ సిద్ధాంతకర్త పెరియార్, డిఎంకె వ్యవస్థాపకుడు అన్నాదురై, అగ్రనేత కరుణానిధి, అలాగే అంబేద్కర్ పేరును కూడా వదిలేసి, ఆ పేర్లున్న పేరాలన్నిటినీ తీసివేసి గవర్నర్ ప్రసంగం కొనసాగించడంతో అసెంబ్లీలోనే డిఎంకె సభ్యులుతమ నిరసనలు ప్రకటించారు. ఇక్కడ గమనించవలసిన విషయం మరొకటి కూడాఉంది. ముందుగా గవర్నర్‌కు చూపించి, ఆయన ఆమోదించిన తర్వాతనే ప్రసంగాన్ని పుస్తకాలుగా ముద్రించిఇస్తారు. అలా తాము ముందుగా ఇచ్చిన ప్రతినే ముద్రించామనీ, అప్పుడు ఆమోదించిన గవర్నర్‌ఇప్పుడు వ్యతిరేకించడమేమిటని సిఎంస్టాలిన్, మిగిలిన నేతలు ప్రశ్నిస్తున్నారు. వారి వాదాన్ని అంగీకరించవలసిందే. గవర్నర్ తన అభ్యంతరాలను ముందే చెప్పి ఉండవలసింది. కానీ సభలో రచ్చకు కారణం కావడం, వాకౌట్ వరకు వెళ్లడం, తర్వాత పోస్టర్‌వార్ మొదలవడం అన్నీ అవాంఛనీయ ఘటనలే. మరో నాలుగైదు రాష్ట్రాలలో గవర్నర్– ప్రభుత్వ వివాదాలు ఉన్నా, తమిళనాట గవర్నర్ తీరు అందుకే అందరిలో మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. సంప్రదాయంగా వస్తున్న విధానాలకు విరుద్ధంగాగవర్నర్ ఇష్టానుసారం అసెంబ్లీలో మాట్లాడడం ఎంతవరకు సబబు? అనేది ప్రస్తుతం జాతీయ చర్చగా మారింది. ఇటువంటివి మరింత ముదరకుండారాష్ట్రప్రభుత్వం, రాజ్‌భవన్ ఒక సయోధ్యామార్గం అనుసరించడం చాలాఅవసరం. అధినేతలు ఇలాలోడ్డెక్కడాన్ని రాష్ట్రపతి సీరియస్‌గా తీసుకొని, ఇటువంటివి పునారవృతం కాకుండా చర్యలను తీసుకోవాలి. రాష్ట్రం మర్యాదను గవర్నర్ కాపాడాలి, గవర్నర్ మర్యాదను రాష్ట్ర ప్రభుత్వమూ కాపాడాలి. ●

---

**ఇరాన్**

# ప్రపంచం వద్దంటున్నా ఆగని 'ఉరి'శిక్షలు

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు ఉరిశిక్ష లేదా మరణశిక్షలను అమలు చేయడం నిలిపివేయాలని కోరుతుంటే ఇరాన్ మాత్రం తన విధానాలను కొనసాగిస్తోంది. ప్రపంచదేశాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించి, ఆక్షేపణలు అభ్యంతరాలు వ్యక్తంచేసినా లక్ష్యపెట్టని ఇరాన్ తన రక్షణ మంత్రిత్వశాఖలో అత్యున్నత స్థానంలోపనిచేసిన అధికారినే దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న అభియోగాలపై ఏకంగా ఉరిశిక్షను అమలుచేసింది. మొండిగా నిరంకుశ వైఖరితో ఇరాన్ ఈశిక్షను అమలుచేయడంతో దేశవ్యాప్తంగా ఇపుడు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఆలిరెజా అక్బరీ ఇరాన్‌లోని అత్యున్నత స్థాయి రక్షణ అధికారి ఆలిశంఖానికి అత్యంత సన్నిహితుడుగా మసలిన వ్యక్తిగాపేరుంది. దైవపరిపాలనతో నడుస్తున్న ఇరాన్‌లోని అంతర్యుద్ధంలోనే ఆలీరెజాకు మరణశిక్షను అమలుచేసారని తెలుస్తోంది. ఇరాన్‌లో బురఖాలపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ చేసిన నిరసనల్లో సివిల్‌పోలీస్‌దుస్తుల్లోని అధికారులు ఆమెపై దాడిచేసి హింసించడంతో మెహసాఅమిని అనేయువతి చనిపోయింది. ఆమెమృతికి నిరసనగా దేశవ్యాప్త నిరసనలను కట్టడిచేయడంలో ఇరాన్ అధికారులు విఫలం అయ్యారన్న భావన ఈ దైవపాలకుల్లోఉంది. 1979 నాటి ఇరాన్‌లో వెల్లువెత్తిన ఇస్లామిక్ విప్లవాన్ని తలపించేలా ఇటీవలికాలంలో ఈ నిరసనలుమిన్నంటాయి. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రపంచదేశాలకు ఇరాన్ తనసత్తాను చాటుకునేందుకే ఈ ఉరితీయడం ద్వారా మరణ శిక్షను అమలుచేస్తున్నట్లు తెలుస్తోంది. గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలపైనే ఆలీరెజాకు ఉరిశిక్షను అమలుచేసింది. ఇరాన్‌బ్రిటన్ జాతీయునిగా అత్యున్నతస్థాయిలో ఉన్న రెజా పాశ్చాత్యదేశాలకు అనుకూలంగా దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఇరాన్ అనుమానాలను పెంచుకుంది. బ్రిటన్‌లో అత్యంత శక్తివంతమైన నిఘావ్యవస్థ ఎం16గా ప్రసిద్ధి పొందిన సీక్రెట్ ఏజెన్సీ సర్వీసెస్‌కు అక్బరీకీలక వ్యక్తిగా పనిచేసారని ఆధారాలు లేకుండానే ఇరాన్ అభియోగాలు నమోదుచేసింది. అక్బరీ ఎం16కి సమాచారం చేరవేసినందుకు లండన్‌లో పెద్దమొత్తం డబ్బు, అతనికి బ్రిటన్‌పౌరసత్వం ఇతరత్రా భారీఎత్తున సహాయ సహకారాలు అందినట్లు ఆరోపించింది. విదేశాలకువెళ్లేవారు పాశ్చాత్యసంబంధాలను కలిగి ఉన్న వారు గూఢచర్యం చేస్తున్నారని ఇరాన్ చాలాకాలంగా ఆరోపణలుచేస్తూనే ఉంది. తదనంతరం చర్చల్లో వారితో బేరసారాలుచేస్తూ వారినితరచూ వినియోగించుకుంటూ వస్తోంది. ప్రైవేటు మేధోమథనం గ్రూపును నిర్వహిస్తున్న అక్బరీని 2019లోనే ఇరాన్ అరెస్టు చేసింది. గూఢచర్యం, జాతీయభద్రతకు సంబంధించిన వివిధ అభియోగాలపై అతడిని అరెస్టుచేసినట్లు ఇరాన్ మీడియాలోప్రముఖంగా వార్తలురావడమేకానీ ప్రభుత్వం నుంచి ఇతిమిద్ధమైన వివరణ కానీ, స్పష్టతకానీ లేదు. సహజంగానే ఇరాన్‌లో ఈఆరోపణలున్నవారిని రహస్యంగా విచారణచేస్తారు. పౌరహక్కులసంఘాలు, నాయకులకు ఇక్కడ ఎంతమాత్రం ఆస్కారం ఉండదు. వారి న్యాయవాదులను కూడా అనుమతించరు. భౌతికంగాను, మానసిక వేధింపులద్వారా తనను పిచ్చివాడిగా మార్చారని, నాస్వేచ్ఛను విచ్ఛిన్నంచేసారని ఆలీరెజా అక్బరీ చేసిన విడియోఒకటి బయటకు రావడంతో మొత్తం వ్యవహారం వెలుగుచూసింది. అయినా కూడా అధికారికంగా ఇరాన్ ఎక్కడా వ్యాఖ్యలు చేయలేదు. అలీరెజాను ఉరితీయడం అనేది రాజకీయంగా ప్రేరేపిత చర్యగానే ఐక్యరాజ్యసమితివంటి అంతర్జాతీయ సంస్థలు పేర్కొన్నాయి. అక్బరీకి మాదకద్రవ్యాలు ఇచ్చారని, కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి వేలగంటలు విచారణచేసారని, అభియోగాలు ఒప్పుకోవాలని నిర్బంధంగా వేధించారని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ ప్రపంచదేశాల్లో ఉరిశిక్షను



ఆలిరెజా అక్బరీ

అమలుచేస్తున్న దేశాల్లో ఇరాన్ పేరుప్రముఖంగా వినిపిస్తుంది. 1984లో సోవియట్ యూనియన్ కోసం గూఢచర్యంచేసారన్న ఆరోపణలపై ఇరాన్ నావికాదళ చీఫ్ అడ్మిన్ బహరమ్ అఫ్జాలీని తొమ్మిది మంది సైనికులతోపాటు ఉరితీసింది. సెప్టెంబరులో యువతి అమ్మిని ఇరాన్ నైతికత పోలీసులు నిర్బంధించిన తర్వాత ఇస్లామిక్‌రిపబ్లిక్‌దేశంలో అశాంతిసెలకొన్నదని చెప్పాలి. అదే దారిలో విదేశాలు కూడా ఇపుడు ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అశాంతికి ప్రస్తుత పాలకులే కారణమన్న వాదనను లేవనెత్తాయి. ఇరాన్ అనుసరిస్తున్న అణ్వాయుధ విధానాలపై అగ్రరాజ్యాలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా ఇందుకు సంబంధించి ఇజ్రాయిల్ మద్దతుతో దాడులకు సైతం తెగబడుతోందని ఇరాన్ ఆరోపిస్తోంది. 2020లో ఇరాన్ అణుశాస్త్రవేత్త హత్య ఇందుకు బీజ వేసింది. ఇజ్రాయిల్‌సహకారంతోనే అమెరికా ఈ హత్యచేసిందని ఇరాన్ ఆరోపణలుచేసింది. విదేశీ నిఘా ఏజెన్సీలు దేశంలోకి ప్రవేశించాయని ఇక్కడి నుంచే ఇరాన్‌ప్రచారం ప్రారంభించింది. ఇరానీ బ్రిటన్‌దేశస్తునిగా అత్యంత శక్తివంతమైన సీక్రెట్ అధికారిగా పేరున్న ఆలిరెజా అక్బరీని ఎలా తన దారికి తెచ్చుకోవాలో తెలియని ఇరాన్ చివరకు అతడిని తొలగించుకుంటేనే తమదేశ రహస్యాలు బయటికి పొక్కవన్న భావనతోనే ఇలా ఉరిశిక్షను అమలుచేసిందని ఇపుడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్బరీ గతంలో ఇరాన్ ఇరాక్‌మధ్య ఎనిమిదేళ్ల యుద్ధం తర్వాత 1988లో కాల్పుల విరమణ అమలును పర్యవేక్షించాడు. ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో కలిసి పనిచేసారు. సంస్కరణల వాద అధ్యక్షుడు మహ్మద్ హయాంలో అతడు శంఖానీ ఆధ్వర్యంలో డిప్యూటి రక్షణమంత్రిగా కూడా పనిచేసాడు. తనమాట వినని, నిష్పాక్షిక వైఖరిని ప్రదర్శించే అధికారులకు ఈ దైవపాలనలో మరణశిక్షలే ఉంటాయనడానికి అలీరెజా ఉరి ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. ●

---

# కష్టాల కడలి నుండి కర్షకులు గట్టెక్కేదెప్పుడు?



తండ సదానందం

జై జవాన్, జై కిసాన్ అంటూ నినదిస్తూ దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించడానికి సిద్ధపడి విధులను నిర్వర్తిస్తున్న సైనికుడు మట్టి పొత్తిళ్ల నుండి తన చెమట చుక్కలను చిందించి ఆహారాన్ని అందిస్తున్న రైతును కీర్తిస్తూ చెప్పిన లాల్ బహుదూర్ శాస్త్రి నినాదం ఎప్పటికీ అజరామారం. కానీ నేటి పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు గడప దాటడం లేదు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధపడి సైన్యంలో చేరుదామంటే ఆ సైన్యంలోని ఖాళీలను కూడా అగ్నిపత్ పేరిట తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకుంటున్నారు. మరోవైపు తాను పస్తులు ఉండి, వాననక, ఎండనకా, చలి అనక ఆరుగాలం శ్రమించి ఆహారాన్ని అందిస్తున్న రైతన్నను 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి రాజును చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించి గద్దెనెక్కిన తర్వాత పాలకులు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ఆఘమేఘాల మీద, దేశమంతా కరోనా విపత్కర పరిస్థితుల్లో మునిగితేలుతుండగా మూడు నల్ల చట్టాలను తీసుకురావడంతో, దేశవ్యాప్తంగా రైతున్నలు ఏకతాటి పైకి వచ్చి సంవత్సరం పాటు పోరాడి, 700 మందిపైగా రైతుల బలిదానాల తర్వాత ప్రభుత్వం దిగివచ్చి చట్టాల అమలును రద్దు చేసి వెనక్కి తీసుకుంటున్నామని ప్రకటించి రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని రైతులు పండించే ప్రధాన పంటలకు కనీస మద్దతుధర చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినప్పటికీ, అమలుపరచకపోగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వ నిధులు, సబ్సిడీలు, బ్యాంకుల ద్వారా అందించే అప్పులు తగ్గించబడ్డాయి. మరోవైపు ఎరువుల సబ్సిడీలు ఎత్తివేయడంతో ఎరువుల ధరల పెరుగుదల, చమురు ధరలు విపరీతంగా పెరగడం, విద్యుత్‌సబ్సిడీలు తగ్గించడంతో విత్తనాల, పురుగు మందుల, ఇతర వ్యవసాయ ఉత్పాదక ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయ సాగు ఖర్చులు బాగా పెరిగి రైతుల ఆదాయంపై ప్రభావం చూపడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంటల ధరలు పడిపోవడం, వరి గోధుమలకు తప్ప మిగతా ప్రధాన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం లేదు. రైతులు పండించిన పంటలలో సగం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. 91శాతం వరి ఉత్పత్తిదారులు, 83శాతం గోధుమ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులప్రకారం కనీసమద్దతు ధర నిర్ణయించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్నది. 2022 నాటికి భారతదేశంలోని రైతులందరికీ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని సాక్షాత్తు ప్రధాన మంత్రి 2016 ఫిబ్రవరి 28న ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో జరిగిన రైతు ర్యాలీలో హామీ ఇచ్చారు. 2022 ముగిసి 2023లోకి అడుగు పెట్టడం జరిగింది. కానీ రైతుల ఆదాయం రెట్టింపు ఏమో గాని రైతుల ఆదాయం క్షీణించడం ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలని ఆ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెబుతూనే మరోవైపు వ్యవసాయం నిర్వీర్యం అయ్యే చర్యలు చేపడుతుండడం ఆశ్చర్యకరం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంవత్సరాలు మారుతున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఎన్ని మారినను వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతుల సంక్షేమం, అభివృద్ధి శూన్యం. రోజురోజుకు పెట్టుబడి వ్యయం పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు పెరిగిపోతున్నాయి. 2018–2019 సంవత్సరంలో దేశంలో సగటున ఒక్కో కుటుంబంపై 74,121 రుణభారం ఉందని కేంద్ర ప్రభుత్వం నివేదికల ద్వారా బహిర్గతం చేసింది. దీంతోపాటు రైతుల ఆత్మహత్యల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాన మంత్రి ప్రకటన తర్వాత దేశంలో 28,572 మంది రైతులు ఆత్మార్పణ చేసుకున్నారు. దీన్ని బట్టి అర్థంచేసుకోవచ్చు. రైతుల ఆదాయాన్ని



రెట్టింపు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా? లేదా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేసే దిశగా పయనిస్తున్నదా? ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2022–2023లో 11వ విడతలో 10కోట్ల 45లక్షల 59వేల 905మంది రైతులకు వర్తిస్తే ఈ సంవత్సరం 12వ విడతలో 8కోట్ల 42 లక్షల 14వేల 408 మంది రైతులకు మాత్రమే వర్తింపచేశారు. రెండు కోట్ల మూడు లక్షల 45వేల 497 మంది రైతులు తొలగింపబడ్డారు. ఫలితంగా 5108 కోట్లు ప్రభుత్వం ఆదా చేసుకుంటుంది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల ఆదాయం రెట్టింపు చేసే సత్వరచర్యలు చేపట్టవలసిందిపోయి గతంలో ఆర్థిక సహాయం అందే ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి నుంచి రైతులను తొలగించడం ఇబ్బందికరం. 2020నుండి కరోనా సంక్షోభం ప్రజలను, రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడం, అదే సమయాన కేంద్రప్రభుత్వం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతాయి అన్ననెపంతో ఎరువుల, సబ్సిడీలకుమంగళం పాడుతూ, ఎరువుల ధరలపై నియంత్రణ కోల్పోవడంతో, ఎరువుల తయారీదారులు ఇష్టానుసారం ధరలు పెంచడం వలన రైతులు భరించలేక, వ్యవసాయాన్ని వదిలిపెట్టలేక కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎరువుల ధరలు పెరిగినా మూడు సరుకులకు తగ్గట్టు సబ్సిడీ నిర్వహించకుండా ఎంతోకొంత నిర్ణయించి చేతులు దులుపుకుంటున్న వైనం కనిపిస్తుంది. ఎరువుల ధరలు 30 నుంచి 40 శాతం వరకు పెరిగాయి. రైతులకు కావలసిన ఎరువుల ధరలు అందుబాటులో లేకపోవడం, సరఫరాలో ఇబ్బందుల వల్ల కృత్రిమకొరతని సృష్టిస్తుండడంతో నానాటికి పెరుగుతున్న ఎరువుల ధరలను భరించలేక రైతాంగం ఆందోళన చెందుతుంది. రైతుల ఆదాయా న్ని రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని సగానికి సగం తగ్గించి వేసింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఆహారం ఎరువుల సబ్సిడీ వ్యయాన్ని 3.7 లక్షల కోట్లకు కుదించుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో కస్టమర్ సర్వీస్ ఛార్జీలు రైతాంగం మెడకు చుట్టుకుంటున్నాయి. కస్టమర్ సర్వీస్ ఛార్జీలు చెల్లించడం లేదని వ్యవసాయ పంప్ సెట్లకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నాయి. దీంతో మోటార్లు నడవక సాగునీరు అందక పంటలు ఎండిపోతు న్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ ఛార్జీలు పాత బకాయిలతో సహా చెల్లించలేకపోతే వచ్చే కరెంటు బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తూ మరోవైపు వివిధ ఛార్జీలతో రైతులపై అదనపు భారాలు మోపు తున్నారు. తెలంగాణలోని ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. లెక్క ప్రకారం 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలు జిల్లాల్లో ఇష్టారాజ్యంగా ఒక మండలంలో 500రూపాయలు, మరో మండలంలో ఆరువందలు, మరికొన్ని మండలాల్లో 700 చొప్పున వసూలు చేస్తున్నారు. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని అందమైన నినాదాలతో ప్రకటన చేస్తూ చేతల్లో మాత్రమే రైతుల జీవితాలను బలిపెట్టే విధంగా పాలకుల చర్యలు ఉండటం విచారకరం. ప్రతిరోజూ రైతుల ఆత్మహత్యలతో కూడిన వార్తలు లేని పత్రిక లేదు. కార్పొరేట్లకు అప్పనంగా 19 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయకపోవడం, రైతులకు మేలు చేసే సబ్సిడీలలో భారీగా కోతలు విధించడం విడ్డూరం. కరోనా కాలంలో కూడా కార్పొరేట్ల ఆదాయం వందల రేట్లు పెరగగా, రైతుల, సామాన్య ప్రజల ఆదా యం పూర్తిగా తగ్గిపోయింది. ప్రపంచమంతటా ఆర్థిక మాంద్యం కమ్ముకొస్తున్న పరిస్థితులలో ఆహార భద్రతకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉండగా, వ్యవసాయరంగాన్ని నిర్మూలించేదిగా ప్రభుత్వాల పనితీరు ఉండటం ఇబ్బందికరం. ఆత్మహత్యల ఆర్తనాదాలతో, ఆకలి కేకలతో, ఉపాధి లేక అల్లాడుతుంటే దేశం వెలిగిపోతుంది, ప్రగతి పదంలో దూసుకుపోతోంది, ఐదు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుకోవడం హాస్యాస్పదం. అన్నదాతల ఆత్మహత్యలు, ఆక్రందనలు నిలువరించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. ●

# గుంటూరు వార్త



శనివారం పండుగ వేడుకల్లో చిన్నారులకు భోగిపళ్లు పోస్తున్న జిఎంసి కమిషనర్‌కీర్తి దంపతులు

## రెట్టింపు ఉత్సాహంతో

# సంక్రాంతి సంబరాలు

- భోగిమంటలు,భోగిపళ్ళు,గంగిరెద్దులు,డప్పు విన్యాసాలు
- ప్రత్యేక ఆకర్షణగా మేయర్,ఎమ్మెల్సీ,కమీషనర్,యార్డు చైర్మన్ల నృత్యాలు
- సంక్రాంతి శోభతో నూతన సందడిని సంతరించుకున్న ఎన్టీఆర్ స్టేడియం
- సంబరాల 3వ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపి అయోధ్య రామిరెడ్డి

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 14, ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు 3వ రోజు రెట్టింపు ఉత్సాహంతో అంబరాన్నంటాయి. శనివారం ఉదయం భోగి మంటలతో ప్రారంభమైన సంబరాల్లో చిన్నారులకు భోగిపండ్లు పోయడం, హరిదాసుల సందడి, గంగిరెద్దుల విన్యాసాలు, సెల్ఫీలు, గాలిపటాలు, పావురాలను ఎగరవేయడం, డప్పుల దరువులతో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సందడిగా జరిగాయి. సంబరాల్లో పాల్గొన ప్రజలు రెట్టించిన ఉత్సాహంతో నృత్యాలు చేయడం, వారి ఉత్సాహాన్ని చూసిన మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏసురత్నం, నగర కమీషనర్ కీర్తి చేకూరి దంపతులు కూడా వారితో కలసి నృత్యం చేస్తూ సంబరాలకు మరింత సంబరాన్ని, ప్రజల్లో ఉత్సాహాన్ని రెట్టింపుచేశారు. ఎంపి అయోద్యరామిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే తెలుగువారి ఇంట నూతన వెలుగులు, శోభను తెస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరూ సంక్రాంతి రోజులా ప్రతిరోజు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, మహిళకు రంగవల్లులు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించామన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో నగర పాలక సంస్థ చేపట్టిన సంక్రాంతి సంబరాలు గ్రామీణ వాతావరణంలో పండుగ చేసుకున్న అనుభూతిని కలిగిస్తున్నాయన్నారు. కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరిని అలరించేలా సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయని, సంస్కృతీ, సాంప్రదాయాలు తెలియడానికి తల్లిదండ్రులు తమ పిల్లలకు సంక్రాంతి సంబరాలకు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి ఏంతో ప్రత్యేకమైన పండుగ అని, పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరినీ అలరించేలా నగరపాలక సంస్థ సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు చిన్నతనంలో గ్రామీణ ప్రాంతాల్లో తాము చేసిన పండుగ ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయని, నేటి తరానికి నాటి సంప్రదాయాలను తెలియజేసేలా నగరపాలక సంస్థ సంబరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ బి.సునీల్‌కుమార్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ అసిస్టెన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్లు, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, ఈఈ సుందరామిరెడ్డి, ఇంజనీరింగ్, వివిధ విభాగాల అధికారులు, నగర ప్రజలు పాల్గొన్నారు.



భోగిమంటల ఉత్సాహంలో కమీషనర్ మేయర్ తదితరులు









సంబరాల్లో ఉత్సాహంగా మేయర్ కమిషనర్ దంపతులు



ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబంతో పాల్గొన్న కమీషనర్ కీర్తి



## రెవెన్యూ, పోలీసులతో ప్రత్యేక బృందాలు

## కోడి పందాలపై

# భారీ నిఘా

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి హెచ్చరిక

**గుంటూరు, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గౌరవ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం జారీచేసిన ఆదేశాలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాల్టీ టూ యానిమల్ యాక్టు 1960 మరియు ఏపీ గేమింగ్ యాక్ట్ 1972 లోని నిబంధనలు అమలు నిమిత్తం సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలోకోడి పందాలను నిరోధించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలుజారీచేసినట్టు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో కోడిపందాలు జరగకుండా పర్యవేక్షించేందుకు మండలాలు, రెవెన్యూ డివిజన్ వారీగా రెవెన్యూ, పోలీసు అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలోపెట్టుకుని ఏ మండలాల్లో అయితే కోడిపందాలు జరుగుతాయో వాటిపై గట్టి నిఘా పెట్టాలని రెవెన్యూ, పోలీసు శాఖలను ఆదేశించారు. ఒక్కో మండలానికి తహశీల్దార్, సబ్ఇన్‌స్పెక్టర్లు, పోలీసుకానిస్టేబుల్స్, జీవరక్ష సంఘం, జంతు సంక్షేమ సంఘాల ప్రతినిధులతో టీంలను నియమించినట్టు తెలిపారు. మండల బృందానికి సంబంధిత తహశీల్దార్ నేతృత్వం వహిస్తారు.. గుంటూరు తూర్పు, పశ్చిమ, మేడికొండూరు, పెదకాకాని, పెదనందిపాడు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, తాడికొండ, తుళ్లూరు, వట్టిచెరుకూరు, చేబ్రోలు, దుగ్గిరాల, కాకుమాను, కొల్లిపర, పొన్నూరు, తాడేపల్లి, తెనాలి, మంగళగిరికి బృందాలను నియమించారు. ఈ జాయింట్ ఇన్స్‌పెక్షన్ టీంలు ఒక ఫొటోగ్రాఫర్‌ను నియమించుకుని తక్షణమే నిఘా పెట్టాలని ఆదేశించారు. ఇదేవిధంగా గుంటూరు, తెనాలి డివిజన్లకు వేర్వేరుగా కమిటీలను నియమించారు. గుంటూరు డివిజన్ కమిటీకి ఆర్డీఒ ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌డిపిఒ నార్త్, సౌత్, ఈస్టు, వెస్ట్‌లను నియమించారు.. తెనాలి డివిజన్ కమిటీలో సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్‌డీపీఒ తెనాలి, గుంటూరు సౌత్‌లను నియమించారు. కోండి పందాల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని, ఎస్పీ మునిసిపల్ కమిషనర్‌ను పశుసంవర్ధక శాఖ జెడీలకు సూచించారు.. ఈనెల 18 వరకు నిఘా బృందాలు పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. అలాగే దాడులు సందర్భంగా సీజ్ చేసిన నగదు, కోడి కత్తులు వంటిని నివేదికల రూపంలో అందించాలన్నారు. పైన తెలిపిన ఉన్నత న్యాయ స్థానముల వారి ఉత్తర్వులను మరియు చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.



## సత్తెనపల్లిలో సంక్రాంతి జోష్

- భోగి వేడుకలో డ్యాన్స్ చేసి ఆకట్టుకున్న మంత్రి అంబటి రాంబాబు

8



## బివిఆర్ జడ్పీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**ప్రత్తిపాడు, జనవరి 14, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు బివిఆర్ జడ్పీ హైస్కూలులో బాపట్ల చెన్నారెడ్డి ధర్మసత్రం ఆధ్వర్యంలోసంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల , విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహి ంచారు. ఈసందర్భంగా ముగ్గులపోటీలకు విశేష స్పందన వచ్చిది..



400 మీటర్ల రన్నింగ్ రైతులకు ట్రాక్టర్స్‌లో పందాలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించటం జరుగుతుందని బాపట్ల చెన్నారెడ్డి ధర్మసత్రం చైర్మన్ గంగిరెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు. విజేతలకు ఆదివారం సాయంత్రం బాపతు చెన్నారెడ్డి ధర్మసత్రంలో ప్రదానం జరుగుతుందన్నారు..

## కృషి పట్టుదలతోనే పోటీ పరీక్షల్లో విజయం

**గుంటూరు విద్య, జనవరి 14, ప్రభాతవార్త :** మనస్సును ఆధీనంలో ఉంచుకొని నమ్మకంతో మంచి అలవాట్లను అలవర్చుకొని నిబద్ధతతో పనిచేస్తే విజయం మీదే అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ఉద్యోగ పోటీ పరీక్షల అభ్యర్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. శనివారం బ్రాడీపేటలోని జివిఆర్ కోచింగ్ సెంటర్‌లో కానిస్టేబుల్, ఎస్సైస్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వీరయ్య ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిధిగా ప్రత్యూష సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు. రానున్న ఏడు రోజులు అభ్యర్థులకు ఎంతో కీలకసమయమని, ఇప్పటివరకు నేర్చుకున్న సబ్జెక్టులను మరొకమారు మనస్సులో మననం చేసుకుంటూ ఈనెల 22న జరిగే పరీక్షకు సంసిద్ధులు కావాలన్నారు. ఈ తక్కువ సమయంలో ప్రణాళిక బద్దంగా, క్రమపద్దతిలో చదివితే విజయం సులువు అవుతుందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు పేద, మధ్య తరగతి వారేని ఉదాహారణలు పేర్కొన్నారు. మీరు గెలిస్తే మీ తల్లిదండ్రులు కూడా గెలిచినట్లేనని కావున మీ విజయాల ద్వారా తల్లిదండ్రులను గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఏఎస్ఐ మాణిక్యరావు, విప్పర్ల విజయభాస్కర్, ఉపాధ్యాయుడు కొరిమి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి ప్రత్యూష సుబ్బారావును, జివిఆర్ సంస్థ డైరెక్టర్ తురకా వీరయ్య ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జివిఆర్ అభ్యర్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

**ప్రత్తిపాడు, జనవరి 14, ప్రభాతవార్త:** చిన్ననాటి పాఠశాలల స్నేహితులందరూ కలిసి సంక్రాంతి పండుగ సందర్భంగా ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. స్నేహితుల ందరూ ఒక చోట చేరుకుని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. చిన్నతనం లో చేసిన అల్లరి చిలిపిచేష్ట లను గుర్తుచేసు కున్నారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి చేశారు.. కార్యక్రమ ంలో వై.రమేష్, పి.శ్రీనివాసరెడ్డి, ఎం.నరేందర్‌రెడ్డి, ఎస్.ఈశ్వర్ రెడ్డి, బి.రాజ శేఖర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, ఎస్‌కె బాజీ, ఎస్‌కె రసూల్, ఎస్‌కె ఆరిఫ్, టి.శ్రీకాంత్, టి.సమర సింహారెడ్డి, యస్‌కె కరిముల్లా , పఠాన్ మస్తాన్, తమ తోటి స్నేహితులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా గోదారంగనాధుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, జనవరి 14, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో డిసెంబర్ 16నుంచి జనవరి 14వరకు టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర కోగంటి వెంకట శ్రీ రంగనాయకి చే తిరుప్పావై సేవా కార్యక్రమాలు, తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్న క్రమంలో శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక అలంకరణచేసి, చిన్నారులకు వేడుకగా భోగిపండ్లు పోసి తల్లిదండ్రులు ఆనందపరవశులైయ్యారు. ఈ సందర్భంగా గోదా అమ్మవారు 30పాశురాలను ముగించిన సందర్భంలో శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం కనులపండువగా జరిగింది. ఆలయ అర్చకులు మాధవస్వామి బృంధం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, బొర్రా ఉమామహేశ్వరరావు, ఊటుకూరి నాగేశ్వరరావు, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం విశేషంగా పాల్గొన్న భక్తులకు తీర్ధప్రసాదాలను అందించారు.








గుంటూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భోగి వేడుకల్లో ప్రభుత్వానికి వ్యతిరేకరంగా ప్రదర్శన నిర్వహించిన నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మహమ్మద్ నజీర్ తదితరులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## ల్యాబ్ టెక్నీషియన్,కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**గుంటూరు విద్య, జనవరి 14, ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య శాఖ పిహెచ్‌సిల్లో ల్యాబ్ టెక్నిషియన్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, చికిత్సల కోసం పిహెచ్‌సీలకు వచ్చే రోగులకు 63రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తెస్తూ అందుకుగాను ల్యాబ్ టెక్నిషియన్‌లకు ప్రభుత్వం ట్రైనింగ్ ఇవ్వాలనే నిర్ణయాన్ని సాదరంగా స్వాగతిస్తున్నామని అయితే ల్యాబ్ టెక్నిషియన్ల, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు కోరారు. రాష్ట్ర ప్రజారోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు రామిరెడ్డిని విజయవాడ గొల్లపూడిలో కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను రామిరెడ్డి దృష్టికి అసోసియేషన్ నాయకులు తీసుకొచ్చారు. ట్రైనింగ్ సమయాల్లో మార్పులు చేయమని, కాంట్రాక్టు ల్యాబ్ టెక్నిషియన్లకు, హెల్త్ అసిస్టెంట్, స్టాఫ్ నర్సు, ఫార్మసిస్ట, ఎఎన్ఎం, ఇతర కాంట్రాక్టు ఉద్యోగులు అనేక ఎండ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని, తగిన ఉత్తర్వుల ద్వారా వారి బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే అపరిష్కృతంగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి ఏలికొండారెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ పి.సిద్దార్ధ, బాపట్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూరపాటి సత్యంరాజు, బడుగు శివాజీ, పుల్లారావు తదితరులు రామిరెడ్డికి వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.



మహారాజ శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.94/2020
బిట్వీన్ :
చేబ్రోలు నారాయణ రావు - వాది
మరియు
యారం నీరవాంజని నివేదిత వగైరా - ప్రతివాదులు
నోటీసు
టు,
(డి1)యారం నీరవాంజని నివేదిత
భర్త : అదవి కొలను పాల్ సద్గున్, ఎంప్లాయి, నివాసము దేవపురం, బిసైడ్ అశోక్ నగర్, గుంటూరు టౌన్, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా.
పై నెంబరు గల కేసు మీకు నోటీసు నిమిత్తమై దీ.25-01-2023 వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసి యున్నారు. మీరు దీ.25-01-2023 వ తేదీన స్వయముగా కాని, ప్లీడరు ద్వారా కాని ఉదయం 10 గంటలకు హాజరై మీ వాదన ఏమైన ఉంటే శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినది. మీరు అలా చేయని ఎడల సదరు కేసును శ్రీ కోర్టు మీ పరోక్షమున తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయటమైనది.
వాయిదా : 25-01-2023
స్థలము : చిలకలూరిపేట
తేది : 13.01.2023
ఇట్లు
ఎస్. సుధాకర రెడ్డి (అడ్వకేట్),
చౌత్రా సెంటర్, చిలకలూరిపేట, సెల్ నెం.94908 97827

# ఘనంగా భోగిమంటలు, కోలాట ప్రదర్శనలు



**పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త:** పట్టణంలోని అవ్వారు వారి వీధిలో కోటా వెంకట శ్రీనివాసరావు-ఇంద్రాణి దంపతుల నేతృత్వంలో శనివారం తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. తొలుత భోగిమంటలతో ప్రారంభమైనకార్యక్రమం రంగు రంగుల ముగ్గుల తీర్చిదిద్దడం, కోలాటాల ప్రదర్శనలు, సంప్రదాయ ఆటపాటలతో అత్యంత వైభవంగా సంబరాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో వేలాది మంది పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ మాట్లాడుతూ తెలుగువారి అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగల్లో సంక్రాంతి ఒకటన్నారు. అతి పెద్ద పండుగ కూడా ఇదేనని చెప్పారు. ఈ పండుగకు ఎవరెవరు ఎక్కడెక్కడున్నా సొంత ఊర్లకు వెళ్ళి వేడుకలను ఘనంగా ఆనంద సంతోషాల మధ్య నిర్వహించుకోవడం ప్రాచీన కాలం నుంచి వస్తున్న సంప్రదాయమన్నారు. ఈ సంక్రాంతి పర్వదినం అందరి కుటుంబాలలో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, శాంతిని చేకూర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రసాదవినియోగం జరిగింది.

# ఘనంగా గోదా కళ్యాణం

**పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త:** పట్టణంలోని నేతాజీనగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ ంా వ ా ల య ు ం ల ో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని విశేషార్చనలు నిర్వహించారు. నెల రోజుల నుంచి వేవకుజామునే స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించిన భక్తులు శనివారం శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం వద్ద తిరునాళ్ళ వాతావరణం నెలకొంది. గత రెండు సంవత్సరాల నుంచి కోవిడ్ నేపథ్యంలో ఇలాంటి పండుగలకు దూరంగా ఉన్న భక్తులు ఈ ఏడాది ఆ లోటును తీర్చే విధంగా వేడుకలను నిర్వహించారు.స్వామి, అమ్మవార్లకు ఇష్టమైన వివిధ రకాల పిండి వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు పానకం, వడపప్పు, చక్కరపొంగలి, పులిహోర తదితర ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులందరికీ బంగారపు శంఖుతో తీర్థాన్ని అందజేశారు. దేవాలయం కమిటి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు దగ్గరుండి అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించారు. శ్రీ గోదాదేవి రంగనాయకస్వాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# ఆర్టీసి స్థలం లీజుకు



**పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టిసీ డిపోకు చెందిన ఖాళీ స్థలాన్ని అద్దెకిచ్చేందుకు టెండర్లు పిలువడినట్లు ఆర్టీ డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డిపో ఆవరణలోని 1.5ఎకరాల స్థలాన్ని 15సంవత్సరాలు అద్దె ప్రాతిపదిక లీజుకిచ్చేందుకు సంస్థ తీర్మానించిందన్నారు. టెండర్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ ఫిబ్రవరి మూడవ తేదీ అని చెప్పారు. సీల్డ్ వేసిన టెండర్లను నెల్లూరు ఈడి కార్యాలయంలో 15గంటలకు తెరువబడునని చెప్పారు. పూర్తి వివరాలకు ఆర్టిసి వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శాస్త్రోక్తంగా భోగి పండుగ

**పొన్నూరు, జనవరి 14,ప్రభాతవార్త:** పట్టణ పరిధి తెలగపాలెం రామమందిరంలో ధనుర్మాసోత్సవాలలో భాగంగా శనివారం భోగి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవాలయం ముందు భోగిమంటలను వేశారు. ఆలయ అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యుల(రాము), దేవరాజస్వామి ఆచార్యులు తిరుప్పావై పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భోగి మంటల ప్రత్యేకతను వివరించారు. రాష్ట్రమంతా సస్యశ్యామలంగా ఎటువంటి బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ విశేషార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోకల ప్రసాద్, తన్నీరు హరివెంకట శివరామకృష్ణ, పెద్ద ఎత్తున మహిళలు. ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న బొమ్మల కొలువు

**కొల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త:** స్థానిక లక్ష్మీ శ్రీనివాస టవర్స్‌లో సంక్రాంతి సందర్భంగా గాడేపల్లి తేజస్విని, గాడేపల్లి కావ్యశ్రీలు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువుపలువురిని ఆకట్టుకుంది. ప్రతి సంవత్సరం ఏర్పాటుచేసే బొమ్మల కొలువుతోపాటు క్రింది వరుసలో వినూత్నంగా ద్వాదశ జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేశారు.



# తోకలవానిపాలెం సర్పంచ్‌కు అభ్యుదయ పురస్కారం

**కొల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని వామనగుంటపల్లి గ్రామానికి చెందిన హేతువాది, కమ్యూనిస్ట్, బుద్దిస్ట్ కోగంటి నరసింహారావు (సత్యం మాస్టారు) శత జయంతి ఉత్సవాల సందర్భంగా అమ్మఫౌండేషన్ అభ్యుదయ పురస్కారం ఆయా రంగాల్లో కొంతమందికి అందజేశారు. అందులో భాగంగా మండలంలోని తోకలవానిపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్‌గా నేను చేస్తున్న కృషికి అభ్యుదయ పురస్కారం ఇచ్చారని కృష్ణమోహన్ తెలిపారు. శనివారం వామనగుంటపల్లిలో కోగంటి నరసింహారావు శత జయంతి ఉత్సవాలు జరిగాయి. సభలో అనేక మంది రాజకీయ ప్రముఖులు, ఆయా రంగాల్లోని ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. పురస్కారం అందుకున్న కృష్ణమోహన్ మాట్లాడుతూ నరసింహారావు ఉపాధ్యాయునిగా ఈ ప్రాంతంలో అనేక మంది విద్యార్థులను మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దారన్నారు. ప్రజలను చైతన్య పరిచారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఎందరికో ఆదర్శప్రాయుడు నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు కుమారుడు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద బెల్టుషాపులు నిర్వహణ!

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మద్యం దుకాణాలకు 500మీటర్ల పరిధిలో మద్యం తాగటం కానీ,బెల్టు షాపులు నిర వ్వహించడం కానీ చేయకూడదన్న ప్రభుత్వ నిబంధనలు అమల్లో ఉన్నాయి.ఇవేమీ పట్టించుకోకుండా బెల్టుషాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులపై,మందుబాబులై చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్న పోలీస్ యంత్రాంగం,వట్టిచెరుకూరు మండల కేంద్రం నుండి ముట్లూరు వైపు వేళ్ళేదారిలో గల ప్రభుత్వ మద్యం దుకాణానికి 500మీటర్ల పరిధిలో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.బెల్టుషాపు నిర్వాహకుల మధ్య గతంలో కొట్లాటలు జరిగి పోలీసు కేసులు దాకా వెళ్ళాయని సమాచారం.అప్పట్లో పోలీస్ అధికారుల చర్యలతో చుట్టుపక్కలకు వెళ్ళటం మానివేసిన మందుబాబులు,ప్రస్తుతం మళ్ళీ ఆ పరిసరాలు మందుబాబుకలు అడ్డాగా మారాయి.పోలీసు అధికారులు ముందుచూపుతో సమస్యలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

### కోనా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**-మన దేశ సంస్కృతి,సంప్రదాయాలకు నిలయం సంక్రాంతి పండుగ**

**-నియోజకవర్గ ప్రజలను ఉత్సాహ పరిచిన మ్యూజికల్ నైట్**

**బాపట్ల,జనవరి10,ప్రభాతవార్త :** బాపట్లలో కోనా ప్రభాకరరావు చారిటబుల్ ట్రస్ట్ అధ్వర యంలో నిర్వహించిన సంక్రాంతి సంభరాలు అంబరాన్ని అంటాయి.ప్రతి ఏడాదినిర్వహించే విధంగానే ఈ ఏడాది మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అధ్వర్యంలో నిర్వహించిన సంభరాలు నియోజకవర్గ ప్రజలను అనందంలో ముంచాయి.ఈ సంభరాల్లో భాగంగా శనివారం ఉదయం బాపట్లలో వేంచేసియున్న శ్రీ బావన్నారాయణ స్వామి దేవాలయంలో కోనా రఘుపతి సతీమణి రమాదేవిలు సా వ్యమివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఉదయం బోగి మంటలు,పొంగళు ,,,గంగిరెద్దుల ప్రధర్శనలు చూపరులను అలరించాయి.సాయింత్రం స్థానికి ఎబియం కాంపౌండ్‌లో ఏరా ్వటు చేసిన పశుప్రధర్శనలో పాల్గోన్న వివిధ రకాల జాతుల పశువులు పలువురిని అలరించాయి.ఈ సందర్భంగా మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు నిలయం సంక్రాంతి పండుగ అని అన్నారు. ఈపండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన అకాంక్షించారు.మనసంస్కృతిని తరువాత తరాలకు వారసత్వం సంపదగా ఇవ్వాల్సి న బాధ్యత మన పై ఉందన్నారు.అనంతరం ఎబిఎం కాంపౌండ్‌లో నిర్వహించిన మ్యూజికల్ నైట్ కార యక్రమం నియోజకవర్గ ప్రజలను ఎంతగానో ఉత్సాహపర్చింది.ఈ మ్యూజికల్ నైట్‌లో ప్రముఖ సీని సంగీత గాయకులు యశస్వీ,సింహా,శ్రీరామచంద్ర,కీర్తనాశర్మ,హారికా నారాయణ్,మనీషా, అదితి,జయంత్‌లతో పాటు జబర్‌దస్త్ ఫేమ్ చమక్‌చంద్ర టీమ్ ల అద్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ప్రే క్షకులను ఎంతగానో ఉర్రూతలు ఊగించాయి.





# సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-నేరస్థులు నేర ప్రవృత్తిని విడనాడాలి**




**బాపట్ల,జనవరి14,ప్రభాతవార్త :** సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.జిల్లాలో ప్రజా శాంతికి భంగం కల్గకుండా శాంతి భద్రత పరిరక్షణకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిరోదించటం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.సా ్థనిక జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో రౌడిలు,సస్పెక్ట్స్,మాజి నేరస్తులు,జైలు శిక్ష అనుభవించి ఇటివల బయటకు వచ్చిన వ్యక్తుల మీద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతిభద్రతలను అదుపుచేస్తున్నామన్నారు.జిల్లాలో ప్రశాంతమైన వాతావరణలో ప్రజలు జీవించెందుకు చట్టపరమైన పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడా కూడా రాజి పడకుండా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందన్నారు.దీనిలో భాగంగానే బాపట్ల పట్టణానికి చెందిన మంగళగిరి రాహుల్‌తేజ పై బాపట్ల పోలీసు స్టేషన్‌లో రెండు హత్యాయత్న కేసులతో పాటు మొత్తం 8 కేసులలో నిందితుడిగా ఉండి బాపట్ల పట్టణ పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్నా ప్రభుత్వ,పోలీసు శాఖ అదేశాలను పాటించకుండా చట్ట వ్యతిరేకంగా వ్యవహరి స్తూ ప్రజాశాంతికి భంగం కల్గిస్తున్నాడన్నారు.అయినప్పటికి అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం వలన జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ద్వారా పీడి చట్టం అమలు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించామన్నారు.అదే విధంగా నేరం చేసిన వ్యక్తులలో మార్పు తీసుకోని రావడం కోసమే రిమాండ్‌కు పంపటం జరుగుతుందన్నారు. రిమాండ్ కాల పరిదిలో వారి మనస త్త్వాన్ని మార్చుకొని ప్రజలకు ప్రజాశాంతికి భంగం కల్గకుండా సమాజంలోఇతర పౌరులు వలే నడుచుకోవడంకోసమే ఇటువంటి శిక్షలు అమలు చేస్తుంటామన్నారు.కాని వాటిని కూడా లెక్కచేయకుండా వరుసగా నేరాలు చేస్తూ అదే నేర ప్రవృత్తిగా జీవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని వారిపై పిడి చట్టం ప్రయోగించటం జరుగుతుందన్నారు. అవసరమైతే జిల్లా బహిష్కరణ విదించడానికి కూడా వెనకాడిలేదని హెచ్చరించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని నేరస్దులు వారి జీవితాన్ని సరిచేసుకోవాలన్నారు.

# ఎస్పీవిఎన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**--పాల్గొన్న 700మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు**

**మంగళగిరి, జనవరి 14, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని నవులూరు పుట్టరోడ్డులోని శ్రీ ఫణీంద్ర విద్యానికేతన్ (ఎస్పీవిఎన్) ప్రాంగణంలో పూర్వ విద్యార్థిని,విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.1987నుంచి 2018వరకు ఫణీంద్ర స్కూల్లో చదివిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.మధు స్మృతులను గుర్తు చేసుకొని ఆనందించారు.దూరమైన చిన్ననాటి మిత్రులను కలుసుకొని కుశల సంభాషణలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆత్మీ కలయిక కొనసాగింది.స్కూల్ వ్యవస్థాపకురాలు అన్నప్రగడ భవాని మాట్లాడుతూ 1987లో నవులూరు ప్రాంతంలో పిల్లలు విద్యకు చాలామంది దూరంగా ఉన్నారని పుట్టతోట ప్రాంతంలో స్కూల్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో శ్రీ ఫణీంద్ర విద్యానికేతన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.1987మే 24న స్కూల్ స్థాపించి,ప్రారంభించిన రోజు 200మంది స్కూల్లో అడ్మిషన్‌లు వచ్చాయని తెలిపారు.రూ.10/-ల ఫీజుతో 7వ తరగతి వరకు (1994) వరకు నిర్వహించామని తెలిపారు.10వ తరగతి తొలిబ్యాచ్ 1996-2018వరకు పాఠశాల నిర్వహణ భాధ్యతలు నిర్వర్తించడం జరిగిందన్నారు.పూర్వ విద్యార్థి షేక్ ఖలీల్ మాట్లాడుతూ 1996-97తొలి పదో తరగతి బ్యాచ్ సుమారు 700మంది పూర్వవిద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ కలయిక భాగస్వాములైయ్యారని తెలిపారు.అన్నప్రగఢ భవానీ రామకృష్ణ దంపతులను పూర్వ విద్యార్థులు బ్యాచ్‌ల వారీగా ఘనంగా సత్కరించారు.పూర్వవిద్యార్థిని దానబోయిన మధు దీప్తి కుమార్తె దీక్షితకు భవానీ చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నప్రగఢ రమణ,పిటి కోచ్ సత్యనారాయణ,పూర్వ విద్యార్థులు బత్తుల సాంబశివరావు,షేక్ ఖలీల్,షేక్ కాజా,పఠాన్ బాజీఖాన్,రుద్రు రాజేష్,తోట గోపి,మట్టుకొయ్య కృష్ణ,తాయి బాబు,తదితరులు పాల్గొనా న్నరు.




# శాలివాహనులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- కేసన శంకరరావు**

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** శాలివాహన కులస్తులను ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. శనివారం చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులను కలసి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఈ గ్రామంలో 150కుటుంబాలు ఈ వృత్తిని నమ్ముకొని, ఈ వృత్తిపై జీవనం సాగిస్తున్నారని, వీరికి అవసరమైన ముడి సరుకులు, యంత్ర పరికరాలు, వర్షాకాలంలో తయారు చేసిన కుండలను కాల్చేందుకు పక్కా షెడ్లును నిర్మించాలని, అలాగే వ్యక్తిగత రుణాలు అందుబాటులోకి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుల వృత్తులు అంతరించిపోతున్న తరుణంలో పేద వార్గల వారికి అవసరం అయ్యే కుండలు, తదితర సామాగ్రి తయారు చేసే శాలివాహనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కేశన శంకరరావు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు జి.ద్వారకానాథ్, కొడాలి శ్రీనివాసరావు, కుమ్మరి శాలివాహన సంఘం చేబ్రోలు మండలం అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, సుబ్బారావు, శ్రీనివాసు, చిరంజీవి, నాగేశ్వరరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో చిన్నారులకు భోగి పండ్లు

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంస్థలు, ఆధ్యాత్మిక, సేవా కమిటీ, తెనాలి పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం సంయుక్తంగా శనివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మరక సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయబద్ధంగా చిన్నారులకు భోగి పండ్ల కార్యక్రమం, వేద శీర్వచనము నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాల శేషాచలం, తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. సూర్యుడు మరక రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రాంతి అంటారని, భోగి రోజు అన్ని చెడు కర్మలు తొలగాలని, చిన్నారులకు మేడు జరగడం కోసం సూర్య దేవుని ఆశీస్సులు లభించడం కోసం పురాతన కాలం నుంచి చిన్నపిల్లలకు భోగి పండ్లు, చిల్లర నాణాలు అక్షితలు, పూలు కలిపి దిష్టి తీస్తారని, దీని వలన చిన్నారులకు బాలారిష్టాలు తొలగిపోతాయని, అలాగే చిన్నారులకు బాలరిష్టాలు తొలగిపోతాయని, అలాగే చిన్నారులకు బ్రహ్మరధ్రం మీద పొర పలుచగా ఉంటుంది. కాబట్టి ఈ రేడి పండ్లు తలమీద తగలడం వల్ల బ్రహ్మరధాన్ని శక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్యాత్మిక సేవా కమిటీ ఛైర్మన్ చుండూరు శివప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు కొండవీటి లక్ష్మీ పద్మావతి, నిర్వహించారు. 150మందిపైగా చిన్నారులు పాల్గొన్నారు. ఎ.పూర్ణ చంద్రరావు, తూనుగుంట్ల సుబ్బారావు, రమణ, వెచ్చా, నాగరాజారావు, మాదాల పూర్ణ, చట్టా వెంకట నాగేశ్వరరావు, అచ్యుత సాంబశివరావు, వినోద్, ఆర్యవైశ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 1 ప్రతులను భోగి మంటల్లో దహనం చేసిన మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** సభలు సమావేశాలు రోడ్ షోలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి ప్రతులను మాజీ మంత్రి తెనాలి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం తెల్లవారు జూమున శివాజీ చౌక్ వద్ద భోగి మంటల్లో వేసి తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా ముందుకు రావాలని, సైకో పోవాలి సైకిల్ రావాలి అని పిలుపునిచ్చారు. పరిపాలనలో విశేష అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వస్తేనే రాష్ట్రానికి రక్షణ ఉంటుందని, ప్రజలంతా ఈ విషయం గమనించాలని కోరారు. చీకటి జీవోలతో తమ ఉద్యమాన్ని ఆపలేరని, రోజు రోజుకు ప్రజలు తమపై నమ్మకం పెంచుకుంటూ ప్రజాశక్తిగా ముందుకు కదులుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, సంప్రదాయ బద్ధంగా అత్యంత శోభాయమనంగా జరుపుకునే సంక్రాంతి పండుగతో తెలుగు లోగిళ్ళన్ని, రంగు రంగుల రంగువల్లులతో కళకళలాడాలని, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. ఈ సందర్భంగా యావత్ ప్రజానీకానికి ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# సురేష్‌బాబుకు సత్కారం

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శనివారం ప్రముఖ కళాకారుడు పత్తిపాటి సురేష్‌బాబుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో మద్ది మల్లిఖార్జునరావు, విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, ఎ.వెంకటేశ్వరరావు, కాంతారావు, జగన్, ఎం.రాఘవరావు, పి.రవీంద్ర, డి.భాస్కర్, కె.ఏడుకొండలు, మైనేని నాగభూషణం, కంచర్ల నాగభూషణం, అవధాని, కుటుంబరావు, తరుణ హేమంత్‌కుమార్, వెనిగళ్ళ శివప్రసాద్, విజయ్‌రెడ్డి, వెనిగర్ల సాంబశివరావు, బొమ్మిడి అంతిమరాజులు పాల్గొన్నారు.



# ఘనంగా రంగనాధస్వామి కళ్యాణం

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసంలో భాగంగా శనివారం గోదారంగనాధ స్వామి వారి కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కొండపి వసుంధర, బృందం సంకీర్తన గానం జరిగింది. కళ్యాణమమ్మ కళ్యాణం, పిడికెడ తలంబ్రాలు, బ్రహ్మ కడిగిన పాదం అని పలు కీర్తనలు ఆలపించారు.



# ఆదివారం కులదేవతలకు గ్రామోత్సవం

**తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త :** ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి 10గంటల వరకు కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి, గోదా రంగనాయక స్వామివార్లకు గ్రామోత్సవం జరుగుతుందని ఆర్యవైశ్య సభ్యులందరూ కుటుంబ సమేతంగా హాజరు కావాలని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సత్రం కమిటీ అధ్యక్షులు నూకల వెంకట వేణుగోపాలరావు తెలిపారు.

# హోంగార్డు మల్లవరపు వెంకట కృష్ణారావు మృతదేహానికి ఘననివాళి

తెనాలి, జనవరి 14, ప్రభాత వార్త : పోలీస్ విభాగంలో హోంగార్డుగా పని చేస్తున్న మల్లవరపు వెంకట కృష్ణారావు (47)బాత్‌రూమ్‌పై కప్పు పెచ్చులూడి పడటంతో మృతి చెందాడు. స్థానిక ముత్తెంశెట్టిపాలెంలో నివాసం ఉంటున్న వెంకట కృష్ణారావు శనివారం తెల్లవారు ఝూమున బాత్‌రూమ్‌కు వెళ్ళగా పైకప్పు పెచ్చులు ఊడి పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గత 15సంవత్సరాలుగా హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. మృతుని భార్య, కుమారుడు, కుమార్తె కలరు. పోలీసు సిబ్బంది వెంకట కృష్ణారావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వైభవంగా భోగ భాగ్యాల భోగి

### ఎమ్మెల్యే పీఆర్కేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు, కార్యకర్తలు

**మాచర్ల, జనవరి 14 ప్రభాతవార్త:** భోగ భాగ్యాలను కల్పించే భోగి పండుగను శనివారం మాచర్ల నియోజకవర్గ పరిధిలో వైభవంగా నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వేకువజామునే భోగి మంటలను వేశారు. తమకు భోగ భాగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి తమ అభిమాన నేత ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను కలిసేందు



కు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పట్టణానికి చేరుకున్నారు. తమ నేతను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువులు, పూలమాలలతో ఎమ్మెల్యే పీఆర్కేను ఘనంగా సన్మానించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన వారు ఎమ్మెల్యే పీఆర్కే స్వగృహం వద్ద కోలాట ప్రదర్శన జరిపారు. ఇది అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. మండలంలోని భైరవునిపాడుకు చెందిన నేతలు ఎమ్మెల్యే పీఆర్కేను కలుసుకొని శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బోయ మహేష్‌రెడ్డి, తీగూరి తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, గంటా మోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసే ప్రభుత్వం

**కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసేందుకే జీవో నంబరు 1ని రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చిందని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలోని స్థూపం వద్ద భోగి మంటల్లో జీవో నంబరు 1 ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా, కూరాకుల వెంకటశివయ్య, సూరె హనుమంతురావు, ఇందూరి శ్రీనివాసరావు, సుభాని, నూనె వెంకటేశ్వర్లు, జింకల రమణ, పార్వతమ్మ, చెన్నయ్య, మణిదీప్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి సంబరాలు

**కారంపూడి, జనవరి 14 ప్రభాతవార్త:** పండుగల్లో అతి పండుగ భోగి సంబరాలు శనివారం మిన్నంటాయి. భోగి పండుగ సకాల సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటిలోనూ భోగి పండుగ జరుపుకొని భోగి మంటలు వేశారు. జానపద నృత్యాలు చేస్తూ భోగి మంటలు చుట్టూ తిరిగారు. ఇళ్ల ముందు మహిళలు రకరకాల రంగులను తీర్చిదిద్దారు. హరిదాసు, బసవన్నలతో గ్రామాల్లో సంక్రాంతి కళ తెచ్చింది. వరి కోతలు



ముగించుకొని ధాన్యం ఇళ్లకు తెచ్చుకున్న రైతు గ్రామాల్లో ని ఇళ్లు కళకళలాడుతున్నాయి. కొత్త అల్లుళ్లతో ప్రతి ఇంటా సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. రకరకాల పిండి వంటలతో గుమగుమలాడుతున్నాయి. గ్రామాల్లో పండుగ కళ వన్నె తెచ్చింది.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుర్గి, జనవరి 14 ప్రభాతవార్త:** దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల కలయిక జరిగింది. స్థానిక హైస్కూల్‌లో శనివారం 1978-79 పదో తరగతి విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం పంచుకున్నారు. 40 సంవత్సరాల తరువాత ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని



ఇచ్చింది. నాడు విద్యనేర్పి గురువులు శీతిరాజు చక్రపాణి, సముద్రాల నాగభూషణంలను ఘనంగా సన్మానించారు. ఆనాటి తీపి గుర్తులు, ఉపాధ్యాయుల బెత్తపు దెబ్బలు నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ నాగార్జున కొండ వెంకటసుందరాచారి, శెట్టిపల్లి గోపాలరావు, వెలిదండి గోపాల్, బచ్చు చెన్నకేశవరావు, రామకోటయ్య, పాండురంగారావు, మునుగోటి వెంకటేశ్వర్లు, గోపాల్, శ్రీనివాసరావు, నాగరాజకుమారి, పద్మావతి, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో సంక్రాంతి వెలుగులు నింపాలి

**విజయపురిసౌత్, జనవరి 14 ప్రభాతవార్త :** ప్రజల జీవితాల్లో సంక్రాంతి వెలుగులు నింపాలని వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక మత్స్యకారులు శౌరెడ్డి గోపిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, బొకేలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.



ఈ సందర్భంగా శౌరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ భోగభాగ్యాలతో, సిరి సంపదలతో ఉండాలని పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.మల్లికార్జున్, మైలాపల్లి పూరి, చొక్కా కొండయ్య, కొల్లి నూకరాజు, కె.అప్పలరాజు, బాబు, రాజు, గోవిందు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందిలేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం

### : మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** ప్రజలకు ఇబ్బందిలేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అన్నారు. శనివారం 32వ వార్డులో ఆయన పర్యటించారు. గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో 32వ వార్డులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పర్యటించిన సందర్భంలో పలు సమస్యలను మంత్రి విడదల రజిని దృష్టికి స్థానిక ప్రజలు తీసుకురావడంతో ఆమె ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానిని, మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు 32వ వార్డులో వెంటనే పరిష్కార చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ 32 వ వార్డు భావనారుషినగర్, తండ్రి సన్నిధి చర్చి ఎదురుబజారు నందు ఉన్న నీటి సమస్యలు, రోడ్డు సమస్యలను పరిశీలించి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 32వ వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్రప్రసాద్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## జిల్లా క్రీడా స్టేడియంలో ప్రారంభమైన

# సంక్రాంతి వేడుకలు

**నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా క్రీడా స్టేడియంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు.



వేడుకలను తిలకించేందుకు స్టేడియానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జబర్దస్త్ నటులు బులేట్ భాస్కర్, జీవన్, శాంతిస్వరూప్, నరేష్, జితేందర్, కే.ఏ.పాల్, రాము, యాంకర్ దివ్య తదితరులు తమ ప్రదర్శనలతో అలరించారు. ప్రత్యేక నృత్యాలను ఏర్పాటు చేశారు. స్టేడియం మొత్తం విద్యుత్ వెలుగులతో సందడిగా మారింది. కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు తమ సందేశాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వశాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# భోగి మంటల వేడుకల్లో ఎమ్మెల్యే, అధికారులు

**నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త :** భోగి మంటల వేడుకల్లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పల్నాడు జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. స్థానిక స్టేషన్‌రోడ్డులోని కెబిఆర్ కాంప్లెక్స్‌లో భోగి మంటల వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ తెలుగువారి జీవితాలలో దశాబ్దాలుగా సంక్రాంతి పర్వదినం అతి పెద్ద పండుగగా కొనసాగుతుందన్నారు. రైతుల ఇళ్ళకు ధాన్యం వచ్చే సమయంలో ఈ పండుగ సంతోషంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. భోగి పళ్ళు,



గంగిరెద్దులు, రకరకాల పిండి వంటలు, తెలుగు సాంప్రదాయాలు, కట్టుబాట్లు, హరిదాసులు భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో జరిగే ప్రతి వేడుకను ప్రతిభింబించే విధంగా పల్నాడు జిల్లా యంత్రాంగం సంక్రాంతి సంబరాలలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# రాష్ట్రం సమస్యలతో అల్లాడుతుంది

### : భోగి వేడుకల్లో డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్రం సమస్యలతో అల్లాడుతుందని భోగి వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గుంటూరురోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద శనివారం భోగి వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ధరలు విపరీతంగా పెరగడంతో పండుగలను సైతం సంతోషంగా జరుపుకునే పరిస్థితి లేదన్నారు. అధిక ధరలు, ఇతర సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. కొత్త జీవోను తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఉద్యోగులకు



జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఇటువంటి పాలన ఎక్కువ కాలం కొనసాగదని, చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, నరసరావుపేటలో తెలుగుదేశంపార్టీ విజయం సాధిస్తుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా భోగి పర్వదినం

**నకరికల్లు, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలో ఘనంగా భోగి పర్వదినాన్ని నిర్వహించారు. పండుగ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. తెలుగువారికి అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పర్వదినం అందరికీ సకల సుభాలు కలుగజేయాలని ఆకాంక్షిస్తూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అదే విధంగా గ్రామ కమిటీలు, స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. యువకులు గాలిపటాలు, క్రికెట్ ఆటల పోటీలు, కబడ్డీ, వాలీబాల్ వంటి పోటీలను పండుగ సందర్భంగా ఏర్పాటు చేశారు. గ్రామాలలో హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా మారింది.

**రొంపిచర్లలో** ...మండలంలో ఘనంగా భోగి పండుగ వేడుకలు జరిగాయి. శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. వేకువజాము నుండే పెద్ద ఎత్తున గ్రామాలలో భోగి మంటలు వేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి భోగి పండుగకు స్వాగతం పలికారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో ఈ పండుగ జరిగింది. మహిళలు, పెద్దలు పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయాలను సందర్శించారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు మండలంలోని వివిధ గ్రామాలకు చేరుకొని స్నేహితులతో సరదాగా గడిపారు. ఆయా గ్రామాల్లో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గాలిపటాలను ఎగురవేశారు.

# భోగిమంటలలో జీవోనెంబర్1ను తగులబెట్టిన అఖిలపక్షం నాయకులు

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** ప్రజావ్యతిరేక జీవోని రద్దుచేసేవరకు ఉద్యమం ఆపేదిలేదని అఖిలపక్షం నాయకులు స్పష్టం చేశారు. శనివారం తెల్లవారు ఝామున నరసరావుపేట సెంటర్‌లోని సిపిఐ కార్యాలయం వద్ద భోగిమంటలను ఎర్పాటుచేశారు. భోగిమంటలలో జీవో ప్రతులను నాయకులు తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత సాంప్రదాయాలకు విరుద్దంగా జగన్ ప్రభుత్వం జీవో తీసుకురావటం అప్రజాస్వామికమని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ అవినీతిమయమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం తరుపున అన్ని రాజకీయపార్టీల నాయకులు, ఎస్‌టియు నాయకులు, ప్రజాసంఘాలు, దళిత, గిరిజన సంఘాల నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



# భోగిమంటలలో జీవో నెంబర్1 ప్రతులను తగులబెట్టిన టిడిపి నాయకులు

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం భోగిమంటలు వేసారు. ఈ భోగిమంటలలో జీవో నెంబర్1 ప్రతులను కూడా వేసి తగులబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలపై ఉక్కుపారం మోపుతూ జగన్మోహన్‌రెడి ప్రభుత్వం తీసుకుచ్చిన జీవో నెంబర్1 రాజ్యాంగ విరుద్ధమన్నారు.



రాష్ట్రంలో ప్రజలను హింసించే పరిపాలన జరుగుతుందని సైకోపోవాలి, సైకిల్ రావాలి అని వినాదాలు చేశారు. అదేవిధంగా గణపవరం, యడ్లపాడు, నాదెండ్ల మండలాలలో పలు గ్రామాలలో టిడిపి ఆధ్వర్యంలో జీవో ప్రతులను తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా నాదెండ్ల మండలం అమీన్‌సాహెబ్‌పాలెంలో తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు నాయకత్వంలో బండ్లమూడి శ్రీనివాసరావు, గుర్రం బంగారుబాబు, యం మోహనరావు, టి రామకోటేశ్వరరావు, పూనాటి నాగేశ్వరరావు, టి పిచ్చయ్యలు జీవో ప్రతులను భోగి మంటలలో తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు.

# టిడిపి కార్యకర్తలపై వైసిపి నాయకుల దాడి

### :నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బి సత్యనారాయణ

**నాదెండ్ల, జనవరి14, ప్రభాతవార్త:** వైసిపి పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తేలేదని నాదెండ్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో టిడిపి సానుభూతిపరుల ఇళ్లపై వైసిపి గూండాలు దాడి చేయటం అమానుషమని తెలిపారు. ఒకవైపు పాత కేసులలో రాజీలకోసం కబురుపెడుతూ మరోవైపు దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. గతంలో ఇదే అమీన్‌సాహెబ్ పాలెంలో



తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసిపి నాయకులు అక్రమంగా ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. అదే కేసులో యాంటిస్పెటరి బెయిల్ కూడా తీసుకురావడం జరిగిందని, ఈ రోజు అదే కేసులో సాక్షిని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలోని వైసిపి నాయకులు అతని ఇంటిపై కత్తులు, గొడ్డళ్లు, రాళ్లతో దాడిచేసి అతన్ని భయపెట్టాలని చూస్తున్నట్లు తెలిపారు. ఇదే గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇద్దరిని పొట్టనబెట్టుకున్నారన్నారు. ప్రత్తిపాటి శాంతి సామరస్యాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. దానిని అలుసుగా తీసుకొని ప్రత్తిపాటి పుల్లారావుగారి అనుచరులం కాబట్టి మీరు దాడులు చేస్తే ప్రత్తిపాటి తగిన బుద్ది చెప్తారన్నారు. అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామ నాయకుడి కుమారులే ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపారు. టిడిపిశ్రేణులపై గత రాత్రి ఎవరైతే దాడులకు పాల్పడ్డారో వారిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో నాదెండ్ల మండల తెలుగుదేశా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గోదాదేవి కళ్యాణం

**చిలకలూరిపేటటౌన్, జనవరి14, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌత్రాసెంటర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉన్న శ్రీ పదామ్మవతి గోదాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గోదాదేవి కళ్యాణం జరిగింది. కళ్యాణాన్ని వైభవంగా భక్తుల గోవిందనామ స్మరణలమధ్య, మహిళా భక్తుల కోలాటాల నడుమ, అర్చకుల వేద మంత్రాలతో, భాజాభజం త్రీలతో శ్రీ మహవిష్ణువు, గోదాదేవీల కళ్యాణం అత్యంత వైభవంగా ఆర్చకస్వాములు జరిపించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకస్వామి రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ మహవిష్ణువుకు అత్యంత పరమపవిత్రమైన ధనర్మాసం సందర్భంగా గత30 రోజులనుండి



ప్రతిరోజు పాశురముల పఠనాలతో, ప్రసాదాలతో స్వామివారికి, అమ్మవారికి నిత్యం పూజా కార్యక్రమాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పవిత్ర దనుర్మాసం ముగింపు రోజున నేడు శ్రీ మహవిష్ణువు, గోదాదేవికి కళ్యాణం జరిపించినట్లు తెలిపారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు పట్టణ, గ్రామ ప్రాంతాలనుండి విశేషంగా భక్తులు హాజరయ్యారు. భక్తులందరికి ఇబ్బంది లేకుండా దేవస్థాన కమిటి సభ్యులు అన్ని ఎర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులు ఊరేగింపుగా స్వామివారిని పల్లకిలో మోస్తూ ఉయ్యాలలు ఊగించారు. అనంతం ఊంజల్‌సేవలు చేశారు. ఈ కార యక్రమంలో ప్రధాన అర్చకస్వాములు రామకృష్ణ, ప్రసాద్, కుమార్‌లు స్వామి వారి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి సభ్యులు పొట్టి శ్రీరాములు, మాజేటి వెంకటేశ్వర్లు, రావికింది శ్రీనివాసరావు, కోటా కృష్ణుడు, కోటా ప్రతాప్, మురికిపూడి ప్రసాద్, చిలకల రామలింగేశ్వరరావు, నాయుడు శివ, శేఖర్, తవ్వా నాగమల్లేశ్వరరావు, మాజేటి నరేంద్ర, కొలిశెట్టి సతీష్, సామా శ్రీనివాసరావు, దామిశెట్టి నాగేంద్రం, ఆలపాటి వెంకట్రావులు దంపత సమేతంగా స్వామివారి సేవలో పాల్గొని కళ్యాణ వేడుకలును జరిపించారు. అనంతరం కళ్యాణానికి హాజరైన 3వేల మంది భక్తులకు అన్నవితరణ చేశారు.

# 17వ వార్డులో గ్యాస్‌లీకై అగ్నిప్రమాదం

### -మంటలను ఆదుపుచేసిన ఫైర్ సిబ్బంది

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** పట్టణంలోని 17వ వార్డు చీరాలరోడ్ పాటీమీద ప్రాంతంలో ఓ ఇంటిలో సంక్రాంతి పిండివంటలు చేస్తుండగా గ్యాస్ లీక్ అయి అగ్నిప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా ఉన్నాయి శనివారం పాటీమీద వరల బజారులో దాసరి సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు ఇంటిపై మూడవ



అంతస్థులో సంక్రాంతి పండుగ సందర్భంగా పిండివంటలు చేస్తున్నారు కాగా అకస్మాత్తుగా గ్యాస్ లీక్ అవడంతో మంటలు చెలరేగాయి. వెంటనే ఫైర్ సిబ్బందిని ఇంటి యజమాని ఫోన్ చేయడంతో సత్వరమే వారు స్పందించి ఆ ఇంటికి చేరుకొని మంటలను ఆదుపులోకి తీసుకువచ్చారు. ఈ సంఘటనలో వాషింగ్ మెషిన్, సెల్‌ఫోన్, కరెంట్ పైపులు, రేకుల మరియు తగులబడ్డాయని, ఇంటి స్లాబ్‌కూడా దెబ్బతిన్నట్లు యజమాని సుబ్రహ్మణ్యం తెలిపారు. దాసరి సుబ్రహ్మణ్యం చిన్నకుమారుడు సాయిరాం కూడా గాయాలయ్యాయని తెలిపారు. సుబ్రహ్మణ్యం కుమారుడిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సంఘటన జరిగిన వెంటనే వార్డు వైసిపి నాయకులు ఊసా రమేష్, గజేంద్ర బాలకృష్ణ, కోలాహలం శ్రీనివాసరావు తదితరులు సంఘటనా స్థలానికి వచ్చి ఫైర్ సిబ్బందికి సహకరించారు. ఈ సందర్భంగా దాసరి సుబ్రహ్మణ్యం సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బందికి, మరియు తన కుమారుడికి సత్వరమే చికిత్స అందించిన హాస్పిటల్ వారికి, వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.

# రజిత పతకం సాధించిన బాలాజీకి అభినందన

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఏయంజి విద్యార్థి యు బాలాజీ బేస్‌బాల్ పోటీలలో రజకపతకాన్ని సాధించారు. శనివారం ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి తదితరులు బాలాజిని అభినందించారు. ఏయంజిలో 10వ తరగతి చదువుతున్న యు బాలాజీ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో రజితపతకం సాధించాడు. అండర్ 19 బాలుర విభాగంలో ఉమ్మడి



గుంటూరు జిల్లా తరుపున బేస్‌బాల్ పోటీలలో పాల్గొన్నాడు. ఈనెల 11,12,13వ తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా పెదవేగిలోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఈబేస్‌బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో జట్టులో ఒకడైన బాలాజీ రజిత పతకం సాధించాడు. బాలాజీని ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, సిఏఒబి మాసిలామని, ప్రధానోపాధ్యాయురాలు మేరి, కృపాదానం, పిఈటిలు కె రాజు, డి రాజేష్ తదితరులు అభినందించారు.

# విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

**రాజ్యసభ సభ్యుడు అమోధ్య రామిరెడ్డి**

**కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుకుంటే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని రాజ్యసభ సభ్యుడు అమోధ్య రామిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల బాత్మీయ సమ్మేళనం స్వర్ణోత్సవ వేడుకలలో



ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమానికి పూర్వ విద్యార్థి కొండా సుధాకరరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశం ఉందన్నారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులేనన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యకోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులను రాజ్యసభ్యుడు రామిరెడ్డి,ఎమ్మెల్యే శివకుమార్ పూర్వ విద్యార్థులతో కలసి ఘనంగా సన్మానించాఈరు,కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ వేమూరి దీనమ్మ,ఎన్ఆర్ఐ డాక్టర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు,గ్రామపెద్దలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

**రాజ్యసభ సభ్యుడు అమోధ్య రామిరెడ్డి**

**కొఅల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త:** సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని రాజ్యసభ సభ్యుడు అమోధ్య రామిరెడ్డి అన్నారు.శనివారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండల పరిధిలోని బొమ్మువానిపాలెంలో కోడి పందాలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌తో కలసి ఆయన



ప్రారంభించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఒక సరదాగా మాత్రమే జరుపు కోవాలని జూదంగా జరుపు కోవటం మంచి విధానం కాదన్నారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ సాంద్రాయాలను విడనాడకుండా ఉండేందుకోసమే కోడి పందాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.సాంప్రదాయాలను అనుచరించే విషయంలో కొన్ని జాగ్రత్తలు కూడా పాటించాలన్నారు.సమాజానికి ఇబ్బంది కలిగే రీతిలో కాకుండా వినోదాత్మకంగా కోడి పందాలను కొనసాగించాలన్నారు.కార్యక్రమంలోఈమని హరికోటిరెడ్డి,ఉయ్యూరు ఉమామహేశ్వరెడ్డి,ఈదా హర్షవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళలను,కళాకారులను ఆదరించాలి

**-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుదిబండి చిన వెంకటరెడ్డి**

**కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త:** కళలను,కళాకారులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుదిబండి చిన వెంకటరెడ్డి పేర్కొన్నారు,మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలోని శ్రీకళానిలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి.భీమవరపు తాతిరెడ్డి,అడిమ్మ గారి సుబ్బారెడ్డి స్మారక కళా ప్రాంగణంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,గ్రామ పెద్దలు గుదిబండి చిన వెంకటరెడ్డి,కూరపాటి రవిశేఖర్ రెడ్డి,అవతు కృష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు.రసూల్, శ్రీహర్ష,మంజు సత్యకళ్యాణి, లాలిత్య,సుఖి, శ్రీవైష్ణవి, రాజశ్రీ,కృష్ణశ్రీలు పోటీపడి



పాడిన పాటలు పలువురును ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రీసాయి ఆర్ట్ కొలకలూరు వారిచే నిర్వహించిన ప్రేమతో నాన్న నాటిక పలువురుని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం ముఖ్య అతిధి చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ సంస్కృతి,స ంప్రదాయాలు,కళలు,తెలుగు సంసృతికి అద్దం పడతాయని అన్నారు.సంసృతి ప్రతిబించేందుకే సంక్రాంతి సంబరాలు నిర్వహించటం జరుగుతుందన్నారు.కులమత రహితంగా జరుపుకునే పండుగలలో స ంక్రాంతి ఒకటన్నారు.కళాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి నృత్య ప్రదర్శనలు దోహదపడతాయన్నారు.రాష్ట్రస్థాయిలో నృత్య కళాకారులకు పోటీలు నిర్వహించి,కళలను ప్రోత్స హిస్తున్న శ్రీకళానిలయం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న శ్రీకళానిలయం కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.కార్యక్రమంలో శ్రీకళానిలయం అద్యక్షులు జొన్నల అమ్మిరెడ్డి,కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,ఉపాధ్యక్షులు ఆరిమండ పెద నాగిరెడ్డి,సహాయ కార్యదర్శి అన్నవరపు రమేష్,గ్రామ పెద్దలు వంగా లక్ష్మారెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీగోదా రంగనాధుల కళ్యాణం

**గుంటూరు కల్చరల్, జనవరి 14, ప్రభాతవార్త :**

నగరంలో శనివారం భోగి పండుగ సందర్భంగా శ్రీగోదా అమ్మవారు 30అత్యంత విశేషమైన పాసురాలతో సేవించి స్వామివారిని భక్తితో మెప్పించి కళ్యాణం చేసుకున్న విశేషాలను ఆలయ అర్చకులు చక్కగా వివరిస్తూ శ్రీ గోదా రంగనాధుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.







# గ్రామాల్లో సంక్రాంతి కళ..

**కొల్లిపర,జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగకు తొలి అంకం భోగి పండగ..భోగభాగ్యాలు భోగిపండుగను మండల ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.చిన్నా..పెద్దా తేడా లేకుండా అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి ఒంటికి నలుగు పెట్టుకుని,తలస్నానం చేసి భోగిమంటలు వేసారు.కొన్ని గ్రామాల్లో భోగిమంటలు వద్ద

**-సందడిగా, ఉత్సాహంగా భోగిమంటలు**

**-పిండి వంటలతో మహిళలు బిజీ -కేరింతలతో యువత**

**-ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికే పండుగలు**

కేక్‌లు కట్ చేయగా మరికొన్ని చోట్ల చిన్నారులకు,స్వీట్లు,చాక్లెట్‌లు పంచిపెట్టారు..కొన్ని గ్రామాల్లో ఒకే దగ్గర భోగిమంటలు వేసి సందడిగా పండుగను జరిపారు.ముఖ్యంగా రైతులు ఈ పండుగను భక్తి శ్రద్దలతో నిర్వహించి ధనరాశులు మరిన్ని సమకూరాలని పూజలు చేసారు.ఇది ఇలా ఉండగా మహిళలు ఇంటి ముందు రంగవల్లికలు వేసి గొబ్బెమ్మలు పెట్టారు.ఈ పండుగ నేపద్యం పురస్కరించుకుని ప్రధాన ఆలయాలు అన్నీ భక్తులతో కిటకిటలాడాయి .వేదపండితులు..మంత్రోచ్చరణలు మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి.పండుగను పురస్కరించుకుని మహిళలకు ముగ్గులు,వంటల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.చిన్నారులకు భోగిపళ్ళు పోశారు.మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గులు పోటీపడి వేశారు.ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయ అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు మాట్లాడుతూ తెలుగు ప్రజల స ంస్కృతి,సంప్రదాయాలను కాపాడటానికి పండుగలు ఎంతో ఉపయోగపడతాయని,వాటిలో అతి ముఖ్యమైనది సంక్రాంతి పండుగ అని అన్నారు.రాష్ట్ర పండుగల ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్రతి మండల కేంద్రంలోనూ ఇటువంటి సంబరాలను ఏర్పాటు చేసారన్నారు.ప్రస్తుత కాలంలో చాలా మంది యువతరం గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోవటంతో ఆచార వ్యవహారాలు,పండుగల ప్రాధాన ్యం తగ్గుతోందని దానిని కాపాడడం కోసం ఇటువంటి కార్యక్రమాలు చేస్తునట్లు తెలిపారు.సంస్కృతి,సంప్రదాయాలకు అర్ధం,పరమార్ధంతో పాటు







# సాంప్రదాయాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో భోగి పర్వదినం

నరసరావుపేట, జనవరి 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సాంప్రదాయాలు, ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో భోగి పర్వదినం రోజున వేడుకలు జరిగాయి. శనివారం స్టేడియంలో నిర్వహించిన వేడుకలు కెబిఆర్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఆర్‌డిఏ పి.డి.బాలునాయక్ పాల్గొన్నారు. వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాలు, హరిదాసులు, సన్నాయి మేళాలు, కనకతప్పెట్లతో ప్రజలు ఊరేగింపుగా స్టేడియంలో నడిచారు. మెప్మా, బొమ్మల కొలువులు, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో భోగి పళ్ళు పోసే కార్యక్రమం జరిగింది. గంగిరెద్దుల ఆటలు, మహిళల కోలాటం, స్టాల్స్, ఎగ్జిబిషన్ వంటి వాటితో స్థానికులు ఉత్సాహంగా గడిపారు. అదే విధంగా డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో వంటల పోటీలు, ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. అన్నిశాఖల అధికారులు సాంప్రదాయ దుస్తుల్లో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతూ భోగి పండుగ సందేశాన్ని ఇచ్చారు.







జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సంక్రాంతి వేడుకల దృశ్యాలు, సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి, అధికారులు

# సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్తున్న దిరిశం ప్రభాకరరావు మెమోరియల్ ట్రస్ట్

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త :**దిరిశం ప్రభాకరరావు మెమోరియల్ ట్రస్ట్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో దూసుకెళుతోంది. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి మానవసేవే మాధవసేవగా భావించి తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాల్లోని వివిధ వర్గాల పేద ప్రజల కోసం, పేద విద్యార్థుల కోసం వైద్య సౌకర్యాలు ఇంకా ఎన్నో మానవీయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ ట్రస్ట్ ద్వారా సంఘ సేవా కార్యక్రమములకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందచేస్తూ పేదల గుండెల్లో ఈ ట్రస్ట్ చెరగని ముద్ర వేశారు. తిరువూరు పట్టణానికి చెందిన బుడుపుల యశ్వంత్ అనే 10 సం॥ల బాలుడికి గుండె కుడివైపు ఉండటం, బాలుడికి గుండె ఆపరేషన్ చేయించలేని దిక్కుతోచని పేదరిక స్థితిలో ఉన్న ముగ్గురు సంతతి గల తల్లి బుడుపుల రాజేశ్వరి బాలుడికి ఎడమవైపు ఉండాల్సిన గుండె కుడివైపు ఉండడం వల్ల ఆపరేషన్ చేసిన పూర్తి భరోసా ఇవ్వలేమని గతంలో బాలుడికి ఏడాది వయసు ఉన్నపుడు డాక్టర్‌లు చెప్పడంతో కన్నీరుమున్నీరవుతున్న ఆ బాలుడి అనారోగ్యం తల్లి దీనస్థితిని గమనించిన మాజీ ఎమ్మెల్యే ట్రస్ట్ ద్వారా రూ.8లక్షలు ఆపరేషన్ ఖర్చులను భరాయిస్తూ మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతి దంపతులు హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి ఆ బాలుడికి ప్రాణదానం చేసిన వీరి మానవీయ కోణాన్ని ఆ బాలుడు ఈ ట్రస్ట్ రుణం తీర్చుకోలేమని చెమ్మగిల్లిన కళ్లతో ఆనందభాష్పాలు రాల్చారు. 2009 నుండి 2014 వరకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో టికెట్ సాధించి గెలుపొంది నిత్యం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ స్థానికంగా ఇల్లు కట్టుకుని నివాసం ఉండి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి, తిరువూరులో సెంట్రల్ లైటింగ్, పశువుల సంత, స్టేడియం నిర్మాణం, విస్సన్నపేట ఎత్తిపోతల పథకం నిర్మాణం, గానుగపాడుకు వంతెనల నిర్మాణం, గానుగపాడుకు వంతెనల నిర్మాణం, రహదారుల నిర్మాణం, ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం వైసిపిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సిఎం జగన్ ఆదేశిస్తే తిరువూరు నుండి పోటీచేసి గెలుగుస్తానని, ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతి శనివారం ప్రభాత'వార్త'కు తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా కోలాట ప్రదర్శన

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండల కేంద్రంలో విశేష కార్యక్రమాలు జరుగుతున్నాయి.గత 2రోజుల నుంచి గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ముగ్గుల పోటీలు,శనివారం భోగి పండుగను పురస్కరించుకొని గ్రామ మహిళామ తల్లులతో కోలాట ప్రదర్శన నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.ఉదో ్యగ నిమిత్తం ఇతర ఊర్లలో స్థిరపడిన గ్రామస్థులు సంక్రాంతి పండుగకు వారి వారి గ్రామాలకు రావడంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.



# వట్టిచెరుకూరులో ర్యాలీ నిర్వహించిన తెలుగుదేశం యువత

**వట్టిచెరుకూరు, జనవరి 14, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శనివారం సాయంత్రం గ్రామ తెలుగుదేశం పార్టీ యువత కాలినడకన ర్యాలీ నిర్వహించారు.మండల టిడిపి క్రియాశీల యువత చిరుమామిళ్ళ మల్లియ్య,గ్రామపార్టీ యువత ఆధ్వర్యలో వట్టిచెరుకూరు గ్రామంలోని పలు వీధుల్లో కాలినడకన తిరుగుతూ,ప్రస్తుత రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలు ఒక్కొక్కటిగా నిరుద్యోగ సమస్య,అడ్డగోలుగా నిత్యావసర ధరలు,మధ్యపానం,మాధకద్రవ్య సమస్య,తాగునీటి సమస్య,కుంటుబడిన అభివృద్ధి,ఇసుక మాఫియా,అవినీతి,గిట్టుబాటు ధరలు,రాజధాని రాజకీయాలు,నిలకడలేని పాలన వంటి సమస్యలపై ప్రజల అభిప్రాయాలు సేకరించి,అవగాహన కలిగించినట్లు తెలిపారు.రాష్ట్ర యువ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన జీవో నెంబర్1 ప్రతులను భోగిమంటల్లో వేసి కాల్చారు.సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ టిడిపి యువత నినాదాలుచేశారు.టిడిపి అధ్యక్షుడు ఏదుబాటి శివయ్య,టిడిపి నాయకులు,కార్యకర్తలు కొత్తపల్లి శేషయ్య,ముపా ్ళళ్ళ నాగరాజు,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎ కొండూరు మండలంలో సంక్రాంతి సంబరాలు

**ఎ కొండూరు, జనవరి 14, ప్రభాతవార్త :**సంక్రాంతి సందర్భంగా భోగి పండుగ సందర్భంగా ఇంట ఉన్న పాత వస్తువులను మంటలో వేసి రంగవల్లుల మద్య వుంచిన గొబ్బెమ్మలను పూలతో అలంకరించి, ప్రతియేటా వచ్చిన తొలిపంటతో పొంగళ్లు వండి నైవేద్యం పెట్టి రంగవల్లుల చుట్టూ ఆడపిల్లలు ప్రత్యేక గీతములను ఆలపించారు. బొమ్మల కొలువు ఏర్పాటు చేసి, ఆశీర్వచనములతో పిల్లలకు భోగి పళ్లు పోశారు. పండుగ సందర్భంగా అనేక దేవాలయములలో గోదాదేవి కళ్యాణము నిర్వహించారు.

# సత్తెనపల్లిలో సంక్రాంతి జోష్

**- డ్యాన్స్ వేసి ఆకట్టుకున్న మంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో భోగి పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గాంధీబొమ్మల సెంటర్‌లో భోగి మంటల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి పట్టణ ప్రజలు డిజే పాటల సందడిలో పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర



భోగి మంటల వద్ద స్టెప్‌లు వేస్తూ డ్యాన్స్ చేస్తున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు

జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భోగి మంటలను ఆయన ప్రారంభించారు. బంజారా మహిళలతో కలిసి డ్యాన్స్ వేశారు. పాటలు, మ్యూజిక్‌కు తగిన విధంగా మంత్రి అంబటి రాంబాబు స్టెప్‌లు వేయడంతో ఆహుతులు చప్పట్లు, ఈలలు,కేకలతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. డప్పువాయిద్యాలు, బంజారా మహిళల డ్యాన్స్‌లను మంత్రి అంబటి రాంబాబు తన స్టెప్పులతో మరింతగా ప్రోత్స హించారు. భోగి పర్వదినం సంతోషంగా ఆనందాల మధ్య జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భోగి మంటలు ప్రజల కష్టాలను తొలగించి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తెలుగువారికి అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతి మూడు రోజులు ప్రజలు కుటుంబసభ్యులు, బంధువులు, అల్లుళ్ళతో ఆనందంగా జరుపుకోవాలని మంత్రి అంబటి రాంబాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.





## సరిహద్దుపై చైనా భూటాన్ మళ్లీ భేటీ
## మూడంచెల వ్యవస్థలతో సమస్యలు పరిష్కారం

**న్యూఢిల్లీ, జనవరి 14:** చైనాభూటాన్‌లమధ్య నెలకొన్న సరిహద్దు వివాదాన్ని సంప్రదింపులద్వారానే పరి ష్కరించుకునేందుకు రెండుదేశాలు ఏకాభిప్రాయానికి వచచ్చాయి. సరిహద్దులపై జరిగిన ఒప్పందాలకు కట్టుబడి ఉండి వివాదాలను మూడంచెల వ్యవస్థలో పరిష్కరించుకునేందుకు నిర్ణయించాయి. 11వ నిపుణుల బృందం సమావేశం చైనా భూటాన్ సరిహద్దు వివాదాలపై ఈనెల 10నుంచి 13వ తేదీవరకూ జరిగింది. భూటాన్‌కు 477 కిలోమీటర్ల మేర చైనాతో సరిహద్దు ఉంది. ఈ వివాదంపరిష్కరించుకునేందుకు రెండుదేశాలు 24 పర్యాయాలు సమావేశం అయ్యాయి. ఈరెండుదేశాలమధ్య దౌత్యపరమైన సంబంధాలు లేకపోయినా తరచూ రెండుదేశాల ప్రతినిదులు పరస్పరం పర్యటనలు చేస్తున్నారు. భూటాన్‌తోపాటు భారత్‌కు కూడా చైనాతో సరిహద్దుసమస్యలున్నాయి. చైనా మాత్రం ఇతర 12 దేశాలతో తనకు ఉన్న సరిహద్దు వివాదాలను పరిష్కరించుకున్నది. 11వ ఇజిఎంలో సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, మరింత లోతుగా చర్చల్లోపరస్పర అభిప్రాయాలు ప్రస్తావించారని, అంతేకాకుండా మూడంచెల రోడ్‌మ్యాప్‌ను చైనాభూటాన్ సరిహద్దు సంప్రదింపులపై ఏర్పాటు చేస్తున్నట్లు తేలింది. మరో విడత అంటే 25వ సారి చైనాభూటాన్ సరిహద్దు చర్చలు నిర్ణయించుకనేందుకు తేదీలు కూడా నిర్ణయించుకున్నట్లు సంయుక్త ప్రకటన వెలువరించాయి. స్నేహపూర్వక వైఖరిని చెపుతున్న చైనా ఒక బ్యాచ్ ఉత్పత్తులను సరఫరా చేసింది. భూటాన్‌వైపు నుంచి ఇందుకు అభినందనలు వెల్లువెత్తాయి. 2021నుంచి ఈరెండు దేశాల సరిహద్దు వివాదంపై చర్చలు జరుగుతున్నాయి. చైనా సహాయ విదేశాంగ మంత్రి వూ జియాంఘో ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు.

## గుజరాత్‌లో పెరుగుతున్న కార్మికుల ఆత్మహత్యలు
## రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద్‌రాయ్

**అహ్మదాబాద్, జనవరి 14:** అభివృద్ధిచెందిన గుజరాత్ రాష్ట్రంలోకూడా ఉపాధికోసం సతమతం అవుతూ దినసరి కూలీల ఆత్మహత్యలు పెరిగాయి. రోజువారీకూలీల ఆత్మహత్యలు గడచిన ఐదేళ్లలో 50.44శాతంపెరిగినట్లు తేలింది. ప్రతిరోజు రాష్ట్రంలో తొమ్మిది మంది దినసరి కూలీలు ఆత్మహత్యలుచేసుకుంటున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. గడచిన ఐదేళ్లలో ఆత్మహత్యలు మరింతగాపెరిగినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ రాజ్యసభలో చెప్పారు. 2017లో 2131 మంది కాగా సగటున ఆరుగురుచనిపోయినట్లు రికార్డు అయిందన్నారు. 2018లో ఈ సంఖ్య 2522కి పెరిగింది. ఒక్కఏడాదిలోనే 18.34 శాతం ఆత్మహత్యలుపెరిగాయి. 2019లో 2649, 2020లో 2754, 2021లో 3206మంది దినసరికూలీలు ఆత్మహత్యలుచేసుకున్నట్లు తేలింది. కేవలం చాలీచాలని రోజువారిభత్యం చెల్లింపులే వీరి ఆత్మహత్యలకు కారణం అవుతున్నట్లు ఆర్థికవేత్తలుపేర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం సమయంలో వారు బతుకుభారంగా ముందుకెళుతున్నట్లు తేలింది. ఆర్థికవేత్త ఇందిరా హిర్వే మాట్లాడుతూ రోజువారి కూలీలకు గుజరాత్‌లో భారత్‌లోని ఇతర అన్నిప్రాంతాలకంటే తక్కువగా ఉంది. రోజుకు 295.9రూపాయలుగా వస్తోంది. అదే కేరళలో 837.7రూపాయలుగా ఉంది. తమిళనాడులో 478.6గా ఉంది. జమ్ముకాశ్మీర్‌లో 519, హిమాచల్‌ప్రదేశ్‌లో 462రూపాయలుగా ఉంది. బీహార్‌లో 328.3, ఒడిశాలో 313.8 రూపాయలుగా ఉంది. గుజరాత్‌లో అసంఘటిత రంగ కార్మికులసంఖ్య ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, హర్యానా ఇతర రాష్ట్రాలతోపోలిస్తే గుజరాత్‌లోనే ఎక్కువమంది ఉన్నారు. ఇతరరాష్ట్రాల్లో వలే కార్మికులకు ఇక్కడ భద్రత రక్షణ లేదని తేలింది. ప్రభుత్వం ఇటీవలే వార్షిక ఆదాయపరిమితిని నిరుపేదలుగా అంచనావేసేందుకు ఎనిమిది లక్షలుగాప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులుగా వీరిని అంచనావేసింది. ఈ పద్ధతిలో నైపుణ్యంలేని, పాక్షిక నైపుణ్యకార్మికులు గుజరాత్‌లో నిరుపేదల కేటగిరీకిందకే వస్తారు. ప్రభుత్వ ప్రమాణాలప్రకారమే వీరంతా ఇపుడు తక్కువ వేతనాలతో పేదరికంలో ఉన్నారని తేలింది. నిరుద్యోగం, తక్కువ వేతనాలు, సామాజికభద్రత కొరవడటం వంటి వాటివల్లనే కార్మికులు ఎక్కువ ఆత్మహత్యలుచేసుకుంటున్నారని నిర్మాణరంగ కార్మికసంఘం కార్యదర్శి విపుల్‌పాండ్య తెలిపారు. గుజరాత్ ఉద్యోగాల్లో నాణ్యతాప్రమాణాలు తక్కువని, కార్మికులకు ప్రతిరోజూ పనులు ఇవ్వరని, గుజరాత్‌లో 85శాతం కార్మికులు అసంఘటిత రంగంలోనే ఉంటున్నారని, వారందరికీ శాశ్వతపనులు లేవని తెలిపారు. కొవిడ్‌కాలంలోప్రభుత్వం కార్మికులకు వెయ్యిరూపాయలు ఇస్తామని ప్రకటించిందని, వెల్ఫేర్‌ఫండ్‌నుంచి ఇవ్వాల్సి ఉందని, ఇప్పటికీ మూడు లక్షలమందికి ఈసొమ్ము అందలేదని వెల్లడించారు. పేదరికంనుంచి బయటపడలేకనే జీవనభృతి కొరవడుతుండటంతో వారు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకని ఆత్మహత్యలుచేసుకుంటున్నారని తెలిపారు. ఎంఎన్‌రేగా కింద భారీగా ఉపాధి లభిస్తున్నదన్న వాదనను కార్మికులసంఘాలుకొట్టివేస్తున్నాయి. గుజరాత్ లేబర్‌పంచాయత్ నేతలు మాట్లాడుతూ ఎంఎన్‌రేగా కిందప్రభుత్వం భారీగా లెక్కలు చెపుతోందని, ఎక్కువమందికి ఇప్పటికీ ఎంఎన్‌రేగాగురించి తెలియనే తెలియదని సంఘ కార్యదర్శి జయంతి పంచల్ తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే గుజరాత్‌లోకార్మికులు ఎక్కువమంది ఆత్మహత్యలుచేసుకుంటున్నారని తెలిపారు.



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని చంపుతామంటూ బెదరింపులు
## దావుద్ పేరుతో ఫోన్లు

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్ర రవాణా శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నేత నితిన్ గడ్కరికి హత్య చేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గడ్కరి కార్యాలయానికి కాల్ చేసిన గుర్తు తెలియని దుండగులు చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. నాగ్‌పూర్‌లోని మంత్రి కార్యాలయానికి బెదిరింపు కాల్స్ రెండుసార్లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. గడ్కరీ కార్యాలయానికి దావుద్ పేరుతో బెదిరింపు కాల్స్ వచ్చాయని, దుండగులు 100 కోట్లు ఇవ్వాలని కోరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరించినట్లు తెలుస్తున్నది. బెదిరింపుకాల్స్ నేపథ్యంలో గడ్కరి కార్యాలయానికి భద్రత పెంచారు. సమాచారం అందిన వెంటనే నాగ్‌పూర్ పోలీసులు అప్రమత్తమై దర్యాప్తు ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని కేంద్ర మంత్రి కార్యాలయం వెలుపల నాలుగు ఫోన్ నెంబర్లు ఉంచారు. ఈ నంబర్లకు ఉదయం నుంచి మూడు సార్లు ఫోన్లు వచ్చాయి. స్థానిక పోలీసులతో పాటు ఎటిఎస్ బృందం గడ్కరీ కార్యాలయానికి చేరుకుంది. ఇందుకు సంబంధించిన యాంటీ టెర్రరిజం స్క్వాడ్ బృందం పలు వివరాలను సేకరించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఎవరైనా ఆకతాయిలు ఫోన్ చేశారా. లేక దీని వెనుక ఉగ్రవాదులున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచదేశాల్లో 67.10 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
## 67.29 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కొత్తగా వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లతోనే చిక్కులన్నీ వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 67.10 కోట్లమందికి కరోనాసోకి 67.29 లక్షలమంది చనిపోయారు. మరో 45,903 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.22 కోట్లమందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.94 లక్షలమందిచనిపోయారు. మరో 7233 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.90 కోట్లకుపైగా నమోదుకాగామరో 29.49 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లోనే ఉన్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.24 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.87 లక్షలమంది చనిపోయారు. మరో 10,032 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.71 కోట్లకుపైగా నమోదు కాగా మరో 37.92 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.06 కోట్లకుపైగా ఉంటే వారిలో 15.20 లక్షలమందిచనిపోయారు. మరో 17,353 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.52 కోట్లకుపైగా నమోద్యాయి. మరో 1.38 కోట్ల మందికిపైగా ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతూనే ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.74 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 5.51 కోట్లకుపైగా ఉంటే మరో 8.88 లక్షలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే వారిలో 4.48 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24.168 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.



## రష్యా ఆక్రమణలోకి ఉక్రెయిన్ కీలక నగరం సోలెడార్

**మాస్కో, జనవరి 14:** తూర్పు ఉక్రెయిన్‌లోని ఉప్పు గనుల పట్టణం సోలెడార్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఆ నగరం కోసం ఇరు పక్షాల మధ్య నెలల తరబడి యుద్ధం సాగింది. ఎట్టకేలకు రష్యా సేనలు ఓ కీలక పట్టణాన్ని చేజిక్కించుకున్నాయి. డొనెట్స్క్‌వైపు తమ పురోగమనానికి ఈ విజయం కీలక ముందడుగుగా రష్యా సైన్యం ప్రకటించింది. సమీపంలోని పెద్ద నగరం బాఖ్ముత్‌లోని ఉక్రెయిన్ దళాలను దెబ్బతీయడానికి ఇది తోడ్పడుతుందని పేర్కొంది. అయితే, రష్యా ప్రకటనను ఉక్రెయిన్ తోసిపుచ్చింది. సోలెడార్‌లో తమ బల గాలు ఇంకా పోరాడుతున్నాయని ఉక్రెయిన్ అంటోంది. జనవరి 12 సాయ ంత్రమే తాము సోలెడార్‌ను పూర్తిగా స్వాధీనంలోకి తీసుకున్నామని రష్యా రక్షణశాఖ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ ఇగార్ కోనాషెంకోవ్ తెలిపారు.

## ఒక్కనెలలోనే చైనాలో కొవిడ్‌తో 60 వేల మంది మృతి
## అధికారికంగా వెల్లడించిన బీజింగ్ ప్రభుత్వం

**బీజింగ్,జనవరి 14:** దేశవ్యాప్తంగాచైనాలో ఒక్కనెలరోజుల్లోనే 60వేలకుపైగా కరోనా సంబంధిత మరణాలు సంభవించినట్లు దేశ వైద్య యంత్రాంగం వెల్లడించింది. చైనా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా భారీ సంఖ్యలోమరణాలు సంభవించాయని ప్రకటించింది. గడచిన డిసెంబరునుంచి పరిస్థితులు క్షీణిస్తున్నా నోరువిప్పని చైనా ఇపుడు ఏకంగా ఒకేనెలలో 59,938 మంది చనిపోయినట్లుప్రకటించింది. గత ఏడాది డిసెంబరు 8నుంచి ఈఏడాది జనవరి 12వరకూ ఈ మరణాలు సంభవించాయని వైద్యపరిపాలనా బ్యూరో అధిపతి జియావో యాహ్యూ వెల్లడించారు. ఈ గణాంకాలు కేవలం వైద్యసదుపాయాలున్న కేంద్రాల్లో మృతుల వివరాలేనని, ఈ మొత్తం మరింతగాపెరిగే అవకావం కూడా లేకపోలేదన్నారు. 5503 మంది



శ్వాసకోసవ్యాధులవల్ల మృతిచెందారు. కరోనా వైరస్‌కారణంగా వారికి శ్వాస నిలిచిందని తేలింది. 54,435 మరణాలు కొవిడ్‌తో ఇతర వైరస్‌లు సోకి మరణించారని జియావో వెల్లడించారు. ఇప్పటికే ప్రపంచదేశాలు చైనాను మృతులసంఖ్య, బాధితులసంఖ్య తక్కువచేసి చూపిస్తున్నదన్న విమర్శలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలో ఒకేసారి భారీ సంఖ్యను చైనా ప్రకటించింది. కేవలం శ్వాసకోససంబంధిత వైరస్, ఊపిరితిత్తుల సమస్యలతోచనిపోయిన వారిని కొవిడ్ సంబంధిత వ్యాధులున్నవారిని వేరువేరుచేసి వివిధ కేటగిరీల్లోచూపిస్తున్నా వీరంతా కొవిడ్‌సోకడం వల్ల చనిపోయినవారుగానే భావించాల్సి ఉంటుందని విదేశీ నిపుణులుచెపుతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ చీఫ్ టెడ్రోస్ అతనామ్ గాబ్రియేసస్ చైనా మరింతగా వేగవంతమైన చికిత్సలు అందచేయాలని, మరణాలనుకట్టడిచేయాలని సహేతుకమైన గణాంకాలుప్రకటించాలనిసూచించారు. శనివారం చైనా అధికారులు కొవిడ్‌మరణాలపై నివేదిక ఇస్తూ కరోనాసోకి మరణిస్తున్నవారి సగటు వయసు 80.3 ఏళ్లుగా ఉంది. 90శాతం మరణాలు 65ఏళ్లకుపైబడి ఉన్నాయి. ఎక్కువమంది కొవిడ్‌తోపాటు ఇతరత్రా సమస్యలున్నవారే కావడం విశేషం. అలాగే 60ఏళ్లకుపైబడిన మిలియన్లకొద్దీజనాభాకు ఇప్పటికీ కరోనా వ్యాక్సినేషన్‌జరగలేదు.

## భారత్ అమెరికన్లు జనాభాలో ఒక్క శాతమే
## 6 శాతం పన్నులు వారివే
### కాంగ్రెస్ సభ్యుడు మెక్ కార్మిక్

**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా జనాభాలో భారత మూలాలున్నవారు ఒక్క శాతమే ఉన్నా దాదాపు 6 శాతం పన్నులు చెల్లిస్తున్నారని ఆ దేశ కాంగ్రెస్(ప్రతినిధుల సభ) సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ అన్నారు. భారత అమెరికన్లు సమస్యలు సృష్టించరని, చట్టాలను అనుసరిస్తారని ఆయన ప్రశంసించారు. రిపబ్లికన్ అయిన మెక్ కార్మిక్ జార్జియా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జార్జియాలో దాదాపు లక్షమంది భారతీయులున్నారు. తన ప్రాంతంలో ఉన్న ప్రతి ఐదుగురు వైద్యుల్లో ఒకరు భారత్‌కు చెందినవారని ఆయన పేర్కొన్నారు. భారత అమెరికన్లు గొప్ప దేశ భక్తులని, ఉన్నతమైన పౌరులు, మంచి స్నేహితులని ఆయన కొనియాడారు. దేశ ఉత్పాదకతలో వారిది కీలక స్థానమని ఆయన అన్నారు. అమెరికాకు వలస వచ్చి స్థిరపడాలనుకునే భారత్‌కు చెందిన వారికి వలస విధానాన్ని మరింత సులభతరం చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. భారత రాయబారిని కలిసి మాట్లాడేందుకు ఎదురు చూస్తున్నానని మెక్‌కార్మిక్ తెలిపారు.

## అధికార లాంఛనాలతో శరద్‌యాదవ్ అంత్యక్రియలు



**భోపాల్, జనవరి 14:** సోషలిస్టునాయకుడు జెడియు మాజీ అద్యక్షుడు శరద్ యాదవ్‌కు పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శరద్‌యాదవ్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురం జిల్లా అంఖ్‌మౌకు శనివారం తీసుకువచ్చారు. ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయన భౌతికకాయాన్ని మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, కాంగ్రెస్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ ఇతరప్రముఖులు ఎయిర్‌పోర్టునుంచి ప్రత్యేక వాహనంలో ఆయన స్వగ్రామానికి తరలించారు. స్వగ్రామంలో పూర్తి అధికార లాంఛనాలతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు వీడ్కోలుపలికింది. కుమారుడు శంతను బుందేలా, కుమార్తె సుభాసినిలు ఆయన అంత్యక్రియల్లోపాల్గొన్నారు. శనివారం సాయంత్రం ఐదుగంటలకల్లా ఆయన క్రతువును మొత్తంపూర్తిచేసారు.

## రహస్య సమాచారం పట్ల బైడెన్ సీరియస్
## సీక్రెట్ ఫైల్స్‌పై అధ్యక్షుడిని సమర్థించిన వైట్‌హౌస్

**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన ప్రైవేట్ కార్యాలయాలు, ఇళ్లలో రహస్య పత్రాలు వెలుగు చూసిన నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందించింది. రహస్య సమాచారాన్ని బైడెన్ చాలా సీరియస్‌గా తీసుకుంటారంటూ వైట్‌హౌస్ సమర్థించుకొచ్చింది. తాజాగా బయటపడ్డ పత్రాల్లో ఏముందన్నది కూడా ఆయనకు తెలియదని పేర్కొంది. వాషింగ్టన్‌లోని పెన్ బైడెన్ సెంటర్, డెలావర్‌లోని బైడెన్ ప్రైవేట్ నివాసంలో అధికారిక పత్రాలు వెలుగు చూశాయి. అవి 2009 నుంచి 2016 వరకు అమెరికా ఉపాధ్యక్షుడిగా బైడెన్ పని చేసిన కాలానికి సంబంధించినవి. ఈ రహస్య పత్రాల అంశంపై దర్యాప్తునకు రాబర్ట్ హర్ అనే న్యాయవాదిని నియమిస్తున్నట్లు అటార్నీ జనరల్ మెరిక్ గార్లండ్ ప్రకటించారు. సున్నితమైన అంశాల్లో న్యాయశాఖ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందనడానికి ఈ నియామకమే నిదర్శనమన్నారు. అధికారిక పత్రాలు తన ప్రాంగణాల్లో వెలుగు చూడటంపై బైడెన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కేరిన్ జీన్ పియర్ తెలిపారు. వాటిలో ఏమున్నదీ బైడెన్‌కు తెలియదని, వాటిని గుర్తించిన ఆయన తరఫు న్యాయవాదులు వెంటనే న్యాయశాఖను సంప్రదించారని, వాటిని నేషనల్ ఆర్కైవ్స్‌కు పంపారని జీన్ పియర్ వెల్లడించారు. ఆ పత్రాలు పొరపాటున అక్కడికి చేరాయని దర్యాప్తులో తేలుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ప్రాంగణంలోనూ ఇలాంటి పత్రాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు



వ్యవహరిస్తున్నతీరుపై విశ్లేషకులు పోల్చి చూస్తున్నారు. తన ఎస్టేట్‌లో బయటపడ్డ వందలాది పత్రాల స్వాధీన ప్రక్రియకు ట్రంప్ ఎన్నో అడ్డంకులు సృష్టించారని సెనేట్ న్యాయవిభాగం చైర్‌పర్సన్ డిక్‌డర్బిన్ తెలిపారు. బైడెన్ బృందం మాత్రం వాటిని వెంటనే అధికారులకు అప్పగించారని పేర్కొన్నారు. అటార్నీ జనరల్ కూడా నిష్పక్షపాతంగా దీనిపై దర్యాప్తునకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 178
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,936

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 178కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,915కి చేరగా,79,88,353 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,140కి చేరింది.అందులో 67,56,230మంది కోలుకున్నారు. 71,570మంది మరణించారు.

## 2024 ఎన్నికల్లో బిజెపి 50 సీట్లు కోల్పోతుంది
### ప్రతిపక్షాలకు 290 వరకూ వస్తాయి: కాంగ్రెస్ ఎంపి శశిథరూర్

**తిరువనంతపురం, జనవరి 14:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 2019నాటి ఆధిక్యత రాదని, 50 స్థానాలను కోల్పోతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి శశి థరూర్ జోస్యం చెప్పారు. బిజెపి 250 సీట్లకే పరిమితమవుతుందని, ప్రతిపక్షాలకు 290 సీట్ల వరకూ వస్తాయని ఆయన అంచనా వేశారు. అయితే, 290 సీట్లు సాధించిన ప్రతిపక్షాలు ఐక్యంగా ఉంటాయా..? లేదా..? అన్నది అనుమానాస్పదమేనని ఆయన అన్నారు. ప్రతిపక్షాల్లో ఓ పార్టీ నుంచి 10 మందిని, మరో పార్టీ నుంచి 20 మందినో తీసుకొని బిజెపి తిరిగి అధికారం చేపడుతుందా..? అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఇండియా 75: ఎ వాక్ థ్రో ది డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్స్ అనే అంశంపై ప్రసంగిస్తూ థరూర్ ఈ అంచనాలు చెప్పారు.



బిజెపి ఇప్పటికే చాలా రాష్ట్రాలను కోల్పోయిందని, కేంద్రంలోనూ ప్రభుత్వాన్ని కోల్పోయే అవకాశమున్నదని థరూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన పుల్వామా దాడి, బాలాకోట్ సంఘటనలాంటివి బిజెపికి కలిసి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 2024లో అలాంటి పరిస్థితి ఉండదని, బిజెపికి తగిన ఆధిక్యం రావడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 303 స్థానాలు రాగా, కాంగ్రెస్ 52కే పరిమితమైంది.

## లక్షద్వీప్ ఎంపి ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం రద్దు
## హత్యాయత్నం కేసులో ఎన్‌సిపి నేతకు పదేళ్ల జైలు



**న్యూఢిల్లీ, జనవరి 14:** లక్షద్వీప్ ఎంపి, ఎన్‌సిపి నేత మహ్మద్ ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. హత్యాయత్నం కేసులో ఇటీవల కవరత్తి సెషన్స్ కోర్టు ఫైజల్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించిన నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. లోక్‌సభ సెక్రటేరియట్ అందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 11న సెషన్స్ కోర్టు తీర్పు వెల్లడించింది. అదే రోజు నుంచి ఆయనపై అనర్హత అమలులోకి వస్తుందని లోక్‌సభ సెక్రటేరియట్ పేర్కొంది. కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీమంత్రి పిఎం సయీద్ అల్లుడు పదాంత సాలిహ్‌పై మహ్మద్ ఫైజల్‌తోపాటు మరికొందరు హత్యాయత్నానికి పాల్పడినట్లు 2009లో కేసు నమోదైంది. మారణాయులతో దాడి చేయగా..బాధితుడిని వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డారు. 2009 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఈ ఘటన వెనుక రాజకీయ కక్షలు ఉన్నాయని అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసుపై విచారణ జరిపిన సెషన్స్ కోర్టు ఎంపి ఫజల్‌తోపాటు నలుగురిని దోషులుగా తేల్చింది. వారందరికీ పదేళ్ల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరూ రూ.లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. 2014 నుంచి ఫైజల్ లక్షద్వీప్ ఎంపీగా కొనసాగుతున్నారు.

## యాత్ర జరుగుతుండగా కుప్పకూలిన ఎంపి
## భారత్ జోడో యాత్రలో విషాదం - కాంగ్రెస్ ఎంపి సంతోఖ్‌సింగ్ మృతి

లూధియానా, జనవరి 14: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపి సంతోఖ్‌సింగ్ చౌదరి(76) కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటుతో ఆయన మరణించినట్లు తెలుస్తోంది. పంజాబ్‌లోని ఫిలౌర్ ప్రాంతంలో రాహుల్‌తో యాత్రలో పాల్గొన్న జలంధర్ ఎంపి సంతోఖ్‌సింగ్ ఉన్నట్టుండి కుప్పకూలి పోయారు. దాంతో, వెంటనే ఆయణ్ని లూధియానాలోని ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఎంపి మరణవార్త వినగానే రాహుల్ యాత్రను నిలిపివేసి హుటాహుటిన ఆస్పత్రికి తరలివెళ్లారు. సంతోఖ్‌సింగ్ 1946 జూన్ 18న జలంధర్‌లోని ధలివాల్‌లో జన్మించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో జలంధర్ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆయన మరణంపై రాహుల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు." సంతోఖ్ మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఎంతో కష్టపడి పని చేసే నాయకుడు. కాంగ్రెస్ కుటుంబానికి బలమైన వ్యక్తి. యూత్ కాంగ్రెస్ నుంచి పార్లమెంట్ సభ్యుని వరకు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. ఈ శోక సమయంలో ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని రాహుల్ ట్వీట్ చేశారు. యాత్రలో సంతోఖ్‌తో కలిసి నడిచిన ఫోటోలను షేర్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ కూడా సంతోఖ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.



# రాష్ట్రంలో సైకో పాలన వేస్ట్ సైకిల్ పరిపాలన బెస్ట్

## సిఎం జగన్ పాలనపై టిడిపి నాయకులు రఘురామ్, రాజగోపాల్ ధ్వజం



జిఓ నెం.1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధంచేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సైకో పరిపాలన కొనసాగుతోందని, రోజురోజుకు పతనమవుతున్న రాష్ట్ర పరిస్థితులను, కూలిపోతున్న వ్యవస్థలను చక్కదిద్దాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వంలో సైకిల్ పరిపాలన అనివార్యమని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం బంగారం కొట్ల వద్ద నిర్వహించిన భోగి పండుగలో పాల్గొన్న నాయకులు జిఓ నెం.1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధంచేశారు. బ్రిటీష్‌వారి కాలం నాటి చట్టాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలను ప్రజల వద్దకు వెళ్ళనీయకుండా జిఓను విడుదల చేయటం ఘోర తప్పిదమన్నారు. గాడితప్పిన రాష్ట్ర పరిస్థితులను తిరిగి గాడిలో నిలపాలంటే అపార అనుభవం కలిగివున్న చంద్రబాబు వల్లనే సాధ్యమవుతుందన్నారు. అందుకు ప్రజలు ఆశీస్సులివ్వాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం రుద్రవరం గ్రామంలో శనివారం ఎన్‌టిఆర్ విగ్రహాన్ని గ్రామ ప్రజలు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మాజీమంత్రి రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ రాజగోపాల్ చేతుల మీదుగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ 2023 సంవత్సరం చరిత్ర సృష్టించబోతుందని, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలతో ప్రారంభమై రాష్ట్రానికి మంచి రోజులు వచ్చే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రయాణం జరుగుతుందని అన్నారు. కాగా ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చినబాబు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, కర్రి చిన్నా, కళ్యాణం మురళి, బిసి మహిళా సంఘం జిల్లా నాయకురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టె నాగరాజు, నకిరికంటి వెంకట్, సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, కర్ల జోజి, మెడక కోటేశ్వరరావు, మారేపల్లి శౌరి, మీసాల బాబ్జి, మల్లెల కొండ, షేక్ మదార్, మారేపల్లి బాషా, షేక్ అన్వర్, పున్నా ఉపేంద్ర, వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, మెన్న కళావతి, సజ్జ అజయ్, వేజెండ్ల వెంకటేశ్వరరావు, మండవ శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు, గింజుపల్లి శ్రీనివాసరావు, కొంకమపాక వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీర పౌరుషం కుత్తుక తెగినా ఆగని పోరాటం



**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రకృతిలో పౌరుషానికి ముందుగా కోడి పుంజులనే చెప్తుంటారు. కోడి పుంజులు, గొర్రె పొటేళ్ళు, కుక్కలు, పశువులు ఎప్పుడైనా ఎదురుపడితే పౌరుషాన్ని ప్రదర్శించటం మనం చూస్తుంటాం. కాని తొలి చూపు నుండే పౌరుషంతో ఒకదాన్ని ఒకటి చంపేయాలన్నంత కసితో తలపడుతుండటంలో కోడిపుంజుల సహజ గుణం. వాటికున్న స్వభావసిద్ధమైన ఈగుణం మనుషులకు సరదాగా, వినోదంగా, డబ్బు సంపాదన మార్గంగా పరిణమించింది. అవి ప్రాణాలతో చెలగాటమాడుతుంటే జనం పందాలు కాయటం, వాటి పోరాటాన్ని వినోదంగా చూడటం హింసాత్మక క్రీడలు తగవనే ఇంగితజ్ఞానం లేకుండా ప్రవర్తించటం నేటి సమాజంలో ఎక్కువశాతం మందికి బలహీనతాగా మారింది. ఈక్రమంలో సంక్రాంతి సందర్భంగా శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కత్తులతో రంగంలోకి దించిన రెండు కోడిపుంజుల సమరంలో ఒకటి హృదయవిదారకంగా నేలకొరిగింది. రెండో దానికి కూడా కత్తిగాయాలు తగిలినా అవి ప్రాణం తీసేంతగా లేకపోవటంతో కోడిపుంజు ఆసామి సంబరపడ్డాడు. పందెం గెలిచిన వారు ఉద్వేగంతో చిందులు వేస్తుండగా, ఓడిన వారు పుంజు సరిగా తిరిగి సమాధానం చెప్పలేకపోయిందంటూ పెదవులు చప్పరిస్తూ మరోక పోటీకి బెట్టింగ్ కాసేందుకు సిద్ధమయ్యారు. ఇది కోడిపందాల శిబిరాల్లో జరిగిన తంతు, కొనసాగుతున్న బహిరంగ జీవహింస.! ధాన్యం ఇళ్ళకు చేరి రైతులు అనందంగా గడిపేవేళ, ప్రకృతిపరమైన శోభకు, పాడిపంటల పశుసంపదను ఆరాధించే ప్రాచీన సంస్కృతి ఔన్నత్యానికి ప్రతీకగా జరుపుకునే సంక్రాంతి సంబరాలు కరోనా ప్రమాద ఘంటికలు మోగిస్తున్న వేళ ఎలాంటి భయాలకు తావులేని రీతిలో స్వేచ్ఛాయుతంగా ప్రభుత్వ యంత్రాంగ సహకారంతో కొనసాగుతున్నాయి. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణం, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధిలో కోడిపందాలు, అనుసంధాన జూదాలు యువతను ఉర్రూతలూగిస్తున్నాయి. పలు గ్రామాల్లో శనివారం ఉదయం నుండి కోడి పందాలు, కాయ్ రాజా కాయ్ జూదాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. తొలుత పోలీసులు కఠినవైఖరితో హెచ్చరికలు చేశారు. బైండోవర్ నమోదుచేశారు. చదునుచేసివున్న పందాల శిబిరాలను దున్నించారు. అయినా కత్తివేటుకు నేలకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌన ముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోతున్న సంఘటనలు నిశిత సందర్శకుల హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడు ముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యం పాలైపోతోంది. ముందురోజు జరిపిన పోలీసుల మెరుపుదాడులు తదనంతరం వారి అశక్తతను చాటుతూ వ్యవస్థలోని లోపాలను కళ్ళముందు సాక్షాత్కరింపజేస్తున్నాయి. ట్రాక్టర్లతో దున్నిన బరి భూములు తిరిగి నోరులేని జీవుల రక్తాన్ని ఇంకింపజేసుకునే శ్మశానాల్లా రూపాంతరం చెందాయి. పోలీసులు ఎంత జాగ్రత్త వహించినా తుదకు ఔత్సాహికుల మనోరథమే నెరవేరుతుండటం ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్విత చరణమే అవుతోంది.

ఏప్రభుత్వంలోనైనా ఇది సహజంగా జరుగుతుండే తంతుగా మారింది. కోర్టు ఉత్తర్వులు, జిల్లా ఉన్నతాధికారులు జారీచేసివున్న ఆదేశాలతో పోలీస్‌శాఖ తమ విద్యుధర్మాలను నిర్వర్తిసుండటం, పరిపాలకుల మౌఖిక సూచనలతో సంప్రదాయ క్రీడలకు అవకాశం ఇవ్వాలనే ఔన్నత్యంతో మూడు రోజులపాటు పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించటం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగే ప్రహసనమే అనేది బహిరంగ రహస్యంగా ప్రతీసారి రుజువవుతూనేవుంది మరి !

# రోడ్లను సైతం బ్లాక్ చేసి కోడిపందాలు ఆడిస్తున్నారు: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారపార్టీ నేతలు యధేచ్ఛగా కోడిపందేలు, జూదం ఆడిస్తూ వేలాది కుటుంబాలను రోడ్డునపడేస్తున్నారు. పండగపూట నిబంధనలకు విరుద్ధంగా కోడిపందేలు, జూదకేంద్రాలను నిర్వహిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అధికార పార్టీనేతలు శాసనసభ్యులు, మంత్రులు ఆధ్వర్యంలో నే పెద్దఎత్తున జూద కేంద్రాలను నిర్వహించడం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నడిరోడ్లపై టెంట్లు వేసి, రోడ్లను బ్లాక్‌చేసి కోడిపందాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో జూదం లాంటి క్రీడలను జరగనివ్వమంటూ భీషణ ప్రతిజ్ఞలు చేసిన జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం రెండేళ్ళక్రితం జూదనిరోధక చట్టంపేరుతో తీసుకొచ్చిన బిల్లు ఏమైందో చెపా ్పలి? ఓట్లేసిన ప్రజల యోగక్షేమాలు, రాష్ట్రాభివృద్ధి గురించి పట్టించుకోవడానికి మాత్రం తీరుబడిలేని వైసీపి ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ కోసం మా త్రం రాత్రి పగలనే బేధం లేకుండా సమయాన్ని వెచ్చిస్తున్నారు. అధికార పార్టీ నేతలు బరుల నిర్వహణకు ధరలు నిర్ణయిస్తూ సంక్రాంతి మూడు రోజులపాటు జూదక్రీడలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసుకుంటున్నారు. ప్రభుత్వం పోలీసులు ఏం చేస్తున్నారు? రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా...పోలీసులు ఇకనైనా స్పందించాలన్నారు.

## స్కూల్ ఫీజు కట్టనందుకు పరీక్షలకు అనుమతించని ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

**ముంబయి, జనవరి 14:** ఫీజు చెల్లించలేదనే కారణంతో రెండో తరగతి విద్యార్థినిని పరీక్షకు అనుమతించనందుకు ఓ స్కూల్ ప్రిన్సిపల్‌తోపాటు క్లాస్ టీచర్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన ముంబయిలోని దాదర్‌లో జరిగింది. దాదర్‌లోని శ్రద్ధాశ్రమ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో ఎనిమిదేళ్ల బాలిక రెండో తరగతి చదువుతోంది. ఆ చిన్నారి తల్లిదండ్రులు స్కూల్ ఫీజు చెల్లించలేదు. ఆ కారణంతో ఇటీవల జరిగిన యూనిట్ పరీక్షలకు పాఠశాల యాజమాన్యం ఆ బాలికను అనుమతించలేదు. దీనిపై ఆ బాలిక తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పరీక్ష సమయంలో తరగతి గదిలో ఇతర చిన్నారులకు దూరంగా తన కూతురిని కూర్చోబెట్టారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు జువైనల్ జస్టిస్ యాక్ట్ కింత స్కూల్ ప్రిన్సిపల్‌తోపాటు క్లాస్ టీచర్‌పై కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని, ఇంకా ఎవరినీ అరెస్ట్ చేయలేదని పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ విషయాన్ని చిన్నారి తండ్రి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచనతో చిన్నారికి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించినట్లు తెలుస్తోంది.

## అమెరికా దక్షిణ రాష్ట్రాల్లో టోర్నడోల బీభత్సం

### 9మంది మృతి, పలువురికి గాయాలు

**సెల్మా, జనవరి 14:** అమెరికాలోని దక్షిణ రాష్ట్రాలపై టోర్నడోలు విరుచుకు పడ్డాయి. అలబామా, జార్జియా రాష్ట్రాల్లో వీటి ప్రభావం తీవ్రంగా ఉంది. అక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి. భీకర గాలుల ధాటికి అక్కడి ఇండ్లు, చెట్లు నేల కూలాయి. పలు ప్రమాద ఘటనల్లో కనీసం 9మంది మరణించినట్లు అధికా రులు తెలిపారు. పదుల సంఖ్యలో గాయాల పాలయ్యారు. బాధితుల కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. దాంతో, మృతులు, గాయపడినవారి సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నది. విద్యుత్ సరఫరా దెబ్బతినడంతో పలుచోట్ల చీకట్లు అలుముకున్నాయి. సెల్మా నగరంపైనా టోర్నడో ప్రభావం అధికంగా ఉంది. ఇక్కడ ఏర్పడ్డ టోర్నడో వల్ల ఓక్ వృక్షాలు నేలకూలాయి. కార్లు బోల్తా పడ్డాయి. పదుల సంఖ్యలో ఇండ్లు నేలకూలాయి. కనీసం 35 టోర్నడోలు ఏర్పడినట్లు పలు రాష్ట్రాల నుంచి సమాచారం అందిందని ఫెడరల్ ఎమర్జెన్సీ ఏజెన్సీ తెలిపింది.

# బడా డ్రగ్స్‌స్మగ్లర్ డిసౌజాపై పిడి అమలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** గోవాకు చెందిన బడా డ్రగ్స్ స్మగ్లర్ డిసౌజాపై సిటీ పోలీసులు పిడి అమలు చేశారు. దీంతో గోవాకు చెందిన ముగ్గురు బడా డ్ర గ్స్ స్మగ్లర్లపై పిడి అమలయినట్లయ్యింది. గత సెప్టెంబర్ నెలలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు డిసౌజాతో పాటు నారాయణ్ బోర్కర్ అనే మరో మాదకద్రవ్యాల స్మగ్లర్‌ను అరెస్టు చేయడం తెలిసిందే. గోవాలో హిల్‌టాప్ అనే రెస్టారెంట్‌ను నడుపుతూ తన రెస్టారెంట్‌కు వచ్చే వారికి మాదకద్రవ్యాలను అందించే డిసౌజా దశాబ్దానికి పైగా పోలీసులకు సవాల్‌గా మారడం తెలిసిందే. దేశవ్యాప్తంగా అనేక నగరాలలో ఇతనికి ఏజెంట్లు వున్నారు. ఆయా నగరాలలో తన ఏజెంట్ల ద్వారా అక్కడి యువత కు మాదక ద్రవ్యాలను సరఫరా చేయడంలో డిసౌజా పేరుగాంచాడు. డిసౌజాకు హైదరాబాద్‌లోనూ వందల సంఖ్యలో ఖాతాదారులు, పదుల సంఖ్యలో ఏజెంట్లు వున్న ట్లు పోలీసులు గుర్తించారు. ఉస్మానియా పోలీసులు అరెస్టు చేసే వరకు డిసౌజా గురించిన వివరాలు పెద్దగా వెలుగు చూడలేదు. డిసౌజాను అరెస్టు చేసేందుకు సిటీ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ అనేక వ్యయప్రయాసాలకు ఓర్చిందని చెప్పాలి. డిసౌజాతో పాటు అప్పట్లో నారాయణ్ బోర్కర్ అనే మరో స్మగ్లర్ కూడా దొరికిపోయాడు. వీరిద్దరు అప్పటి నుంచి చంచల్‌గూడ జైల్లో వున్నారు. వీరిని అరెస్టు చేసిన తరువాత గోవాకు చెందిన మరో బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్‌ను కూడా పోలీసులు స్పెషల్ ఆప రేషన్ నిర్వహించి అరెస్టు చేశారు. డిసౌజా, బోర్కర్, ఎడ్విన్‌లను అరెస్టు చేసిన తరువాత గోవాలో ముగ్గురికి చెందిన మాదకద్రవ్యాల సామ్రాజ్యం నెలకొరిగింది. గోవా లో వీరికి రాజకీయంగా, పోలీసుల పరంగా అండదండలు వుండడంతో ఏళ్ల తరబడి ఆడింది ఆట పాడింది పాటగా సాగింది. వీరి సామ్రాజ్యాన్ని సిటీ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు నేలకూల్చారు. కాగా డిసౌజా, బోర్కర్‌లను అరెస్టు చేసిన తరువాత వీరికి బెయిలు వచ్చేందుకు జమాల్ జట్టిల్లాంటి న్యాయవాదులు నాం పల్లి కోర్టులో వాదించారు. ఇందులో మొదట బోర్కర్‌కు బెయిలు లభించింది. అయితే ఈలోపే ఇతనిపై పిడి అమలు చేసి ఏడాది పాటు చంచల్‌గూడ జైల్లో నిర్బంధం లో వుండేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు.

## అంబానీ కంటే ఖరీదైన ఇల్లు రేమాండ్‌దే!

### గ్రూప్ ఛైర్మన్ ఇంటి ఖరీదు అక్షరాలా 6,000 కోట్లు



**ముంబయి, జనవరి 14:** ఇంటి బాల్కనీ నుండి సూర్యోదయం, సూర్యాస్తమయం చూడవచ్చు. కుటుంబసభ్యులు కూడా అద్భుతమైన సముద్రం అందాలను వీక్షించేందుకు వీలుగా ఉంటుంది. దేశంలోని టాప్ 10 అత్యంత ఖరీదైన ఇళ్లలో అనిల్ అంబానీ నివాసం. ముఖేష్ అంబానీకి చెందిన యాంటిలియా అత్యంత ఖరీదైన ఇల్లు. భారత్‌లోని 11 అత్యంత ఖరీదైన ఇళ్లు, వాటి పేర్లు, ప్లానింగ్, ఆర్కిటెక్చర్, సొగసైన ఇంటీరియర్‌లు, ప్రపంచస్థాయి సేవలు, 7 స్టార్ సౌకర్యాలను కలిగి ఉన్నాయి. ఇవి ఆసియాలోని అత్యంత ధనవంతులైన వ్యక్తుల సొంతం. భారత్ 140 మంది బిలియనీర్లను కలిగి ఉన్న దేశంగా ఏర్పడింది. ప్రపంచంలో మూడో అతిపెద్ద బిలియనీర్లను కలిగి ఉన్న దేశంగా గుర్తింపు పొందింది. భారత్‌లోని బిలియనీర్లలో ఒకరైన రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ దేశంలోనే అత్యంత ఖరీదైన ఇంట్లో నివసిస్తున్నారు. అతని సోదరుడు అనిల్ అంబానీ ఇల్లు కూడా అత్యంత ఖరీదైన ఇళ్ల జాబితాలోకే వస్తుంది. కానీ దేశంలోని బిలియనీర్ వ్యాపారవేత్త ఇల్లు అనిల్‌అంబానీ కంటే ఖరీదైనది. దాదాపు రూ.12,000 కోట్ల విలువైన యాం టిలియా తర్వాత భారత్‌లో అత్యంత ఖరీదైన ఇళ్ల జాబితాలో ఇది రెండవస్థానంలో ఉంది. భారత దేశపు ప్రసిద్ధ ఫాబ్రిక్, ఫ్యాషన్ రిటైలర్ అయిన రేమండ్ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ సింఘానియా జెకె ఇల్లు అనిల్‌అంబానీ ఇంటికంటే ఖరీదైనది. 145మీటర్ల ఎత్తైన ఈ భవనం ముంబైలోని అల్టామౌంట్ రోడ్‌లో ఉంది. అంటే రిలయన్స్ ఛైర్మన్ ముఖేష్ అంబానీకి చెందిన యాంటిలియా ఉన్న ప్రాంతంలోనే ఉంది. గౌతమ్ సింఘానియా జెకె హౌస్ 30 అంతస్తుల భవనం. నివేదికల ప్రకారం ఇది భారత్‌లో రెండో ఎత్తైన ప్రైవేట్ భవనం. దీని ప్రతి అంతస్తు చాలా విలాసవంతమైనది. ఈ భవనంలో రెండు స్విమ్మింగ్‌పూల్స్, హెలిప్యాడ్స్, స్పా, జిమ్, అనేక ఇతర వినోద సాధనాలు కూడా ఉన్నాయి. ఈ భవనంలో ఖరీదైన కార్లను పార్క్ చేసేందుకు అయిదు అంతస్తులు ఉన్నాయి. ముంబైలోని పోష్ ఏరియాలో ఉన్న ఈ ఆకాశహర్మ్యం విలువ దాదాపు రూ.6,000 కోట్లు. దీనిపై అంతస్తులు వేర్వేరు నివాస రంగాలుగా విభజించబడ్డాయి. దాంతో వారి కుటుంబంలోని ప్రతి సభ్యుడు వారి పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేసేలా ఉంది. ఇది కాకుండా ప్రతి అంతస్తులో పచ్చని తోటలు పూల మొక్కల కోసం ప్రత్యేక స్థానాన్ని కేటాయించారు. ఇది ప్రతి అంతస్తును అందంగా ఆకర్షణీయంగా మార్చేస్తుంది. అనిల్‌అంబానీ నివాసం దీని వెనుకే ఉంది. అనిల్‌అంబానీ ఇల్లు కూడా ప్యాలెస్ కంటే తక్కువేమీ కాదు. ధరలోను, ఎత్తులోనూ గౌతమ్ సింఘానియా ఇంటి తర్వాతే. పాలిహిల్ ప్రాంతంలోని నర్గీస్‌దత్ రోడ్‌లోని అనిల్ అంబానీ ఇల్లు, 17 అంతస్తుల విలాసవంతమైన భవనం. జెకె హౌస్‌కంటే రూ.1,000 కోట్లు తక్కువగా అంచనా వేస్తున్నారు. దాదాపు రూ.5,000 కోట్ల విలువైన భవనం. ఇందులో అనిల్‌అంబానీ తన భార్య టీనాఅంబానీ, ఇద్దరు కుమారులు జై అన్మోల్ అంబానీ, జైఅన్షుల్ అంబానీలతో నివసిస్తున్నారు. అనిల్‌అంబానీ కుటుంబానికి చెందిన ఈ ఇల్లు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 70 మీటర్లఎత్తులో ఉంది. జిమ్, స్పా, స్విమ్మింగ్ ఫూల్, ఇతర 7స్టార్ సౌకర్యాలు ఈ భవనంలో ఉన్నాయి. అంబానీ కార్ల సేకరణను ప్రదర్శించడానికి పెద్ద లాంజ్ ఏరియా ఉంది. ఇంటి బాల్కనీ నుండి సూర్యోదయం, సూర్యాస్తమయం చూడవచ్చు. కుటుంబసభ్యులు కూడా అద్భుతమైన సముద్రం అందాలను వీక్షించేందుకు వీలుగా ఉంటుంది. దేశంలోని టాప్ 10 అత్యంత ఖరీదైన ఇళ్లలో అనిల్‌అంబానీ నివాసం మూడో స్థానంలో ఉంది.

# శబరిమలలో మకర జ్యోతి దర్శనం

## పులకించిన అయ్యప్ప భక్తులు

**శబరిమల, జనవరి 14:** హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనంతో లక్షలాది భక్తులు పులకించిపోయారు. భక్తుల సుదీర్ఘ దీక్ష, నిరీక్షణకు తెరతీస్తూ శబరిమల ఆలయానికి ఈశాన్యదిశలో పొన్నాంబలంమేడు పర్వతశ్రేణుల నుంచి వెలుగులీనుతూ జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో, భక్తులు పరవశించి పోయి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలు పెట్టగా శబరిగిరులు ప్రతిధ్వనించాయి. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి ఇచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను చీలుస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమిచ్చింది. జ్యోతి రూపంలో అయ్యప్ప దర్శనమిస్తారని భక్తుల విశ్వాసం. మకరజ్యోతి దర్శనం కోసం లక్షలాదిగా అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. ఇరుముడులతో వచ్చిన అయ్యప్ప భక్తులు జ్యోతిని వీక్షించేందుకు వీలుగా పంబ, పులిమేడ్, నీలికల్ ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకుంటే సాక్షాత్తూ అయ్యప్పస్వామిని చూసినట్లేనని భక్తులు భావిస్తారు. అందుకే జ్యోతి దర్శనం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలకు చేరుకుంటారు. ఈసారి కరోనా భయం లేకపోవడంతో జ్యోతి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలు సహా దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు శబరిమలకు తరలివచ్చారు. దాంతో, లక్షలాది అయ్యప్ప భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల విశ్వాసం. మకర సంక్రాంతి పర్వదినాన జ్యోతి రూపంలో సాక్షాత్తూ అయ్యప్పస్వామే దర్శనం ఇస్తారని భక్తులు నమ్ముతారు. మకర సంక్రాంతి రోజున పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమవుతుంది. శబరిమలకు ఈశాన్య దిశలో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఈ కొండలున్నాయి. ఈ కొండల మధ్యే అయ్యప్పస్వామి కొలువై ఉన్నాడని భక్తులు విశ్వసిస్తారు.

## దివ్యాంగుడిని వీపుపై మోసుకుని కోర్టుకు తెచ్చిన లాయర్

**కొట్టాయం, జనవరి 14:** దివ్యాంగుడయిన తన క్లయింటును వీపుపై మోసుకూంటూ ఒక న్యాయవాది కోర్టుకు తీసుకువచ్చి తన ఉదారతను చాటుకున్నాడు. కేరళకు చెందిన న్యాయవాది రయిన్ కెఆర్ మానవత్వానికి ప్రతిబింబంలా నిలిచారు. పోలి యో సోకి అవిటివాడయిన తన క్లయింటును ఆయన తన వీపు పై మోసుకుంటూ కోర్టుకు తీసుకువచ్చి అందరిదృష్టిలో పడ్డాడు. 40 ఏళ్ల రయిన్ కెఆర్‌కొట్టాయం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్‌చేస్తున్నారు. సజీవన్ అనే 60 ఏళ్ల దివ్యాంగుడి కేసును ఆయన వాదిస్తున్నారు. అది ఒక సివిల్‌కేసు. ఈనెల 7న కేసు విచారణ కొట్టాయం కోర్టులోజరిగింది. విచారణకోసం సజీవన్ తన మూడుచక్రాల స్కూటర్‌పై కోర్టువద్దకు వచ్చాడు. కోర్టుహాలు మొదటి అంతస్తులో ఉండటంతో ఆయన పైకి ఎక్కలేకపోయారు. దాంతో న్యాయవాది రెయిన్ సజీవన్‌ను తన వీపుపై మోసుకుంటూ మెట్లమీదుగా మొదటి అంతస్తులోని కోర్టుహాలుకు తీసుకువచ్చారు. ఇతర న్యాయవాదులుసైతం రెయిన్‌చర్యను మనస్ఫూర్తిగా అభినందించారు.

## మకర వేడుకల్లో తొక్కిసలాట

### ఒకరి మృతి.. 20 మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం



**కటక్, జనవరి 14:** ఒడిశాలోని కటక్‌జిల్లాలోవనివారం జరిగిన మకర వేడుకల్లో జరిగిన తొక్కిసలాటకు ఒకరు చనిపోగా 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాదంబా గోపీనాథ్‌పూర్ టిబ్రిడ్జి వద్ద భారీ సంఖ్యలోజనం గుమి కూడారు. మకరమేళా సందర్భంగా భారీ ఎత్తున జనం దూసుకుని తోసుకుని వచ్చినట్లు పోలీసులు తెలిపారు. బాదంబా నరసింగ్‌పూర్‌ఎమ్మెల్యే మాజీ మంత్రి దేబిప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ ఒక మహిళ 45 యేళ్ల అంజనా స్వైయిన్ ఈ తొక్కిసలాటలో చనిపోయింది. చమరో నలుగురు తీవ్ర గాయాలపాలయితే వారిని కటక్‌లోని ఎస్‌సిబి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిశ్రా మాట్లాడుతూ ఇతరులను బదంబాలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో చేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకు రావడంతో ఈసంఘటన జరిగిందని, మహిళలు, చిన్నపిల్లలు శనివారం మధ్యాహ్నం మకర పండుగకోసం వివిధప్రాంతాల నుంచి వచ్చినట్లు తెలిపారు. దేవుడు సింగనాథ్‌కు ప్రార్థనలు నిర్వహించుకునేందుకు భక్తులు విశేషసంఖ్యలో వచ్చారని పోలీసులు తెలిపారు. కటక్, ఖుర్దా, పూరి, అంగుల్, ఢెంకనాల్, బౌధ్, నయాగర్ జిల్లాలకు చెందిన భక్తులు అత్యధికసంఖ్యలో ఇక్కడకు వచ్చినట్లు సబ్‌కలెక్టర్‌తెలిపారు.

## గూఢచర్యం ఆరోపణలపై అత్యున్నత మిలటరీ అధికారి ఉరితీత



**టెహ్రాన్, జనవరి 14:** ఇరాన్‌లో గూఢచర్యం కార్యకలాపాలకు పాల్ప డుతూ విద్రోహ చర్యలతో దేశభద్రతకు ముప్పుతెస్తున్నాడన్న అభియోగాలపై రక్షణమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఆలిరెజా అక్బారీని ఇరాన్‌ప్రభుత్వం ఉరితీసింది. యుకె నిఘా వ్యవస్థకోసం అక్బారి దేశంలో గూఢచర్యంచేస్తూ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడినట్లు న్యాయవ్యవస్థ ఒక ప్రకటనజారీచేసింది. అయితే అక్బారిని అవినీతికి పాల్పడినట్లు పేర్కొంటూనే దేశ అంతర్గత, బాహ్య భద్రతను విదేశాలకు చేరవేస్తున్నాడని జ్యుడిషియల్ న్యూస్ ఏజెన్సీ మిజాన్ ఆన్‌లైన్ కథనం ప్రచురించింది. బ్రిటిష్ గూఢచర్య సేవలసంస్థ ఈకేసును కొట్టివేసింది. బ్రిటన్ ఈ ఆరోపణలపై టెహ్రాన్‌ను నిలదీసింది. ఈ ఉరిశిక్ష రాజకీయంగాప్రేరేపించిన శిక్షగా బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్ క్లవర్లీ వెల్లడించారు. 61 ఏళ్ల అక్బారి దేశంలోని రక్షణరంగ వ్యవస్థల్లో అత్యున్నతస్థాయిలోపనిచేసారు. రక్షణరంగ ఉపమంత్రిగా విదేశీ వ్యవహారాలుచూసేవారు. సుప్రీంనేషనల్ భద్రతా మండలిలో ఉన్నతస్థాయిలో పనిచేసారు. నేవి కమాండర్‌కు సలహాదారుగా కూడాపనిచేసారు. బ్రిటన్‌లోని అత్యంత కీలక గూఢచర్యసంస్థ ఎం16కు ఆయన ప్రతినిధిగా ఇరాన్‌లోపనిచేసాడని, ఫలితంగా అండన్‌లో ఖరీదైన ఇళ్లు, సొమ్ము ఆయనకు అందుతున్నట్లు ఇరాన్ అభియోగాలునమోదుచేసింది. ఇదేసంస్థ గత ఏడాది డిసెంబరులో కూడా ఇజ్రాయిలీ ఇంటెలి జెన్స్‌కు పనిచేస్తున్నారని నలుగురిని ఉరితీసింది. 2019:20 మధ్య కాలంలోనే అక్బారిని అరెస్టుచేసి దశలవారీగా విచారణనిర్వహించినట్లు తేలింది. దర్యాప్తులో అక్బారిని అనేక రకాలుగా వేధించారని, భౌతికంగా మానసికంగా వేధింపు లకు గురిచేసినట్లు మానవహక్కులసంఘాలు ఆరోపించాయి. అయితే ఇరాన్‌ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదు. అక్బా రిని ఉరితీసారన్న సమాచారాన్ని కూడా ధృవీకరించలేదు.

# తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**: మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** తెలుగు ప్రజలందరికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సంక్రాంతి, కనుమ పండుగల శుబా కాంక్షలు తెలియచేశారు. తెలుగులోగిళ్లు సంక్రాంతి కళతో శోభాయమానంగా మారాయని, భోగి మంటలతో వేడుకలు రంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని, చిన్నాపెద్దా తేడా లేకుండా కుటుంబాలతో కలిసి సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఈ సంక్రాంతి సకల సిరులతో సరికొత్త వెలుగులు తీసుకురావాలని, గత ఎడాది మిగిల్చిన చీకట్లు ఇక్కట్లు తొలగిపోయి ప్రతి తెలుగు లోగిలికి సంతోష ఐశ్వర్యాలతో కూడాన క్రాంతి సంక్రమించాలని, ప్రజలతా ఆనందకరమైన జీవితాన్ని అనుభవించాలని ఆయన ఆకాంక్షించారు.

# 75మంది బ్రహ్మణులకు నూతన వస్త్రాల బహుకరణ

**చిలకలూరిపేట, జనవరి14, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని 75మంది బ్రాహ్మణులకు నూతన వస్త్రాలను బహుకరించారు. శనివారం నరసరావుపేట సెంటర్‌లోగల విజ్ఞాన్‌విహార్ స్కూల్ ఆవరణలో సంక్రాంతి పండుగ పురస్కరించు కొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎపి క్రికెట్ అసోసియేషన్ అపెక్స్



కౌన్సిల్ మెంబర్ కొప్పరపు వెంకట పురుషోత్తమరావు, పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముత్తనపల్లి శివకృష్ణ ప్రసాద్ లు హాజరయ్యారు. విద్యార్ధులకు క్విజ్‌పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవాధ్యక్షుడు చల్లా విజయ్‌కుమార్, అధ్యక్షుడు ఏకా మారుతిరామశర్మ, కార్యదర్శి పి రామచంద్రమౌళి, పావులూరి శేషగిరిరావు, చావలి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జానీ ఖాజావలి జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :** సత్తెనపల్లి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి జానీ ఖాజావలి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. 2009లో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్ధిగా ఆయన పోటీ చేసేందుకు ప్రయత్నం చేశారని పట్టణ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్ తెలియజేశారు. న్యాయవాది బత్తిన శ్రీనివాస్



మాట్లాడుతూ పేదలకు న్యాయవాద వృత్తితో సహాయం చేశారని తెలిపారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ విజయ్‌కుమార్, బాషా, పఠాన్ ఆలీఖాన్, కొత్త లక్ష్మయ్య, రామకృష్ణమూర్తి, కోటపాటి సాంబశివరావు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చీకటి జీవో నెంబర్-1 ఉపసంహరించుకోవాలి

**రాజుపాలెం, జనవరి 14 ప్రభాతవార్త :** రాజుపాలెం బహిరంగ ప్రదేశాలలో రోడ్లపై ర్యాలీలు, సభలు ఏర్పాటు చేయవద్దని అధికారపార్టీ వైకాపా జారీ చేసిన జీవో నెంబర్ -1ని ఉపసంహరించుకోవాలని రాజుపాలెం మండల తెలుగుదేశంపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అధికారపార్టీ జారీ చేసిన జీవో కాపీలను ఉపసంహారించుకోవాలన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్ నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకొని అక్కడ భోగి మంటల్లో జీవో కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పలు నినాదాలు చేశారు. జీవో కాపీలను భోగి మంటల్లో



వేసిన తర్వాత మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తూ వారిని సభలు ఏర్పాటు చేసుకోవద్దని, ర్యాలీలు చేయవద్దని జారీ చేసిన -1 ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రికి పాలించే అర్హత లేదని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుడ్డు అప్పారావు, సొలగా వెంకట అప్పారావు, నల్లమోతుల వాసు వాసా వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు శ్రీనివాసరావు, వీరయ్య, శనగపూల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ పాలన రావాలంటూ భోగి మంటలు

**: మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు**

**సత్తెనపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ చీకటి జీవోలు పోవాలని, సైకో పాలన వద్దని, సైకిల్ పాలన రావాలని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. గుడిపూడి గ్రామ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళల ఆధ్వర్యంలో



శనివారం భోగి మంటల కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు భోగి పండుగ వేడుకలను నిర్వహించినట్లు తెలియజేశారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేశారు. వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ అధిక ధరలు, పన్నుల భారంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. నిరుద్యోగ యువత, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు ఏ వర్గం సంతోషంగా లేరని వై.వి.ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆళ్ళ సాంబయ్య, అమరేశ్వరరావు, గద్దె అప్పారావు, గజానన, కొనకంచి పుల్లారావు, జి.ఆంజనేయులు, తూమాటి శివకృష్ణ, కె.వి.కృష్ణ, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ముత్యాలమ్మతల్లి ఆలయ తిరునాళ్ళ

**రాజుపాలెం, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలోని అనుపాలెం గ్రామంలో వేంచేసియున్న ముత్యాలమ్మతల్లి తిరునాళ్ళను శనివారం ఎంతో వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మతల్లి అంటే గ్రామస్తులకు ఎంతో ఇష్టదైవం కావడంతో తిరునాళ్ళను కనుల పండుగగా చేశారు. ముందుగా ముత్యాలమ్మతల్లి వద్దకు వెళ్ళివచ్చిన తర్వాతే కార్యక్రమాన్ని ప్రారంభించడం అక్కడ మొదటి నుండి వస్తున్న సాంప్రదాయం కావడంతో అందరూ ఎంతో ఇష్టంగా తిరునాళ్ళను జరుపుకున్నారు. తిరునాళ్ళ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలను అర్చకులు



నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి తిరునాళ్ళను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పర్వదినం, తిరునాళ్ళ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ – శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభలు, పాట కచేరీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్.ఐ. మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంగన్‌వాడీ భోజనాన్ని పరిశీలించిన డి.టి.

**పెదకూరపాడు, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లను శనివారం డి.టి.గఫూర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగిందన్నారు. వండిన భోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించడం జరిగిందన్నారు. అదే విధంగా కందిపప్పు నాణ్యతను పరిశీలించినట్లు తెలిపారు. చిన్నారులకు అందిస్తున్న భోజన మెనూను సక్రమంగా అమలు



చేయాలని సూచించారు. కేంద్రాల నిర్వహణ పట్ల డి.టి.గఫూర్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి సహాయం

**క్రోసూరు, జనవరి 14 ప్రభాతవార్త :** మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఊటుకూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థికి ఆర్థిక సహాయం నిర్వహించారు. ఫౌండేషన్ ఛైర్మన్ మాగులూరి భానుప్రకాష్ ఇంజనీరింగ్ చదువుతున్న పెరుమాళ్ళ మనీషాకు ల్యాప్‌ట్యాప్‌ను శనివారం అందించారు.



అదే విధంగా గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. శిబిరంలో వివిధ విభాగాల వైద్యులు పాల్గొని వైద్యసేవలు అందించారు. గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా భానుప్రకాష్ తెలియజేశారు. గ్రామస్తులు భానుప్రకాష్‌ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని వడ్డవల్లిలో వేంచేసియున్న రామాలయ సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాసం చివరి రోజు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగనాయకస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు



స్వామివారు చందన అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్నదాన కమిటీ ఆధ్వర యంలో భోజన వసతి కల్పించారు.

# పూర్వ విద్యార్థులకు గ్రామ ప్రజలు సత్కారం

**రాజుపాలెం, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలోని ఆకులగణపవరం గ్రామంలోని పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థులకు సత్కారం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదే విధంగా గురువులను పూర్వ



విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తి కావడంతో పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేశారు. చదువుకునే రోజుల్లో జరిగిన జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు ఎంతో క్రమశిక్షణతో విద్యను బోధించేవారని తెలిపారు. ఆప్యాయంగా వారు ఒకరినొకరు పలకరించుకున్నారు. పాఠశాల ప్రారంభించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జగనన్న ఇళ్ళకు రూ.5 లక్షలు ఇవ్వాలి

**: పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్**

**పెదకూరపాడు, జనవరి 14 ప్రభాతవార్త :** టిడ్కో ఇళ్ళను లబ్దిదారులకు ఇవ్వాలని జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ.మారుతీవరప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్ళూరు సిపిఐ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశంలో మారుతీవరప్రసాద్ మాట్లాడారు. ఈ నెల 17 నుండి 30 వరకు అన్ని ప్రాంతాలలో లబ్దిదారులను కలిసి సంతకాలు స్వీకరిస్తామన్నారు.




టిడ్కో గృహాల పనులు పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోవడం లేదని, రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. 22వతేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మారుతీవరప్రసాద్ పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ ప్రజలకు బోగి, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నంబూరి

**క్రోసూరు, జనవరి 14 ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలకు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు శనివారం భోగి, సంక్రాంతి, కనుమ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. హిందువులు జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతి పర్వదినం అందని జీవితాల్లో వెలుగులు నింపాలని, రైతన్నలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు.

# సుందరయ్యకాలనీలో ముగ్గులు,ఆటల పోటీలు

**పెదకాకాని, జనవరి. 14, ప్రభాతవార్త:** పెదకాకానిలోగల సుందరయ్యకాలనీలో సంక్రాంతిపండుగ సందర్భంగా శనివారంసాయంత్రం ఐద్వా,డివైఎఫ్ఐ,సిఐటియు అధ్వర్యంలో అటలు,ముగ్గులు పోటీలు.జరిగాయి ఈఅటలలో మహిళలు,పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఐద్వాజిల్లా అధ్యక్షులు కె.పద్మ మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా ఐక్యతగా ఉండేందుకు ఈఅటలపోటీలు



దోహదపడతాయిని అన్నారు,గ్రామీణప్రాంతాల్లో అనేకమంది మెరిట్‌కలిగిన క్రిడాకారులు ఉన్నారాని.వీరినిప్రోత్సహిస్తే క్రిడల్లో ముందుకు వస్తారని తెలిపారు.గ్రామీణక్రీడలను ప్రోత్సహించేందుకు ఈఅటలపోటీలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈపోటీల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనాడం అనందంగా ఉందనిఅన్నారు.ఈకార్యక్రమంలో సిఐటియుజిల్లాకార్యదర్శి నన్నపునేనిశివాజి, వ్యవసాయకార్మిక సంఘంజిల్లాకార్యదరి ఈమనిఅప్పారావుశివప్రసాద్ ,జె.రాజ్యలక్ష్మి, బి.సాంబయ్య,కె.రాఘవయ్యతదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో సంక్రాంతి సంబరాలు

**పెదనందిపాడు, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా పెదనందిపాడు మండల పరిధిలోని రావిపాడు,వరగాని, కొత్తూరు అంగన్‌వాడీ సెంటర్లలో ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో మన సంస్కృతులు,సాంప్రదాయాలు మరిచిపోతున్న తరుణంలో ఇలాంటి పండుగలను అంగన్వాడీ స్కూల్లో చిన్నపిల్లల మనస్సుకు హత్తుకునేలా భోగివళు ్ళ పోశారు.గర్భవతులకు వైఎస్సార్ కిట్లు



అందించారు.గర్భవతులచే మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జరీనా,అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి,అనిత,సచివాలయ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# అవగాహన...లో సంక్రాంతి వేడుకలు

**గుంటూరు కల్చరల్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి తెలుగువారి పెద్దపండుగని ప్రజలందర్ని సమైక్యంగా ఉంచే పండగని అందరిలో నవచైతన్యానికి మకరసంక్రాంతి దోహదం చేస్తుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న కవులు,కళాకారులు,సాహితీవేత్తలు మాట్లాడుతూ అన్నారు.వేడుకలను ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ రామ్‌కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ పండుగలన్నీ ఏదో ఒకదైవానికి సంబంధించివేనని సంక్రాంతి పండుగ మాత్రం పంటల పండుగని ఈ పండుగకు మూలపురుషుడు రైతన్న అన్నారు.ప్రముఖ సంగీత విద్వాంసులు ఆర్‌పిఎల్ నరసింహారావు మాట్లాడుతూ మూడురోజుల వ్యక్తిత్వ వికాసమేళవింపు సంక్రాంతి అన్నారు.హాజరైన వారిలో సూ ్ఫర్తి ని నింపేలా కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు,హరికథారూపకం,మిమిక్రీ,కామెడీకిట్స్ ,గిరీశం ది గ్రేట్ ఏకపాత్రలు,పేరడీలు,సంక్రాంతిని ఆహ్వానిస్తూ కవితలు,సంక్రాంతి పాటలు,పద్యాలు ఆలాపించి అలరించారు.ప్రముఖ హాస్య రచయిత బి.వి.కుమార్ హాస్యపేరడీలు అందర్నీ నవ్వించాయి.కార్యక్రమంలో డి.టి.సాయిబాబు,రాజశేఖర్,శివరామయ్య,రామకృష్ణారెడ్డి,చంద్రమౌళి తదితరులు అద్భుతంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతిని ఘనంగా జరుపుకుందాం

**గుంటూరు కల్చరల్, జనవరి 14, ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగ శుభవేళ తెలుగులోగిళ్ళలో ఆనందసిరులు వెల్లివిరియాలని ఈ పండుగను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని అవగాహన సంస్థ సభ్యులు ఆకాంక్షించారు.పండుగ సంబరాలతో తెలుగలోగిళ్ళలో ప్రతిఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని అవగాహన సంస్థ సభ్యులు ఆక్షాంకించారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ హాయిగా,ఆనందంగా,నవ్వుతూ జీవితం గడపాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తిచేశారు.

# హోమియోపతి వైద్యానికి చిరునామ పావులూరి

**గుంటూరు కల్చరల్, జనవరి 14, ప్రభాతవార్త :** హోమియోవైద్యానికి విస్తృత ప్రాచుర్యం కల్పించి ఆ వైద్యవిధానాన్ని ప్రజలకు చేరువచేసిన గొప్పవ్యక్తి పావులూరి కృష్ణచౌదరి మృతి తెలుగువారందరికీ తీరనిలోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.తక్కువ ఖర్చుతో రోగం నుండి శాశ్వతంగా విముక్తి పొందేలా తెలుగువారు హోమియోపతి వైద్యాన్ని విశ్వసించేలా పావులూరి విశేషంగా కృషిచేశారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.ఐదు దశాబ్దాల క్రితమే తెలుగునాట ఇంటింటికీ హోమియో వైద్యాన్ని పావులూరి తీసుకెళ్ళారని రాష్ట్రంలో చాలా కుటుంబాలతో ఆయనకు అనుబంధం ఉందని లక్షలాదిమంది ఆయన వద్ద వైద్యసేవలు పొందారని అవగాహన సంస్థ జేజేలు పలుకుతోంది.గుంటూరు నగరంలో చాలాకాలం సేవలందించిన పావులూరిని గుంటూరువాసులు ఎప్పటికీ మర్చిపోలేరని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తుంది.

# ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పెదనందిపాడు, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్,బిఎస్సీ చదివిన సైన్స్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళన శనివారం పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల్లో 1987-92సంవత్సరాల్లో చదివిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సెక్రటరీ,కరస్పాండెంట్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం వల్ల మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరుగుతుందని తెలిపారు.



గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. కళాశాల అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ ,సెక్రటరీ,కరస్పాండెంట్ లావు రత్తయ్య,ప్రిన్సిపల్ జి.వీరరాఘవయ్య,ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్,అధ్యాపకులు ఈశ్వరరావు,వెంకటరావు,శ్రీధర్,ద్వారాకామణి తదితరులను శాలువాలు మెమొంటోలు పూలదండలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నిర్వాహకులు సిహెచ్ సత్యనారాయణ,మామిడికాయ రవీంద్రబాబు,గేరా మోహనరావు,వెంకటరత్నం, శ్రీనివాసరావు,సబీర్,విజయలక్ష్మి,మాధవి,సమత ఆధ్వర్యంలో నిర్వహించారు.

# వినియోగదారులకు ఉత్తమసేవలు

**గుంటూరు విద్య, జనవరి 14, ప్రభాతవార్త :** వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడానికి సంస్థాగతపరంగా భారతదేశంలో అతిపెద్ద కనూ ్స్రమర్ ఎలక్ట్రానిక్స్ శాంసంగ్ సమగ్ర చర్యలు చేపట్టినట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు.తమ అత్యున్నత శ్రేణి ప్రీమియం సైడ్‌బై సైడ్ రిఫ్రీజిరేటర్ శ్రేణిని విడుదల చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించింది.ఈ నూతన శ్రేణిని 100శాతం భారతదేశంలో తయారుచేశారని పేర్కొన్నారు.ఈ పూర్తి సరికొత్త ఐఒటి ఆధారిత శ్రేణిని ఆలోచనాత్మకంగా నూతన తరపు భారతీయ వినియోగదారుల అవసరాలకు తగినట్లుగా రూపొందించినట్లు పేర్కొన్నారు.

# స్టూడెంట్ చాంపియన్‌షిప్ విజేతలు వెల్లడి

**గుంటూరు విద్య, జనవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజ్ఞ ఇన్నోవేటిక్ స్కూల్‌కు చెందిన నవ్య పీజే హిమవర్షను లీడ్ చాంపియన్‌షిప్ 2022 కోడింగ్ చాంప్స్ సీనియర్ విభాగంలో విజేతగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్,తమ లీడ్ ఛాంపియన్‌షిప్ 2022 విజేతలను వెల్లడించింది.లీడ్ పవర్డ్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన,జాతీయ స్థాయి వేదిక ఇదనీ పేర్కొన్నారు.

# ఆయుర్వేదంలో వన మూలికలకు ప్రత్యేక స్థానం

గుంటూరు విద్య, జనవరి 14, ప్రభాతవార్త : ఆయుర్వేదంలో వనమూలికల సముదాయానికి ఒక ప్రత్యేకస్థానం ఉందని ఆయుర్వేద నిపుణులు తెలిపారు.ఇదే కోవలో కొబ్బరి సుగుణాలు కలిగిన ఈ తైలాన్నీ పలు జాగ్రత్తలతో ఎంపికచేసిన వనమూలికలు,ఇతర ఉత్పత్తులను వినియోగించి తయారు చేయగా,ఇది బిడ్డ చర్మానికి పోషణ అందించేందుకు సహకరిస్తుందనీ,అంతే కాకుండా ఇది బిడ్డ చర్మంపై తేమను కోల్పోకుండా చూస్తూ దాన్ని మృదువుగా కోమలంగా ఉండేలా చూస్తుందని హిమాలయ వెల్‌నెస్ సంస్థ తెలిపింది.అలోవేరా,వట్టివేరు,అశ్వగంధ,కంట్రీమాలో ఈ నాలుగు వనమూలికల సంయోజనం రక్త ప్రసరణను ఉత్తమం చేస్తూ,కండరాలకు శక్తిని అందిస్తుందని పేర్కొన్నారు.

# జీవోనెంబర్ -1 కాపీలు దహనం

**పెదకాకాని, జనవరి14, ప్రభాతవార్త:** పెదకాకాని సెంటర్‌నందుగల మండలతెలుగుదేశం కార్యలయం దగ్గర శనివారం ఉదయంరాష్ట్ర ప్రభుత్వంతీసుకొవచ్చిన జీవోనెంబర్ ఒకటి కాపీలను భోగిమంటలు వేసి దగ్ధంచేశారు.ఈకార్యక్రమం మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జరిగింది.ఈసందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షుడు వలివేటి మురళి మాట్లాడుతూ ప్రజలహక్కులను కాలరాసే విధంగా జీవో నెంబర్ ఒకటిఉందాని.ప్రభుత్వం వేంటనే



జీవోను రద్ధు చేసుకోవాలని అన్నారు.బ్రిటిష్‌కాలంలో పోలీస్‌యాక్ట్1861జీవో నెంబర్‌ఒకటి రాష్ట్రప్రభుత్వంతెచ్చి రాజకీయపార్టీలను ప్రజాస్వేచ్ఛను అణగదొక్కేప్రయత్నంచేస్తుదాని. తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్రప్రధానకార్యదర్శి బి.సుశీలరావు,జిల్లానాయకులు డి.భాస్కరావు, కె.పూర్ణచంద్రరావు,జిల్లామైనారిటిసెల్ఆధికారప్రతినిధి అల్లావుద్దీన్,జిల్లాబిసిసెల్అధికారప్రతినిధి గడ్డంశ్రీను,పొన్నూరు ఎస్సిసెల్ అధికారప్రతినిధి అత్మకూరివెంకటేశ్వర్లు,మండలప్రధానకార్యదర్శి టి.శ్రీనువాసరావు,తెలుగుగ్రామఅధ్యక్షుడు కె.మిల్లిఖార్జునరావు,గ్రామప్రధానకార్యదర్శి బి.రామ్‌మోహన్,మండలనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివసన్నిధిలో చిన్నారులుకు భోగిపండ్లు వేడుకలు

**పెదకాకాని, జనవరి. 14, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం శివాలయంలో చిన్నారులకు సామూహికముగా భొగిపండ్లు కార్యక్రామని నిర్వహించినారు. భ్రమరాంబశ్రీమల్లేశ్వర స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన తరువాత చిన్నారులకు ప్రత్యేకవేద ఆశ్వీరవచనము చేసి,మేళతాళములతో భోగిపండ్ల



కార్యక్రమాని సహయకమీషనర్ యస్.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఆలయ స్థానాచార్యులు పొత్తూరిసాంబశివారావు భోగిపండ్లుపోసి ఆశ్వీరదించారు.ఈకార్యక్రమము ఆలయములోఏర్పాటు చేయుటవలన చిన్నారుల తల్లులు అనందం వ్యక్తం చేశారు.అనంతరముస్వామివారిప్రసాదమువితరణ చేసినారు.100మంది చిన్నారులు ఈఅవకాశము వినియోగించుకున్నారని సహయకమీషనర్ తెలిపారు.



# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంక్రాంతి కానుక

**ప్రారంభోత్సవం**

# వందే భారత్

ఎక్స్‌ప్రెస్

## సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు

ప్రారంభించువారు

## నరేంద్ర మోది

ప్రధాన మంత్రి

(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

**తేది : 15 జనవరి, 2023**

**సమయం : ఉ. 9.30 గం.కు | సికింద్రాబాద్ రైల్వే స్టేషన్**



## సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు ముఖ్యాంశాలు

- భారతదేశపు 8వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, ఆత్మనిర్భర్ భారత్ క్రింద దేశీయంగా తయారు చేయబడినది.
- 700 కి.మీ. దూరం కవర్ చేసేందుకు ప్రయాణ సమయం సరాసరి 12 గంటల నుండి 8 గంటల 30 నిమిషాలకు తగ్గించబడుతుంది.
- 160 kmph గరిష్ఠ వేగంతో చేరేందుకు సమర్థవంతమైనది.
- ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య అనుసంధానత పటిష్టపరుస్తుంది మరియు తదుపరి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తుంది.
- ఉత్తమ ప్రయాణానికి ప్రపంచ శ్రేణి లక్షణాలు అంటే - సౌకర్యవంతమైన, ఎర్గానమిక్ రిక్లైనింగ్, దివ్యాంగ్‌జన్ ఫ్రెండ్లీ సీట్లు, కవాచ్ ఎనేబుల్డ్ సేఫ్టీ, వాటంతట అవే ముడుచుకుని తెరుచుకునే ఫుట్ స్టెప్స్‌తో ఆటోమేటిక్ డోర్స్ ఉంటాయి.
- ఉత్తమ ట్రెయిన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కొరకు లెవల్-II సేఫ్టీ ఇంటిగ్రేషన్ సర్టిఫికేషన్
- చక్కని హీట్ వెంటిలేషన్ మరియు ఎయిర్ కండీషనింగ్ కంట్రోల్
- 360⁰ రొటేషనల్ సీట్స్ అండ్ ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్

| 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | | ↓ స్టేషన్లు ↑ | 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | |
|---|---|---|---|---|
| బయలుదేరుట | చేరుట | | బయలుదేరుట | చేరుట |
| 05:45 | ---- | విశాఖపట్నం | ---- | 23:30 |
| 07:55 | 07:57 | రాజమండ్రి | 20:58 | 21:00 |
| 10:00 | 10:05 | విజయవాడ | 19:00 | 19:05 |
| 11:00 | 11:01 | ఖమ్మం | 17:45 | 17:46 |
| 12:05 | 12:06 | వరంగల్ | 16:35 | 16:36 |
| ---- | 14:15 | సికింద్రాబాద్ | 15:00 | ---- |

నడిచే రోజులు : ఆరు రోజులు (ఆదివారం మినహా)

## వీరి సమక్షంలో

**డా॥ తమిళిసై సౌందర్య రాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె. చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్వినీ వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మమ్మల్ని అనుసరించండి : /RailMinIndia

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

**భారతీయ రైల్వేలు**
www.indianrailways.gov.in

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14